: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

కడప
21-6-2025 శనివారం
సంపుటి: 31 సంచిక: 140
పేజీలు: 10+4 వెల: 6.50

# వన్ ఎర్త్.. వన్ హెల్త్

## నేటి 'యోగా డే' సందేశం

### దేశ, విదేశాల్లో పెద్దఎత్తున వేడుకలు

### లక్ష పైగా కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

### విశాఖలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూన్ 20:** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రత్యేక కేంద్రాల్లో యోగా దినోత్సవం జరగనున్నది. ప్రధాని మోడీ స్వయంగా పాల్గొనే ఈకార్యక్రమాన్ని ప్రతి ఏటా జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినంగా పరిగణించాలని ఐక్యరాజ్యమితి 2014డిసెంబరు 11వ తేదీన ప్రకటించింది. అంతకుముందు 2014 సెప్టెంబరు 27వ తేదీ జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధుల సభ 69వ సదస్సులో ప్రధాని మోడీ స్వయంగా యోగాదేను ప్రతిపాదించారు. >>2



శుక్రవారం విశాఖ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు

# గిన్నిస్ 'యోగా'

### నేడు విశాఖలో అపూర్వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

### ప్రధాని మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రత్యేక అతిథులు హాజరు

### గిన్నిస్ రికార్డు లక్ష్యంగా లక్షల మందితో 'యోగా'

### ఉదయం 6.30 గం. నుంచి కార్యక్రమం ఆరంభం

**విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 20, ప్రభాతవార్త:** యోగాంధ్ర కార్యక్రమానికి విశాఖ ముస్తాబైంది. అంతర్జాతీయ యోగా దినోత్సవంని గిన్నీస్ బుక్ రికార్డు లక్ష్యంగా భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసారు. సాగరతీరం 26 కిలోమీటర్లలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు మూడు రోజులుగా నగరంలో తిష్టవేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. శుక్రవారం ఉదయం మంత్రి నారా లోకేష్ రాగా సాయంత్రం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచ్చేసారు. విశాఖపట్నం సముద్ర తీరంలో గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సుమారు 5 లక్షలమందితో శనివారం యోగా ప్రదర్శన నిర్వహించేందుకు ప్రభుత్వం యంత్రాంగం శుక్రవారంనాటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. విశాఖ సముద్ర తీరం లో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేశారు. బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయం నుంచి భీమునిపట్టణం వరకు మొత్తం 26 కిలోమీటర్ల మేర యోగాభ్యాస ప్రదర్శనను నిర్వహిస్తారు. దీని >>2

# పుట్టిన రోజున రాష్ట్రపతి కంటతడి

### అంధ విద్యార్థుల గీతాలాపనతో భావోద్వేగం



డెహ్రాడూన్‌లోని ఓ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము కంటతడిపెట్టిన దృశ్యం

**డెహ్రాడూన్, జూన్ 20:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన పుట్టిన రోజున ఒక ప్రత్యేక కార్యక్రమంలో భావోద్వేగానికి గురయ్యారు. డెహ్రాడూన్‌లోని అంధ విద్యార్థులు తమ గానంతో శుభాకాంక్షలు తెలుపగా, ఆమె కంటతడి పెట్టారు. ఈ సంఘటన పలువురి హృదయాలను హత్తుకుంది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన జన్మదినోత్స >>2

# అమరావతి రైతులపై కేసుల ఉపసంహారణ

**విజయవాడ,జూన్20.ప్రభాతవార్తప్రతినిధి:** మూడు రాజధానుల ప్రతిపాదనకు వ్యతిరేకంగా విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అమరావతి రైతులపై గత ప్రభుత్వ హయంలో సెట్టిన కేసును రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకుంది. 2020 ఆగస్టు 26న గవర్నర్‌పేట లోని సీఆర్‌డీఏ కార్యాలయం వద్ద అమరావతి రైతులు మూడు రాజధానులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. నిరసన ర్యాలీ తీసేందుకు ప్రయత్నించారు. అప్పట్లో అమరావతి రైతులపై తీవ్ర నిర్బంధం,అణచివేత అమలు చేసిన జగన్ ప్రభుత్వం వారిపై దాష్టీకానికి పాల్పడింది. మూడు రాజధానులకు వ్యతిరేకంగా గొంతెత్తిన ప్రతి ఒక్కర్నీ అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించింది.

జొన్నలగడ్డ మనోజ్‌కుమార్,జొన్నలగడ్డ రవి,గద్దల వెంకటేశ్వరరావు,కొమ్మినేని సాంబశివరావు, అంబూరి రామాంజనేయులు,జమ్ముల నాగబాబు,జమ్ముల సురేష్,మోతుకూరి వెంకట్రావు,పెన్మత్స ఉదయ్ శంకర్,యుగంధర్,కొమ్మినేని వరలక్ష్మి,గద్దె ప్రభావతి,అల్లూరి కనకదుర్గ సహా మొత్తం 44 మంది రైతులపై గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఐపీసీ 143,341,188,269 రెడ్‌విత్ 149 సెక్షన్ల క్రింద కేసు పెట్టింది. ఆవేదన తెలియచేసిన పాపానికి అప్పటి నుంచి వీరు వాయిదాలకు నిత్యం న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ కేసు ఉపసంహరించుకూంటూ హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం ఊరుకోదు: డి సిఎం పవన్

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** నోరుంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం చూస్తూ ఊరుకోదని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. చట్టాన్ని అతిక్రమించాలని చూస్తే పరిణామాలు కఠినంగా ఉంటాయన్నారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడే వారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలన్నారు. అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. సినిమాలో చెప్పే డైలాగ్‌లు థియేటర్ వరకే బాగుంటాయని, వాటిని అనుసరిస్తామంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదన్నారు. ఎవరైనా చట్టం, నియమ నిబంధనలను పాటించాల్సిందేనని సూచించారు. డీ సీఎంవో కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో వైకాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని తప్పుపట్టారు. జగన్ సినిమా డైలాగుల చెబుతూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో స్పందించారు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాల్సిందేనని పవన్ కల్యాణ్ తెలిపారు. దీనిపై పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసిందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేశారు. వారిపై రౌడీషీట్లు తెరిచి అసాంఘిక >>2

# ఎపి ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ ఎడ్‌సెట్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. ఈ ప్రవేశ పరీక్ష ఆచార్య నాగర్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో జూన్ 5న నిర్వహించి ఇటీవల ప్రాథమిక కీ విడుదల చేసింది. అధికారులు తాజాగా ఇవాళ ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా 202526 విద్యా సంవత్సరానికి బీఈడీ, బీఈడీ (స్పెషల్) కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పరీక్షకు ఆంగ్లం, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం,సామాజిక అధ్యయనం వంటి ఐదు విభాగాల్లో 99.42శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,795మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. అందులో 14,527 మంది అర్హత సాధించినట్లు మంత్రి వెల్లడించారు.అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, ఎడ్‌సెడ్ హాల్‌టికెట్‌తో పాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి ఫలితాలు, ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలాగే మన మిత్ర వాట్సాప్ 9552300009 ద్వారా ర్యాంకు కార్డులు పొందొచ్చు.

PATANJALI®

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యవంతమైన, సుసంపన్నమైన మరియు ఉజ్వలమైన భారతదేశ నిర్మాణంలో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేయండి



ప్రపంచంలోనే ప్రముఖ యోగా గురు
యోగా ఋషి స్వామి రామ్‌దేవ్ మహరాజ్ నుండి నేరుగా యోగా నేర్చుకోండి
आस्था LIVE | INDIA TV
ప్రతీరోజూ ఉ.5.30 గం. నుండి 7.30 గం. మరియు రాత్రి 8.00 గం. | ప్రతీరోజూ ఉ.7.56 గం. నుండి

యోగాతో నిండిన భారత్: స్వామీ రామ్‌దేవ్‌జీ ఆహ్వానం

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవంనాడు స్వామీజీ నేతృత్వంలో యోగవ్రతులు, స్వదేశీవ్రతులుగా మారి ఆరోగ్యవంతమైన, సుసంపన్నమైన, సమర్థవంతమైన, వ్యవస్థీకృతమైన మరియు అత్యంత ఉజ్వలమైన భారతదేశ నిర్మాణంలో పాల్గొనండి.
పతంజలి ద్వారా గత మూడు దశాబ్దాలలో యోగా, ఆయుర్వేదం మరియు స్వదేశీ విధానాలు ప్రపంచలోని 200 దేశాలలో 200 కోట్ల మందికి పైగా ప్రజలకు వ్యాధుల నుండి విముక్తి, వ్యసనాల నుండి విముక్తి మరియు ఆధ్యాత్మిక జాగృతికి మార్గాలను చూపించాయి. దీనివలన లక్షల కోట్ల రూపాయలు ఆదా కావడమే కాకుండా ఆధ్యాత్మిక, సనాతన జీవన విధానానికి పునాది వేయడం జరిగింది.



"మేల్కొలిపే దేవుడు"

దేశంలోని అగ్రశేణి సాధువులు మరియు ఋషులతోసహా కోట్లాది మంది ప్రజలు స్వామీజీ మహరాజ్‌ను "మేల్కొలిపే దేవుడు'గా భావిస్తారు. దేశమంతటా 25 లక్షల కంటే ఎక్కువ కిలోమీటర్లు ప్రయాణించి 10 కోట్ల మందికిపైగా వ్యక్తులకు యోగాలో శిక్షణ ఇచ్చారు. ఒక కోటి మంది కంటే ఎక్కువ అంకితభావం గల వాలంటీర్లను తయారు చేశారు. వీరు నిస్వార్థంగా మరియు కోరికలు లేకుండా మానవాళికి సేవలందిస్తున్నారు. శిక్షణ పొందిన పతంజలి యొక్క ఈ యోగా సోదరులు, సోదరీమణులు ఒక లక్షకంటే ఎక్కువ యోగా శిబిరాలు మరియు దేశంలోని ప్రతీ గ్రామం, నగరం, వీధి మరియు ప్రాంతాలలో క్రమబద్ధంగా యోగా తరగుతుల ద్వారా ఆరోగ్యం మరియు జాగృత సందేశాన్ని వ్యాపింపజేస్తున్నారు. ప్రతీరోజూ ఉదయమే మేల్కొని యోగా ఆచరించడమనే ఈ విప్లవం భారతదేశాన్ని నూతన దిశగా తీసుకువెకుతోంది.

**నిస్వార్థంగా మానవ సంక్షేమం కొరకు ప్రచారం** దేశమంతటా వ్యాపించిన 10,000 కంటే ఎక్కువ పతంజలి కేంద్రాలు మరియు 2,500 మంది అర్హత పొందిన, శిక్షణ పొందిన వైద్యుల ద్వారా యోగా, ఆయుర్వేదం మరియు స్వదేశీ రంగాలలో పతంజలి విస్తృతమైన సేవలను అందిస్తోంది. ఆర్థికపరంగా మనము లెక్కించినట్లయితే, దేశ నిర్మాణం నిమిత్తం ఒక లక్ష కోట్ల రూపాయల కంటే ఎక్కువగా తోడ్పాటు అందించినట్లవుతుంది. పతంజలి యొక్కప్రతీ ప్రాజెక్టు భారతమాత సేవకు అంకితం చేయబడుతోంది.

**స్వదేశీ నుండి సుసంపన్నత : దాతృత్వం కొరకు సంపన్నత** ఆక్స్‌ఫామ్ గ్లోబల్ (యూకే) మరియు ఇతర ఏజెన్సీల సర్వే ప్రకారం, 1765 మరియు 1900 మధ్య, అక్రమణదారులైన విదేశీ కంపెనీలు 100 ట్రిలియన్ డాలర్లకు పైగా విలువ గల వాటిని భారతదేశం నుండి దోచుకున్నాయి మరియు ఈ దోపిడీ నేటికీ కొనసాగుతున్నది. స్వదేశీ ఉద్యమం ద్వారా ఈ దోపిడీని ఆపాలని మరియు భారతదేశాన్ని ఆర్థికపరంగా శక్తివంతంగా తీర్చిదిద్దుటలో సహకరించాలని స్వామీజీ నిర్ణయించుకున్నారు. "దాతృత్వం కొరకు సంపన్నత" : పతంజలి తన లాభాలలో 100% భారతదేశ సేవ కోసం నిస్వార్థంగా పెట్టుబడి పెట్టింది. పెడుతోంది మరియు పెట్టుబడి పెట్టుట కొనసాగిస్తుంది.

**భారతీయ శిక్షా బోర్డ్ ద్వారా మెకాలే విద్యా విధానం నుండి విముక్తి** 1835 తర్వాత బ్రిటీష్‌వారి ద్వారా అమలులోకి తీసుకురాబడిన మెకాలే విద్యా విధానం నుండి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు, పతంజలి గురుకులం మరియు ఆచార్యకులం వంటి సంస్థలలో పిల్లలను భారతీయ శిక్షా బోర్డ్ మార్గదర్శకత్వంలో ఉత్తమ వ్యక్తిత్వం, స్వభావం మరియు నాయకత్వ లక్షణాలు కలిగిన వారిగా తీర్చిదిద్దుతోంది. తదుపరిగా, భారతీయ శిక్షా బోర్డ్‌తో లక్షలాది పాఠశాలలను అనుబంధంగా చేసుకుని మేము నూతన భారత దేశాన్ని నిర్మిస్తున్నాం. పతంజలి గురుకులం, ఆచార్యకులం, పతంజలి విశ్వవిద్యాలయాలలో మీ పిల్లలను చదివించండి మరియు BSBతో కలిసి దేశ నిర్మాణమనే ఉత్తమ యజ్ఞంలో మీ పాత్ర పోషించండి.

**ఆరోగ్య విప్లవం : ఆరోగ్యవంతమైన భారతదేశం** చరక, సుశ్రుత, ధన్వంతరి మరియు పతంజలి వంటి గొప్ప ఋషుల నుండి పొందిన సాంప్రదాయ పరిజ్ఞానం ఆధారంగా శాస్త్రీయ పరిశోధనతో పతంజలి వెల్‌నెస్, యోగాగ్రాం మరియు నిరామయం వంటి ప్రపంచ స్థాయి ఇంటిగ్రేటెడ్ ట్రీట్‌మెంట్ సెంటర్లు నెలకొల్పబడినవి. ఈ సెంటర్ల ద్వారా కోట్లాది మంది ఆరోగ్యవంతంగా, దృఢంగా మారుతున్నారు. ప్రతీ వ్యక్తి స్వయంగా యోగా ఆచరించాలని మరియు 10 మంది ఇతరులను యోగా ఆచరించుటకు ప్రోత్సాహించాలని స్వామీజీ పిలుపునిస్తున్నారు. అవగాహన కలిగిన కనీసం 1% మంది ప్రజలైనా ఉదయమే యోగా చేయడం మరియు యోగా ఆధారిత సనాతన జీవన విధానాన్ని అనుసరిస్తూ ఉంటే, భారతదేశ హెల్త్ బడ్జెట్ ఒకనాటికి జీరోకు చేరుకుంటుంది.

**పరిశోధన మరియు పరిష్కారాలు : సైన్స్ మరియు సాంప్రదాయాల సంగమం** పతంజలి వద్ద 500 మందికి పైగా శాస్త్రవేత్తలు కాలేయం, మూత్రపిండాలు, గుండె మెదడు మరియు శ్వాసకోస వ్యవస్థ వ్యాధుల కొరకు ఏళ్ల తరబడి పరిశోధన చేసిన తరువాత రుజువు ఆధారిత ఔషధాలను అభివృద్ధి చేశారు. మా శాస్త్రవేత్తలు 5,000కు పైగా పరిశోధన ప్రోటోకాల్స్ మరియు పరిశోధన పత్రాలు 500కు పైగా అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి. ఆయుర్వేదాన్ని ఔషధాల పరిశోధన మరియు రుజువు ఆధారిత వ్యవస్థగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేందుకు దోహదం చేసింది.

**యోగా ధర్మం ఇప్పుడు యుగధర్మంగా మారాలి : సనాతనమే ఏకైక పరిష్కారం** ప్రస్తుతం యోగా మరియు సనాతన ధర్మం ప్రపంచానికి అవసరం. యోగా మరియు సనాతన విలువల ద్వారా పతంజలి ఒత్తిడి, వ్యాధులు, సామాజిక మరియు సాంస్కృతిక క్షీణతతో పోరాడుతున్న ప్రపంచానికి క్రొత్త దిశానిర్దేశం చేస్తుంది. **రండి, యోగా ధర్మం ఆధారంగా సనాతన జీవన విధానాన్ని స్వీకరించండి.**

**ఐదు గొప్ప విప్లవాలకు ఆహ్వానం** విద్య, వైద్యం, ఆర్థిక మరియు సాంస్కృతిక బానిసత్వం నుండి విముక్తి కల్పిస్తూనే భారతదేశాన్ని ఆర్థిక మరియు ఆధ్యాత్మిక శక్తిగా మార్చడానికి పతంజలి కృషి చేస్తోంది. పతంజలి లక్షకుపైగా గోవులను పెంచుతోంది మరియు గోవులను రక్షించడానికి ఒక పెద్ద కార్యాచరణ ప్రణాళికపై పనిచేస్తోంది.

**పతంజలి వారి స్వచ్ఛమైన మరియు సాత్విక ఉత్పత్తులను ఉపయోగించండి, మీ పిల్లలను మరియు కుటుంబాన్ని కల్తీ అనే విషం నుండి రక్షించండి.**






శుక్రవారం విశాఖలో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తిలకిస్తున్న కేంద్ర మంత్రి ప్రభాకర్‌రావు జయదేవ్, రాష్ట్రమంత్రులు లోకేష్, సంధ్యారాణి

# 25వేల మంది గిరిజన విద్యార్థులతో ఒకే వేదికపై సూర్యనమస్కారాలు

### కేంద్ర ఆయుష్‌మంత్రి ప్రభాకర్‌రావు జయదేవ్

### పిఎంకు కానుకగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు

### ప్రభుత్వ పాఠశాలల్లో వారానికొరోజు యోగా: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జూన్ 20:** పర్వతాలు, అడవుల్లో నివసిస్తున్న 25,000 మంది ప్రజలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు, ప్రపంచ రికార్డు సృష్టించడం జరిగిందని కేంద్ర ఆయుష్ మంత్రి ప్రభాకర్ రావు జయదేవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల వేదిక వద్ద ఏర్పాటు చేసిన గిరిజన విద్యార్థుల సూర్య నమస్కారాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి మాట్లాడుతూ, ఇప్పటికే ప్రపంచ రికార్డును నెలకొల్పడం సంతోషంగా ఉందన్నారు. 15 నిమిషాల్లో 12 సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పారని అభినందిస్తూ, ఆల్ ది బెస్ట్ చెప్పారు. మేము 10 మంది పిల్లలను 10 సూర్య నమస్కారాలు చేయమని అడిగితే, వారిలో తొమ్మిది మంది విఫలమవుతారని భావిస్తున్నానని పేర్కొన్నారు. ఎందుకంటే వారి జీవనశైలి, వారి ఆహారపు అలవాట్లు, ప్రతిరోజూ జంక్ ఫుడ్ తినడం, మొబైల్ ఆడటం, ఏదైనా శారీరక వ్యాయామం చేయడం ఉండదని, కానీ మీ అందరినీ చూసి నేను చాలా సంతోషంగా ఉన్నానని పేర్కొన్నారు. ఖచ్చితంగా, మీరు ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచం మొత్తంలో ప్రపంచ రికార్డు చేయడమే కాకుండా, మీ అందరి ఈ కృషి వల్ల మన దేశం యొక్క గర్వం కూడా పెరిగిందని తెలిపారు. ఈ రోజు మనం గర్వపడాల్సిన రోజని, యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసిందని, ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి చరిత్ర సృష్టించారని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ నెల 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ మైదానంలో నిర్వహించిన సూర్య నమస్కారాల కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులను చూస్తుంటే నాకు గుర్తుకువచ్చేది కమిట్‌మెంట్, పట్టుదల. గిరిజన విద్యార్థులందరూ సూర్య నమస్కారాలు చేసి దేశంతో పాటు ప్రపంచం మనవైపు చూసేలా చేసినందుకు ప్రభుత్వం తరఫున విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకునే అవకాశం ఇవ్వాలని, ఎన్నడూ జరగని విధంగా చేసి చూపిస్తామని ప్రధానికి ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని, ఐదు లక్షల మంది రేపు యోగాంధ్రలో పాల్గొని గిన్నిస్ రికార్డ్ సృష్టించబోతున్నారని పేర్కొన్నారు. యోగా అనేది కేవలం ఆసనాలు కాదు మన జీవన విధానమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ దినేష్ కుమార్, యోగ గురువు పతంజలి శ్రీనివాస్‌ను అభినందించారు. జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా చేసేలా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. ఆంధ్రులంతా మన కోరికల్ని ప్రధాని తీరుస్తున్నారని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపారని, రైల్వే జోన్ ఇచ్చారని, ఆగిన ప్రజారాజధాని అమరావతి పనులు ప్రారంభించడం జరిగిందని, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎన్టీపీసీ లాంటి సంస్థలు మంజూరు చేశారని, ఏపీ అన్నా, విశాఖ అన్నా ప్రధానికి అత్యంత ప్రేమ ఉందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ, ఏకకాలంలో 25వేల మంది విద్యార్థులు సూర్య నమస్కారాలుచేసి చారిత్రక ఘట్టాన్ని నెలకొల్పారని పేర్కొన్నారు. అల్లూరిజిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, ఐటీడీఎ 21,800 మంది గిరిజన విద్యార్థులతో అరకులో సూర్య నమస్కారాలు చేయించి ప్రపంచ రికార్డును సాధించడం జరిగిందని, అదే రికార్డు బద్దలు చేస్తూ గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలు చేయడం గిన్నిస్ బుక్ రికార్డు గా నమోదు అయ్యే అవకాశముందని, పరిశీలించడానికి వరల్డ్ రికార్డుల బృందం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్రప్రధాన కార్యదర్శి విజయానంద్, ప్రిన్సిపాల్ కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు, సెన్సస్ డైరెక్టర్ జె. నివాస్, ఎంపి సిఎం రమేష్, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధ్ర ప్రసాద్, అల్లూరి జేసి డా. అభిషేక్ గౌడ, శ్రీకాళహస్తి ఎంఎల్ఎ, తదితరులు పాల్గొన్నారు.

# ఈసారైనా విభజన హామీలపై స్పష్టత ఇస్తారా?

### రప్పా రప్పా నరుకుతాం వ్యాఖ్యలను జగన్ సమర్థించడం దారుణం

### మోడీకి జగన్ ముమ్మాటికి దత్తపుత్రుడే

### పీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విశాఖపట్నం, అనకాపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్రమోడీ విశాఖకు వస్తున్నారు వెళ్తున్నారని కానీ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ఇవ్వాల్సిన హామీలు గురించి పట్టించుకోవడంలేదని ఏపీసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. శుక్రవారం అనకాపల్లి, విశాఖ జిల్లాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆమె కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెలు మండిపోతున్నాయి, ఏ మొహం పెట్టుకొని రాష్ట్రానికి వస్తున్నారు అని ప్రశ్నించారు. మోడీ విభజన హామీలు ఏమయ్యాయని, హామీలు ఇచ్చి 10 ఏళ్ల దాటింది అని అన్నారు. తిరుపతి వేదికగా ప్రత్యేక హోదా హామీ ఇచ్చారు అని ఆమె గుర్తు చేశారు. ప్రత్యేక హోదా విభజన హక్కు హోదా విషయంలో మోడీ చేసింది మోసం అని దుయ్యబట్టారు. నీసం మోడీ నుంచి స్పందన లేదని, మోడీ మోసం చేస్తున్న కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ మద్దతు ఇస్తూనే ఉన్నారని చెప్పారు. విశాఖ స్టీల్ విషయంలో మోసమే జరిగిందని ప్రైవేటీకరణ చేయమని చెప్పుతూనే ప్లాంట్‌ను అమ్మేస్తున్నారని అన్నారు. ప్లాంట్‌లో ఇప్పటికే 4 వేల కార్మికులను తొలగించారనీ రాజధాని కడతామని అప్పులు ఇస్తున్నారు అని తెలిపారు. అప్పులతో రాజధాని కట్టాల్సిన అవసరం ఏంటి అని ప్రశ్నించారు. మోడీ మోసం చేస్తున్నా...వెన్నుపోటు పొడుస్తున్నా బాబు పవన్ మద్దతు ఇస్తున్నారు ఆమె తెలిపారు. ఉత్తరాంధ్ర కి ప్రత్యేక ప్యాకేజీ అంటూ మోసమే జరిగిందని, ప్రజల సమస్యల పట్టించుకోకుండా యోగాంధ్ర అవసరమా ? అని ప్రశ్నించారు. జగన్ మాటలు చాలా దురదృష్టకరం వైసిపి పార్టీకి నాయకుడిగా ఉండి ఇలా మాట్లాడకూడదు ఆమె హితవు పలికారు. ఇవి రెచ్చగొట్టే, హింసాత్మక వ్యాఖ్యలు ఎవరు చేయకూడదని ఇలా చేయడం మంచి పద్ధతి కాదు అని సూచించారు. నరుకుతాం, సంపుతాం, బట్టలు ఊడదీస్తాం అంటూ జగన్ మాట్లాడటం ఏంటి అని ఇది మంచి పద్ధతి కాదు అని సూచించారు. జగన్ కి మోడీ సపోర్ట్ ఉంది అని బిజెపి కి జగన్ దత్తపుత్రుడని ఆమె తెలిపారు. వివేక హత్య నే కాదు అన్ని విషయాల్లో సపోర్ట్ ఉంది అని అందుకే ఆయన ఏమి చేసినా చెల్లుతుంది అని చెప్పారు. అందుకే బహిరంగంగా జగన్ విచ్చలవిడిగా తిరుగుతున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ షర్మిల

# గిన్నిస్ 'యోగా'

>> కోసం మొత్తం 326 కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో కంపార్ట్‌మెంట్‌కు గెజిటెడ్ స్థాయి అధికారిని ఇన్‌ఛార్జిగా నియమించారు. ప్రతీ కంపార్ట్‌మెంట్లో యోగా శిక్షకులు, ముగ్గురు ప్రదర్శకులు, పదిమంది వాలంటీర్లు, ఒక ఏఎన్ఎం, ఆశా వర్కర్, పోలీసు అధికారి, గిన్నిస్ రికార్డు నమోదు కోసం కంపార్ట్‌మెంట్‌కు 10 మంది చొప్పున మొత్తం 4,600 మంది ప్రతినిధులు, ఫుడ్ ఇన్‌ఛార్జి ఒకరు, ఇద్దరు సూపర్‌వైజర్లు, పారిశుధ్య పర్యవేక్షకులు, నలుగురు పారిశుధ్య పనివారు ఉంటారు. యోగా ప్రదర్శకులు 1,438 మంది, శిక్షకులు 907 మంది ఈ కంపార్ట్‌మెంట్లలో సిద్ధంగా ఉంటారు. మొత్తం 4,280 మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ముందుజాగ్రత్త చర్యగా 35 మంది పాములు పట్టేవారితో పాటు పెద్ద సంఖ్యలో గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. ప్రదర్శనలో పాల్గొనే ప్రతీ ఒక్కరికీ యోగా మేట్, టి షర్ట్ పంపిణీ చేస్తారు. కొన్ని ప్రదేశాల్లో విష పురుగులు చేరకుండా మూడుసార్లు క్రిమిసంహారక మందులను పిచికారీ చేసి, కంపార్ట్‌మెంట్లను సిద్ధం చేశారు. అవసరమైన అత్యవసర మందులు, 104 వాహనాలతో పాటు ప్రతీ ఐదు కిలోమీటర్లకు ఒక 5 పడకల ఆసుపత్రిని సిద్ధం చేశారు. మొత్తం 326 వైఫై పాయింట్స్, 335 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. అధికారులను, ప్రజలను వేదికల వద్దకు తరలించడానికి మొత్తం 9,995 వాహనాలను వినియోగిస్తున్నారు. వీటిలో 7,295 బస్సులు, 2,500 ఆటోలు, 200 మేక్సీ క్యాబ్‌లు ఉన్నాయి. మొత్తం 75 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. మొత్తం 10,000 మంది పోలీసులు అధికారులు, సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు.18 క్రీడా మైదానాల్లో ప్రదర్శనలు మొత్తం 26 కిలోమీటర్ల సాగర తీరంతో పాటుగా మరో 18 క్రీడా మైదానాల్లో కూడా యోగా ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏయూ మైదానం, చినగదిలి గోల్ఫ్ క్లబ్, పిఎం పాలెం క్రికెట్ స్టేడియం, కొమ్మాది స్టేడియం, ఫోర్ట్ స్టేడియం, రైల్వే ఎగ్జిబిషన్ గ్రౌండ్, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం తదితర 18 క్రీడా మైదానాలు, మరో 30 అదనపు ప్రాంతాల్లో కూడా యోగా ప్రదర్శనలు నిర్వహిస్తారు. **ప్రధాని పర్యటన వివరాలు..** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రమే నగరానికి చేరుకున్నారు. శనివారం ఉదయం 6.25కి ఆర్కే బీచ్‌లోని ప్రధాన వేదిక వద్దకు వస్తారు. 6.30 నుంచి 7.45 వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

# వన్ ఎర్త్.. వన్ హెల్త్

>> సభలో 69/131కింద ప్రవేశపెట్టిన నాటి తీర్మానానికి మొత్తం 175 సభ్యదేశాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. అప్పటినుంచి ఒక్కొక్క సందేశంతో ప్రతి ఏటా జూన్ 21వ తేదీ యోగా డే నిర్వహిస్తున్నారు. 11వ పర్యాయం నిర్వహిస్తున్న 21వ తేదీ యోగా డేకు 'ఒకే పుడమి ఒకే ఆరోగ్యం'(వన్ ఎర్త్, వన్ హెల్త్) అన్న సందేశాత్మక ప్రచారంతో ఈ యోగా దినోత్సవం అమలుచేస్తున్నారు. ప్రాచీన సాంప్రదాయంనుంచి వచ్చిన అమూల్యమైన వ్యాయామ కసరత్తులుగా పేర్కొంటున్న యోగా వల్ల మన శరీరం, ఆలోచనలు మెరుగుపడతాయని ప్రాచీనకాలంనాటి రుషి పుంగవులే చెప్పారు. వాస్తవానికి ప్రకృతి పరంగా జూన్ 21వ తేదీ సంవత్సరంలో అత్యంత సుదీర్ఘసమయం ఉన్న వేసవి కాలపు చివరిరోజు అని చెపుతారు. ఆరోజు ప్రకృతి మానవశ్రేయస్సు మధ్య సామరస్యాన్ని సూచించేరోజు అయినందున జూన్21వ తేదీనే యోగాడే నిర్వహించాలని నిర్ణయించారు. శనివారం యోగాను దేశంలోని లక్షకుపైగా కేంద్రాల్లో ఏకకాలంలో నిర్వహించనున్నారు. యోగా సంగమంగా పేర్కొంటున్న ఈ ఏడాది కార్యక్రమంలో విశాఖ పట్టణంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న యోగా డే కార్యక్రమాల్లో ప్రధానిమోడీ స్వయంగా పాల్గొని యోగాసనాలు వేస్తారు. ఉదయం 6.30 గంటలనుంచి 7.45 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుంది.

### ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం ఊరుకోదు: డి సిఎం పవన్

>> శక్తులను అదుపు చేస్తామని చెప్పారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయాలని వివరించారు. అలాంటి వారిని కట్టడి చేయకపోగా సమర్థించేలా మాట్లాడేవారి నేర ఆలోచనను ప్రజలంతా గమనించాలన్నారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోవద్దని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.





శుక్రవారం విశాఖ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

# 8 ఎయిరిండియా విమానసర్వీసులు రద్దు

**న్యూఢిల్లీ,జూన్ 20:** నిర్వహణ సమస్యల కారణంగా 8 విమాన సర్వీసులను ఎయిర్‌ఇండియా రద్దు చేసింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత ఎయిర్‌ఇండియా విమానాలను సాంకేతిక, నిర్వహణ సమస్యలు వెంటాడుతున్నాయి. నాలుగు దేశీయ, మరో నాలుగు అంతర్జాతీయ సేవలను ఎయిర్‌ఇండియా రద్దు చేసింది. మెయింటెనెన్స్, కార్యాచరణ సమస్యల కారణంగా వీటిని రద్దు చేసినట్లు సంస్థ వెల్లడించింది. ఇంటర్నేషనల్ సర్వీసుల్లో దుబాయ్‌చెన్నై, ఢిల్లీమెల్‌బోర్న్, మెల్‌బోర్న్‌ఢిల్లీ, దుబాయ్ హైదరాబాద్ ప్రయాణించాల్సిన విమానాలు ఉన్నాయి. ఇక దేశీయ సర్వీసుల్లో పుణెఢిల్లీ, అహ్మదాబాద్-ఢిల్లీ, హైదరాబాద్-ముంబయి, చెన్నై-ముంబయి విమానాలు ఉన్నాయి. నిర్వహణ సమస్యల కారణంగా జులై రెండో వారం వరకు తమ అంతర్జాతీయ విమాన సర్వీసులను 15 శాతం తగ్గిస్తామని సంస్థ ప్రకటించింది. ఈ క్రమంలోనే 16 అంతర్జాతీయ మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించామని వివరించింది. జూన్ 21 నుంచి జులై 15 వరకు ఈ సర్వీసుల తగ్గింపు కొనసాగుతుందని, ఉత్తర అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియాల్లోని నగరాలకు వెళ్లే సర్వీసులపై ఈ ప్రభావం పడనుంది. మరోవైపు ఢిల్లీనైరోబి, అమృత్‌సర్‌లండన్, గోవా లండన్ సర్వీసులను వచ్చే నెల 15 వరకు నిలిపివేస్తున్నట్లు ఎయిర్‌ఇండియా తెలిపింది. భారీగా ఉండే బోయింగ్ 777 విమానాల్లో మరింతగా తనిఖీలు చేపట్టనుండటం, ఇరాన్ గగనతల మూసివేతల కారణంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఎయిరిండియా వివరించింది. మరోవైపు చెన్నై నుంచి మధురై వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడం కలకలం రేపింది. పైలట్ అప్రమత్తమై విమానాన్ని మళ్లీ చెన్నైకే తిరిగొచ్చి ల్యాండ్ చెయ్యడంతో ప్రమాదం తప్పింది. చెన్నై నుంచి ఈ ఉదయం టేకాఫ్ అయిన కాసేపటికే ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్టు పైలట్ గుర్తించారు. వెంటనే చెన్నై ఎయిర్‌పోర్ట్ కంట్రోల్ రూమ్‌కు సమాచారమిచ్చారు. విమానం ల్యాండింగ్‌కు అనుమతి రావడంతో పైలట్ సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఘటన సమయంలో విమానంలో 78 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులను మరో విమానంలో మధురై తరలించినట్టు అధికారులు తెలిపారు.

# దేశంలో బలపడుతున్న 'నైరుతి'

### 25వరకూ భారీ వర్షాలు, ఈదురుగాలులు

### కోస్తాతీర రాష్ట్రాలకు ఐఎండి హెచ్చరిక

**న్యూఢిల్లీ,జూన్ 20:** నైరుతి రుతుపవనాలు బలపడుతుండటంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో రాబోయే కొద్ది రోజుల్లో ఉరుములు, ఈదురు గాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పేర్కొంది. ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న దేశంలోని మధ్య, తూర్పు, పశ్చిమ ప్రాంతాల ప్రజలను ఈ వర్షాలు ఉపశమనం కలిగిస్తాయని అంచనా వేసింది. రుతుపవనాలు బలపడడం వల్ల వర్షాలు కావడంతో వరదలు, పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో రవాణా, మౌలిక సదుపాయాలకు అంతరాయాలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంది. ఐఎండీ అంచనా ప్రకారం, ఝార్ఖండ్, బిహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో రుతుపవనాల వల్ల అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఝార్ఖండ్‌లో శుక్రవారం అతి భారీ వర్షాలు పడతాయి. బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్‌లలో శుక్రవారం నుంచి రాబోయే మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో అతి భారీ వర్షాలు పడతాయి. మహారాష్ట్రలోని ఘాట్ ప్రాంతాలు, గుజరాత్ లోనూ అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. కొంకణ్, గోవాలోని పలు ప్రాంతాల్లో ఈనెల 25 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. గతంలో గుజరాత్, మహారాష్ట్రలలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, తూర్పు రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలలో గణనీయమైన వర్షాలు కురుస్తాయి. ఇంకొన్ని ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదవుతుంది. ఈ వర్షాలతో పాటు గంటకు 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్ లో జూన్ 2025, తూర్పు, పశ్చిమ యూపీలో జూన్ 2021,తూర్పు రాజస్థాన్ లో జూన్ 20 23, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ లో జూన్ 2125 వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.ఈశాన్య రాష్ట్రాల్లోని అసోం, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో ఈనెల 25 వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటినుంచి అతిభారీ వర్షాలు పడతాయన్నారు.

## ఎమర్జెన్సీలో సుప్రీం తీర్పుపై ధన్‌ఖడ్ అభ్యంతరం!

### అదొక చీకటి తీర్పు అని అభివర్ణించిన ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ,జూన్ 20:** ఎమర్జెన్సీ సమయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆక్షేపణ వ్యక్తంచేసారు. ప్రపంచంలోని న్యాయ చరిత్రలోనే దాన్ని చీకటి తీర్పుగా అభివర్ణించారు. అత్యవసర పరిస్థితి సమయంలో న్యాయవ్యవస్థ పాత్రను శుక్రవారం ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి ప్రకటనపై సంతకం చేసిన అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌ను ప్రశ్నించారు. దేశంలోని తొమ్మిది హైకోర్టులు అత్యవసర పరిస్థితి ఉన్నా లేకపోయినా ప్రజలకు ప్రాథమిక హక్కులు ఉన్నాయని, న్యాయ వ్యవస్థను యాక్సెస్ చేయవచ్చని అద్భుతంగా నిర్వచించాయి. దురదృష్టవశాత్తు, సుప్రీంకోర్టు మొత్తం తొమ్మిది హైకోర్టుల తీర్పులను రద్దు చేసిందని, చట్ట పాలనను విశ్వసించే ప్రపంచంలోని ఏ న్యాయ సంస్థ చరిత్రలోనూ ఇవ్వని అత్యంత చీకటి తీర్పును ఇచ్చిందని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పు దేశంలో నియంతృత్వం, నిరంకుశత్వాన్ని చట్టబద్ధం చేసిందని జగదీప్ ధన్‌ఖడ్ విమర్శించారు.

# అన్ని శాఖలలో ఆదాయం పెరగాలి: సిఎం చంద్రబాబు


**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా, పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సొంత ఆదాయం గణనీయంగా పెంచుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించిందన్నారు. అయితే తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలని తెలిపారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు ట్యాక్స్ చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. ట్యాక్స్ చెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ, ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని తెలిపారు. యోగా దినోత్సవాల సందర్బంగా శుక్రవారం సీఎం చంద్రబాబు రెండు రోజుల పర్యటన కోసం విశాఖ బయలుదేరి వెళ్ళారుఈ క్రమంలో ఆయన పలు అంశాలపై అధికారులతో మాట్లాడుతూ వారికిసంబంధించి నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని వినియోగించాలన్నారు. తద్వారా ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్య రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చంద్రబాబు పేర్కొన్నారు.

2023-2024 ఆర్థిక ఏడాదితో పోల్చుకుంటే 2024-2025కి గాను ఏపీకి సొంతంగా ఆదాయంలో 2.2 శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో రాలేదు. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది. కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే సర్కార్‌కి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం వచ్చింది. అంటే దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. ఈ సంవత్సరం రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యాన్ని ఎం చంద్రబాబు అధికారులకు నిర్దేశించారు. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల ఉంటుందన్నారు. 30ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. సాంకేతికత వినియోగంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలని సూచించారు.అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదాయార్జన శాఖలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందుందని సీఎం చెప్పారు. కానీ పన్ను ఆదాయం ఆ స్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని ప్రతిశాఖకు ఏఐ బృందం ఉండాలని ముఖ్యమంత్రి వెల్లడించారు.పన్ను చెల్లింపుదారులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా ఏపీలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గర నుంచి అమ్మకం వరకు ప్రతీది రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలని చెప్పారు. ఏపీలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని చంద్రబాబు అధికారులకు సూచించారు.

# ముఖ్యమంత్రిని నిలదీయండి

### కూటమి ప్రభుత్వం అడుగడుగునా వైఫల్యమే: మాజీ సిఎం జగన్

### తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేదని వెల్లడి



**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, టీడీపీ నాయకులను నిలదీయాలని మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో తాము కూడా కలిసి వస్తాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఏడాదికి రూ.36 వేలు, మహిళలకు నెలకు రూ.1500. ఉచిత బస్ ఇలా కీలక హామీలేవీ అమల్జేయడం లేదని విమర్శించారు. ఒకవైపు సంక్షేమ పథకాలను అమల్జేయకపోగా మరో వైపు ప్రజలపై ప్రభుత్వం భారాలు మోపుతోందని విమర్శించారు. విద్యుత్ భారాలే ఏకంగా రూ.15వేల కోట్లు మోపారని పేర్కొన్నారు. కాగా తెలంగాణలో దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్‌తో తనకు సంబంధం లేదని చెప్పారు. తాడేపల్లిలోని వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు టిడిపి నాయకులు సంక్షేమపథకాలు 2024 జూన్ నుండి అమలవుతాయని ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికీ మెసేజ్ పంపించారని గుర్తు చేశారు.అయితే 2025జూన్ వచ్చినా వాటిని అమలు చేయలేదని తప్పుబట్టారు. దీనిపై టిడిపి కూటమి నాయకులను నిలదీయాలని తెలిపారు. దీనికోసం వైసిపి తరుపున 'రీ కాలింగ్ ఆఫ్ చంద్రబాబు' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

## ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేసే సత్తా మాకుంది: నెతన్యాహు

**జెరూసలేం, జూన్ 20:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఇరాన్ అణుస్థావరాలపై దాడికి అమెరికా సిద్ధమవుతున్నట్లు వస్తున్న వార్తలు ఈ ఉద్రిక్తతలను మరింత పెంచాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూక్లియర్ స్థావరాలపై దాడులు చేసేందుకు అమెరికా ఆదేశాల కోసం వేచి చేడలేమన్నారు. ఇరాన్ అణుకేంద్రాలన్నింటినీ ధ్వంసం చేసే సామర్థ్యం తమ దేశానికి ఉందని నెతన్యాహు పేర్కొన్నారు. ఫోర్డోలోని భూగర్భ అణుకేంద్రంతో సహా ఇరాన్ న్యూక్లియర్ స్థావరాలపై దాడి చేయనున్నట్లు తెలిపారు. అయితే, ఇందుకు అమెరికా నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేవరకు వేచి ఉండబోమని స్పష్టం చేశారు. ఇప్పటివరకు నిర్వహించిన దాడుల విషయంలోనూ యుఎస్ ఆదేశాల కోసం వేచి చూడలేదన్నారు.

# రూ.3,525 కోట్లకు గ్రామీణ రహదారుల నిర్మాణ ప్రాజెక్టు సవరణ

### 2,551 పనులు 2028 ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తి చేయాలి

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త:** గ్రామీణ రహదారుల అభివృద్ధికి చేపడుతున్న ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకరు (ఏఐఐబీ)ప్రాజెక్టుకు సంబంధించి రూ.3,525 కోట్లకు సవరించిన అంచనాలను ప్రభుత్వం ఆమోదించింది.ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల "ఎక్స్" వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. 2,551 పనులకు పరిపాలన అనుమతులిస్తూ 2028 ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించింది. గ్రామీణ రహదారులను రూ.5,028 కోట్లతో చేపట్టే ప్రాజెక్టుని 2014-19 సంవత్సరాల మధ్య టిడిపి ప్రభుత్వ హయాంలో ఏఐబీ ఆమోదించింది. అంచనా వ్యయంలో బ్యాంకు 70% రుణం, 30%రాష్ట్ర వాటా కిందసమకూర్చాలన్నది ఒప్పందం.

# కంటతడి

>>కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ పాఠశాలలోని పలువురు అంధ విద్యార్థులు ప్రత్యేక గీతాలను ఆలపించి రాష్ట్రపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల నిష్కల్మషమైన ప్రేమ, వారి గాన మాధుర్యానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చలించిపోయారు. వారి ప్రదర్శన సమయంలో ఆమె భావోద్వేగాన్ని ఆపుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు. ఈ అపురూపదృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్య మాల్లో వైరల్ అవుతున్నాయి. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ తన ప్రజా జీవితంలో ఇది అత్యంత హత్తుకున్న క్షణాలలో ఒకటని పేర్కొన్నారు. "కల్మషంలేని ఈ చిన్నారుల స్వరం, వారిలోని అంతర్గత బలం, స్ఫూర్తి మనభారతదేశ నిజమైన ఆత్మను ప్రతిబింబిస్తున్నాయి"అని ఆమె వ్యాఖ్యానించారు. విద్యార్థుల ప్రతిభను, వారి ఆత్మ విశ్వాసాన్ని ఆమె ప్రశంసించారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. నెటిజన్లు రాష్ట్రపతి నిరాడంబరతను, చిన్నారుల ప్రతిభను కొనియాడుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-06-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
దశమి ఉ.7.18, ఏకాదశి రా.4.28
అశ్విని రా. 7.47
వర్జ్యం సా.4.06-5.35
దు.ఉ.8.13-9.05, మ.12.36-1.28
శుభసమయం: ఉ.5.20-6.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

- **మేషం :** బంధువుల తాకిడి పెరుగును. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.
- **వృషభం :** దూర ప్రాంతాలనుండి వచ్చిన వార్తవల్ల కొంత ఊరటచెందుతారు. వస్తుసేకరణ.
- **మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది. ఇంటా బయటా ప్రోత్సాహం.
- **కర్కాటకం :** ముఖ్యమైన క్రయ విక్రయాలు నిదానంగా పూర్తిచేస్తారు. ప్రయాణాలలో పరిచయాలు.
- **సింహం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.
- **కన్య :** పనులలో ఎదురైన అవరోధాలు, తొలగి ఊరటచెందుతారు. స్వల్ప ధనలాభం.
- **తుల :** పరపతి పెరుగుతుంది. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.
- **వృశ్చికం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.
- **ధనుస్సు:** నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.
- **మకరం:** శ్రమాధికంతో ముఖ్యమైన పనులు పూర్తిచేస్తారు. బాధ్యతలు నెరవేరుస్తారు.
- **కుంభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన సౌఖ్యం.
- **మీనం :** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెరుగుతాయి. వివాహయత్నాలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## నకిలీ దర్శన టిక్కెట్ల పేరుతో మోసం చేస్తే కఠిన చర్యలు

### - టిటిడి అధికారిక వెబ్‌సైట్‌లోనే బుక్‌చేసుకోవాలి : టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోట బ్రహ్మాండ నాయకుడు, కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం పేరుతో భక్తులకునకిలీ టిక్కెట్లు ఇస్తే కఠిన చర్యలు తప్పవని టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ హెచ్చరించారు. భక్తులు కూడా దళారుల మాయమాటలు నమ్మవద్దని, టిటిడి అధికారిక వెబ్‌సైట్‌లోనే దర్శన టిక్కెట్లు బుక్‌చేసుకోవాలని కోరారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు నకిలీ దర్శన టిక్కెట్లతో మోసం చేస్తున్న దళారుల విషయాలపై ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. గత మార్చినెలలో విజయవాడ సిద్ధార్థ వైద్యకళాశాల వైద్యవిద్యార్థిని డి.సంగమిత్రకు శ్రీవారిసుప్రభాతసేవ, ప్రోటోకాల్ దర్శనం, వసతి టిక్కెట్లు ఇప్పిస్తామని మదనదీపుబాబుఅనే సందీప్, పవన్‌కుమార్ 2.60లక్షలు రూపాయలు వసూలుచేశారని, బాధితురాలి ఫిర్యాదు మేరకు తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. కొంతమంది దళారులు తిరుమలేశుని దర్శనం టిక్కెట్లు తాము ఇప్పిస్తామని భక్తుల నుండి ఎక్కువ మొత్తం వసూలుచేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దళారులపై ప్రత్యేక నిఘా వుంచామన్నారు. శ్రీవారి దర్శనాల కోసం భక్తులు దళారులను ఆశ్రయించి ఇబ్బందులుకు గురికావద్దని, శ్రీవారి దర్శనానికి వెళ్ళేసమయంలో భక్తులు పొందిన టిక్కెట్లను టిటిడి విజిలెన్స్ వింగ్ సిబ్బంది పరీక్షించడం జరుగుతుందన్నారు. ఆ సమయంలో భక్తులు పొందిన టిక్కెట్లు నకిలీవిగా తేలితే అనవసరమైన ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. శ్రీవారి భక్తులకు మోసపూరిత మాటలు చెప్పి నకిలీ దర్శన టిక్కెట్లు, వసతి కల్పిస్తామని దళారులు ఎవరైనా చెప్పినా నమ్మవద్దని సివిఎస్ఒ మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. దళారులు ఎవరైనా మాయమాటలు చెప్పినా, డబ్బులుపంపాలని ఎవరైనా ఫోన్‌చేసినా టిటిడి విజిలెన్స్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. టిటిడి విజిలెన్స్ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని, 0877-2263828 నంబర్‌కు ఫోన్‌చేసి అనుమానాలను భక్తులు నివృత్తిచేసుకోవాలని ,అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, దళారులు శ్రీవారి దర్శనం టిక్కెట్ల పేరుతో దందా చేస్తే వెంటనే మోసపూరిత వ్యక్తుల, దళారుల వివరాలను విజిలెన్స్ దృష్టికి తేవాలన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో అన్నీ శుభాలు : ప్రముఖులు



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అంతా శుభాలు కలుగుతాయని ప్రముఖులు విశ్వాసం వెలిబుచ్చారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ పి.కార్తీక్ కుటుంబసభ్యులతో కలసి,జాతీయ మహిళ కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్, సినీనటి గౌరీప్రియ,తమిళనాడు సిఎస్ టిఎస్ జవహర్ కుటుంబంతోకలసి విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదా శీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహు కరించారు.

## కిలోమీటర్ల మేర భక్తులు బారులు



**తిరుమల,జూన్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాసంస్థలు తెరచుకోవడంతో వారాంతం రానున్న శనిఆదివారాలు సెలవులు కావడంతో తిరుమ ల భక్తజనసంద్రంగా మారింది. వెంకన్న దర్శనానికి భక్తులు శుక్రవారం ఉదయం నుండే భారీగా చేరారు. ఉదయానికే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ లలోని 61 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల ఏటిజిహెచ్ వరకు క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి ఉదయానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు42వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. గురువారం రాత్రివరకు 70,226మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. తిరుమలలో క్యూలైన్లలో భక్తులకు శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు.

## 'గోవిందకోటి'పై మరింత విస్తృత ప్రచారం!

### - కోటినామాలు రాస్తే విఐపి బ్రేక్ దర్శనం !

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మాన్ని చిన్నతనంనుండే యువతలో అవగాహన కల్పించడంతోబాటు భక్తిభావం పెంపొందించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులుకీలక నిర్ణయం తీసుకున్నారు. రామకోటి తరహాలో యువత "గోవిందకోటి"రాస్తే ఆ భక్తుడితోబాటు ,వారి కుటుంబసభ్యులు ఐదుగురికి విఐపి బ్రేక్ దర్శనం కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే ఈ విధానం 2023 సెప్టెంబర్‌లో అప్పటి టిటిడి బోర్డు కూడా మంచినిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని అమలుచేస్తూ అప్పట్లోనే టిటిడి ప్రత్యేక పుస్తకాలు ముద్రించి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆ తరువాత 2024 మేలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, టిటిడి నూతన ట్రస్టుబోర్డు ఏర్పాటుతో కొద్దిరోజులు ఈ విషయంపై తర్జనభర్జనలు పడ్డారు. చివరకు హిందూ సనాతన ధర్మవ్యాప్తికి ఎంతో ఉపయుక్తంగా ఉన్న "గోవిందకోటి"రాయడం వల్ల యువతలో భక్తిభావం పెంపొందింపజేసేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. మళ్ళీ 25ఏళ్ళ లోపు యువత "గోవిందకోటి"రాస్తే వారి కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్ దర్శనం కల్పించనున్నారు. 10,01,116సార్లు గోవిందనామాలు రాసిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేలా చూడనున్నారు. ప్రస్తుత తరుణంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రశస్త్యాన్ని, భక్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పాలని, తిరుమలలో గోవింద నామం తప్ప మరేతర పదం వినిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా స్పష్టంగా తెలిపారు. ఇదే ఉద్దేశ్యంతో ప్రస్తుత ధర్మకర్తలమండలి కూడా అడుగులేస్తోంది. మంచి నిర్ణయాలు తీసుకుంటూ భక్తులకు ఉపయోగపడేలా పనితీరు సాగిస్తున్నారు. సనాతన ధర్మాన్ని విస్తృతంగా వ్యాప్తిచేసేందుకు యువతీయువకులకు,వారి కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్ దర్శనం కల్పించడం వల్ల మరింత భక్తిభావం కలుగుతుంది. ఇప్పటివరకు ఐదారుమంది భక్తులు మాత్రమో గోవిందకోటి రాసినట్లు తెలుస్తోంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భక్తులకు సౌకర్యాలు ,సంతోషకరమైన దర్శనం చేయించడమే ధ్యేయంగా పనితీరు సాగిస్తున్నారు. ఇదే సదాలోచనతో గోవిందకోటి పై మరింత ప్రచారం చేయాలని ఆలోచనచేస్తున్నారు. ఆన్‌లైన్‌లోనూ ఈ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. గోవిందకోటి రాసిన పుస్తకాలను తిరుమలలోని ఆర్జితం పేష్కార్ కార్యాలయంలో సమర్పిస్తే వారికి మరుసటిరోజు విఐపి బ్రేక్ దర్శనం సదుపాయం కల్పించేలా ఏర్పాట్లు చేస్తారు.

## వేదపారాయణానికి అపచారం చేస్తారా?

### - ప్రధాన అర్చకులను తనిఖీ చేయడంలో మర్మమేమిటి?

### - టిటిడి మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ధ్వజం



**తిరుపతి,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలపై బ్రహ్మముహూర్తంలో దేవతలు సంచరిస్తారనే పురాణాల విశ్వాసం నేటికీ భక్తులు పాటిస్తున్నారని, అలాంటిచోట్ల నిత్యం వేదపారాయణం జరుగుతుంటే దాన్ని ఆపాలని ఓ అధికారి చూస్తుండటం మంచిదికాదని టిటిడి మాజీ ఛైర్మన్,వైసిపి ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామికి జరిగే ఉత్సవాలు, సేవల్లో జీయంగార్లు, అర్చకులు వేదపఠనం చేస్తారన్నారు. వేదాలకు ఉన్న ప్రాశస్త్యం అన్నారు. అయితే సనాతన సంప్రదాయానికి, ధర్మానికితూట్లుపొడిచే కార్యక్రమం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుపతిలోని తన నివాసంలో మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలలో వేదపారాయణం పఠనంకు తిలోదకాలు ఇస్తున్నారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదీ తిరుమల ఆయంలో దేవదేవునికి అపచారం చేసినట్లేనని అన్నారు. వైఖానస ఆగమోక్తంగా శ్రీవారికి జరిగే నిత్యకైంకర్యాలు,సేవలు,పూజల్లో తరతరాలుగా వేదపారాయణాన్ని పఠిస్తున్నారన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సందీప్ మాథుర్‌కు అదనపు బాధ్యతలు



**గుంతకల్లు రైల్వే, జూన్ 20,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం సందీప్ మాథుర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించనున్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుత జీఎం అరుణ్ కుమార్ జైన్ ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో ప్రస్తుత విశాఖ కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎంగా పనిచేస్తున్న సందీప్ మాథుర్‌ను నియమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు తెలిపారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలో మొత్తం 3,488కి.మీలలో, విశాఖ డివిజన్‌లోని 450కి.మీలతో పాటు విజయవాడ- 956కి. మీలు, గుంతకల్లు-1452కి.మీలు, గుంటూరు-630కి.మీలు వెరసిమొత్తం 3,488కి.మీలతో పాటు హైదరాబాద్, సికింద్రా బాద్, నాందేడ్ డివిజన్లను ఆయన పర్యవేక్షించాల్సి ఉంటుంది. దక్షిణ మధ్య రైల్వేజోన్‌కు రెగ్యులర్ జీఎంను నియమించే వరకు సందీప్ మాథుర్ దక్షిణ మధ్య రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది.

## గుంతకల్లు రైల్వే డివిజన్‌కు అవార్డులు

**గుంతకల్లు రైల్వే, జూన్ 20,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పర్యటించిన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బ్రిజ్ మోహన్ మీనాలు డివిజన్‌లో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి అవార్డులను మంజూరు చేశారు. గుంతకల్లు విద్యుత్ లోకో షెడ్‌కు రూ.25వేలు,రేణిగుంట,గుంతకల్లు రైలు మార్గానికి రూ.25వేలు,విద్యుత్ నిర్వహణ విభాగానికి రూ.15వేలు,ఆఫీసర్స్ క్లబ్‌లకు మరో పాతిక వేలు మేరా జీఎం, ప్రిన్సిపల్ సిఇఇలు అవార్డులను మంజూరు చేశారు.

## ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఎ అనుమతులు ఇచ్చే విషయంలో అంతులేని జాప్యం

### ప్రధాని మోడీ పర్యటనలో ఆర్డిటి సమస్యను ప్రధాని ప్రధాన దృష్టికి తీసుకెళ్తారా?

**అనంతపురం, జూన్ 20 (ప్రభాతవార్త బ్యూరో)** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ శనివారం రాష్ట్ర పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) కి కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులను పునరుద్ధరించే విషయంలో రాష్ట్ర పెద్దలు చొరవ తీసుకొని ప్రధానమంత్రి కి దృష్టికి తీసుకుపోతారా లేదా అన్నది రాయలసీమ జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించి ప్రధాని దృష్టికి తీసుకెళ్తారా లేదా అన్నది ఆర్డిటి అభిమానంలో చర్చ ఇప్పటికే ఆర్డిటి విషయంలో సానుకూలంగా స్పందించి గతంలో సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాసినట్లు సమాచారం. రాష్ట్ర యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్, తదితర ప్రజాప్రతినిధులు నారా లోకేష్ ను కలిసి సమస్య ను వివరించడంతో ఢిల్లీలో ఫాలోఅప్ చేసే బాధ్యతను ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు ప్రత్యేకంగా అప్పగించినట్లు తెలుస్తోంది. ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు , సతీష్ తదితరులు ఇప్పటికే ఢిల్లీలో ఎఫ్ సి ఆర్ ఏ ఉన్నతాధికారులను కలిసి ఒక ప్రయత్నం చేసినట్లు తెలియ వచ్చింది.. అయినప్పటికీ ఇంకా ఎఫ్ సి ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఆర్డిటికీ రాలేదు. ఈనెల నాలుగో తేదీ నుంచి 19 తేదీ వరకు అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యం లో ఆర్డిటి సమస్యపై పాదయాత్ర కూడా చేశారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో చేసిన పాదయాత్రలో జిల్లాకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డిటి సమస్య పై త్వరలో శుభవార్త ఉంటారని, అవసరమైతే ఎమ్మెల్యేలు ,ఎంపీలు , మంత్రులు గెలిచి ఢిల్లీకి వెళ్లి ఒత్తిడి తెస్తామని కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి ఎప్పుడు శుభవార్త వస్తుందని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. కాగా దశాబ్దాలుగా ప్రతి ఏటా 350 నుంచి 500 కోట్ల రూపాయల వరకు ఆర్డిటి ద్వారా జరిగే వివిధ అభివృద్ధి, సంక్షేమ ,సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశ్నార్థకంగా మారింది. కుల, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఆర్డిటి అందిస్తున్న విశేష సేవలు గుర్తించి దేశ స్థాయిలో గతంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఆర్డిటి అవార్డులు అందుకుంది. లావా పేక్ష లేకుండా సేవా దృక్పథంతో ఆర్డిటి కార్యక్రమాలను మెచ్చుకొని స్పెయిన్ దేశం ఇచ్చే అత్యున్నత పురస్కారాన్ని కూడా ఆర్డిటికీ ఇచ్చి గౌరవించింది. ఈ విధంగా దేశస్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోను ఆర్డిటి సేవా కార్యక్రమాలను అధికారులు, పాలక ప్రభుత్వాలు గుర్తించి గౌరవిస్తూ ప్రోత్సహిస్తూ వస్తున్నాయి.

## తిరుపతి-మదనపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జూన్ 20,ప్రభాతవార్త** రాయలసీమ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లోని తిరుపతి-మదనపల్లి-తిరుపతి మధ్య రోజు వారి ప్రత్యేక రైలు సర్వీసులను నడుతపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 25నుంచి జూలై 31వరకు తిరుపతి నుంచి మదనపల్లి వెళ్లే నెంబర్ 07261రైలు ప్రతిరోజు ఉదయం 5.15గంటలకు తిరుపతి నుంచి మదనపల్లికి 8.15గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయణంలో మదనపల్లిలో నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07262 రైలు ప్రతిరోజు మధ్యాహ్నం 3గంటలకు మదనపల్లి నుంచి బయలుదేరి సాయంత్రం 6గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు చంద్రగిరి, పానపాకం,పాకాల,దామలచెరువు, పీలేరు,కలికిరి, వాయిల్పాడు స్టేషన్లలో నిలుస్తాయి.

## ప్రభుత్వరంగంలోనే విశాఖస్టీల్ ప్లాంట్ ఉండాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

### - విశాఖ వస్తున్న ప్రధాని మోడీతో విశాఖ ఉక్కుపై ప్రకటన చేయించాలి

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోడీతో మాట్లాడి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలో కొనసాగించేలా ప్రకటన చేయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. యోగా పేరుతో రాష్ట్ర ప్రజలను మోసగించొద్దని శుక్రవారం విజయవాడలోని బాలోత్సవభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాంతో కలిసి ఆయన మాట్లాడారు. రెండు రోజులుపాటు పార్టీ రాష్ట్ర కమిటీ, రెండురోజులు విస్తృత సమావేశం జరిగాయని పేర్కొన్నారు. వీటిల్లో ప్రస్తుత పరిస్థితులపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు, ఆందోళనా కార్యక్రమాలు రూపొందించడంతోపాటు పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ప్రధాని రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా విశాఖ స్టీలు ప్లాంట్ ప్రభుత్వ రంగంలో ఉంటుందా, ప్రైవేటు రంగంలోకి పోతుందా అనే అనుమానాలు పెద్దఎత్తున ఉన్నాయని తెలిపారు. స్టీలు ప్లాంటుకు కేటాయించిన రూ.11,400 ప్యాకేజీలో కోట్లు జీతాలుకుగానీ, యంత్రాలకుగానీ, ముడిసరుకుకుగానీ వాడొద్దని ఆంక్ష పెట్టారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదన్నారు. వాటిల్లో రూ.500 కోట్లు జిఎస్‌టి, రూ.9346 కోట్లు అప్పులకు పోను, రూ.1594 కోట్లు మాత్రమే మిగిలిందని తెలిపారు. ప్యాకేజీ ఇచ్చామని అబద్దాలు చెప్పారని, 5000 మంది ఉద్యోగులను తొలగించి రోడ్డున పడేశారన్నారు. ఈ విషయంలో బిజెపి, టిడిపి, జనసేన ప్యాకేజీ పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని, ఇంతకంటే ద్రోహం, వంచన మరొకటి లేదని విమర్శించారు. అదే సమయంలో మిట్టల్ ప్లాంటుకు గనులు, సీపోర్టు కేటాయింపులు చేశారన్నారు. ఈ సమయంలో విశాఖ వస్తున్న ప్రధానితో ప్లాంటును ప్రైవేటీకరించబోమని ప్రకటన చేయిస్తే రాష్ట్ర ప్రజలు హర్షిస్తారని అన్నారు. లక్షలమంది వ్యక్తిగతంగా యోగా వాకింగ్ చేస్తున్నారని, రాష్ట్రంలో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం పేరుతో యోగా చేయించడం దీనికోసం రూ.70 కోట్లు వృథా చేయడం సరికాదని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపాధి లేదని, నిరుద్యోగం పెరుగుతోందని, ఉన్న ఉద్యోగాలు పీకేస్తున్నారని, తిండి, ఉండటానికి గూడులేని పరిస్థితుల్లో మానసిక ప్రశాంతత ఎక్కడ నుండి వస్తుందని ప్రశ్నించారు. వాటిని కల్పించడంతోపాటు పనిభద్రత ఉంటే ప్రశాంతత ఉంటుందని, ప్రభుత్వం ఆ పని చేయడం లేదన్నారు. యోగా కోసం ఖర్చు చేసే రూ.70 కోట్లను పిల్లల పౌష్టికాహారానికి అందిస్తే మరింత ఉపయుక్తంగా ఉండేదని తెలిపారు. ప్రభుత్వ విధానాల వల్ల వచ్చే శారీరక, మానసిక రుగ్మతలు పోవాలంటే ప్రభుత్వ విధానాలు మారాలి తప్ప యోగవల్ల ఉపయోగం లేదని అన్నారు. అలాగే రెండుకోట్లమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెబుతున్నారని, వాటిల్లో చాలా వరకూ బోగస్‌వేనని అన్నారు. అందులో తన పేరు కూడా చేర్చారని, ప్రభుత్వం నమోదు చేసిన రెండు కోట్లల్లో ఎన్ని బోగస్‌లని ప్రశ్నించారు. గిన్నీస్ రికార్డు కోసం ప్రభుత్వమే అందరికీ రిజిస్ట్రేషన్లు చేసేసిందని తెలిపారు.



మీడియా మీట్‌లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం

## విదేశీ వైద్య గ్రాడ్యుయేట్ల గుర్తింపునకు రెండేళ్లు ఇంటర్న్‌షిప్ చేయాల్సిందే

### ప్రత్యేక సమావేశంలో మండలి ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు

**విజయవాడ,జూన్ 20,ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లు (ఎఫ్‌ఎంజీ) గుర్తింపునకు ఏపీ వైద్య మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో విద్యార్థుల ఇంటర్న్‌షిప్ వ్యవధి అంశం కూడా ఉంది. ఆరోగ్య వర్సిటీలోని ఏపీ వైద్య మండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మండలి ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు ఆ వివరాలు వెల్లడించారు. ఎంబీబీఎస్ కోర్సు ఆఫ్‌లైన్‌లో పూర్తి చేసిన విదేశీ వైద్య విద్యార్థులు భారత్‌లో ఏడాది ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుంది. ఎంబీబీఎస్ చివరి సంవత్సరం ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన వారు మాత్రం రెండేళ్ళ ఇంటర్న్‌షిప్ చేయాల్సిందే. ఎంబీబీఎస్ విద్యలో రెండేళ్ళు విదేశాల్లో చదివి,మరో రెండేళ్ళు ఆన్‌లైన్‌లో భారత్‌లో చదివితే వారు మూడేళ్ళ ఇంటర్న్‌షిప్ చేయాలనే నిబంధన విధించారు. ఇప్పటికే మే 2023,నవంబరు 2023,మే 2024 కౌన్సిలింగ్‌కు హాజరైన విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లకు ఇంటర్న్‌షిప్‌లు జారీ చేశారు.

## తిరుమలలో వేదపారాయణం సమయం రెట్టింపు - భూమన అభూతకల్పనలపై టిటిడి వివరణ

**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వేదపారాయణం గతంకంటే సమయం పెంచడం జరిగిందని, ప్రస్తుతం పూర్తిస్థాయిలో స్థిరీకరించామని టిటిడి పేర్కొంది. శ్రీవారి ఆలయంలో తరతరాలుగా వస్తున్న వేదపారాయణం పఠనానికి ఎలాంటి అడ్డంకులు లేవని తెలిపింది. వేదపారాయణదారులతో టిటిడి అవహేళనగా మాట్లాడటం లనేది అవాస్తవమని పేర్కొంది. టిటిడి మాజీ ఛైర్మన్ ,వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి అభూతకల్పనలతో లేని విషయాలను ,నిర్దిష్టమైన ఆధారాలు లేకుండా ధార్మికసంస్థపై బురదజల్లడం శోచనీమని తెలిపింది. వేదపారాయణానికి తూట్లుపొడిచే ప్రయత్నం జరుగుతోందని చెప్పడం పూర్తిగా అబద్ధమన్నారు. శ్రీవారి ఆలయంలోగానీ, వెలుపలగానీ, నడకమార్గాల్లో, కల్యాణకట్ట, శ్రీవారిసేవ, బయట క్యూలైన్లు.

## ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడంలో మీడియా కీలక పాత్ర కీలకం

### - భారత ఎన్నికల సంఘం ఉప సంచాలకులు పి.పవన్



**విజయవాడ జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో ఎలక్షన్స్ లో కీలక పాత్ర వహిస్తాయని భారత ఎన్నికల సంఘం ఉప సంచాలకులు పి.పవన్ అన్నారు. అటు వంటి ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడంలో మీడియా అత్యంత ప్రాధాన్యతతో కూడిన పాత్ర వహిస్తుందన్నారు. ప్రాంతీయ స్థాయిలో భారత ఎన్నికల సంఘం కమ్యునికేషన్ ప్రభావాన్ని, పరిధిని పెంచడం ద్వారా ఓటర్లను చైతన్య పర్చడంలో ప్రాంతీయ మీడియా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియా ప్రతినిధులతో ముఖాముఖి చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ఎన్నికల సంఘం డిప్యూటీ డైరెక్టర్ పి పవన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠి జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన 23 నూతన కార్యక్రమాలు, ఓటర్లు, రాజకీయ పార్టీలు, ఎన్నికల సిబ్బందికి కల్పిస్తున్న సదుపాయాలు, ప్రక్రియాత్మక సంస్కర్ణలు, చట్టపరమైన చర్యలు, ఇ.సి.ఐ. నూతన ఆవిష్కరణలు మరియు వనరులను వివరించారు.

## నారా భువనేశ్వరికి ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు



**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** తన సతీమణి నారా భువనేశ్వరికి ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. భువనేశ్వరి ప్రేమే తమ కుటుంబానికి బలం, పునాది అని కొనియాడారు. ప్రతి ఒడిదొడుకులలో నా పక్కనే ఉన్నారన్నారు. భువనేశ్వరి తన జీవితానికి వెలుగు అని అన్నారు.భువనేశ్వరి తన జీవిత భాగస్వామిగా ఉన్నందుకు తాను కృతజ్ఞుడనని సీఎం అన్నారు. వ్యాపారం, దాతృత్వం ఇలా అన్నింట్లో ఆమె నాయకత్వం మాకు స్ఫూర్తి అని చంద్రబాబు పేర్కొన్నారు. అమ్మ మా కుటుంబానికి మార్గదర్శి తన తల్లి భువనేశ్వరికి కుమారుడు లోకేశ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నా బలం, మార్గదర్శి మా కుటుంబానికి ఆదర్శం అమ్మేనని లోకేశ్ అన్నారు. అమ్మ ప్రేమ, ధైర్యం తనను అనేక విధాలుగా తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. తల్లి భువనేశ్వరికి ఆనందం, మంచి ఆరోగ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## యోగా భారతీయ వారసత్వ సంపదలో కలికితురాయి

**విజయవాడ జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ వారసత్వ సంపదలో కలికి తురాయి అయిన యోగాను ప్రపంచ దేశాలు అనుక రిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడంతో యోగాకు అంత ర్జాతీయ ఖ్యాతి లభించిం దని, యోగాంధ్ర కార్యక్ర మం ద్వారా ప్రతి ఒక్కరికి యోగాను చేరువ చేయా లనే లక్ష్యంతో కృష్ణా నదిలో యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా ఈవెంట్‌ను నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించడం అభినందనీయమని వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఎలీసా రేనాల్డ్స్ అన్నారు. ఇటీవల కృష్ణా నదిలో నిర్వహించి యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా ఈవెంట్‌లో పడవలపై వేలాదిమంది యోగాసనాలు వేసి ప్రపంచ రికార్డు సాధించిన నేపథ్యంలో శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఫ్రాన్స్‌కు చెందిన ఎలీసా రేనాల్డ్స్ జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశకు వరల్డ్ రికార్డు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎలీసా రేనాల్డ్స్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాలకు అందించిన విశిష్ట వరం యోగా అని అన్నారు. వసుదైక కుటుంబంలా ప్రపంచ దేశాలకు చెందిన వారందరూ సంపూర్ణ ఆరోగ్యం శాంతియుత జీవనాన్ని గడపాలన్న సదుద్దేశంతో ఎంతో చారిత్రాత్మక ప్రాచుర్యం కలిగిన గొప్ప యోగాను ప్రపంచ దేశాల ప్రజలందరూ ఆచరించేలా భారత ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భారతదేశం అనేది శతాబ్దాల నుంచీ ఆధ్యాత్మికత ,విజ్ఞానానికి మార్గదర్శకంగా నిలుస్తూ వస్తోంది.

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యఅరుదైన ఘనత

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా,నందిగామ నియోజక వర్గ ఎంఎల్ఏ,ప్రభుత్వవిప్ తంగిరాల సౌమ్య అరుదైన ఘనత సాధించారు.ఆమె సాధించిన ఘనతకు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల విడుదలైన ఏపీ లాసెట్ ఫలితాల్లో ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. మొత్తం 95 మార్కులు సాధించి 739వ ర్యాంకును స్వంతం చేసుకున్నారు. బిటెక్ గ్రాడ్యుయేట్ అయిన తంగిరాల సౌమ్య తండ్రి తంగిరాల ప్రభాకరరావు న్యాయవాది,పీజీ చేసిన ఆయన తెలుగు,ఆంగ్ల సాహిత్యాల్లో మంచిపట్టున్న వ్యక్తి.2009లో నందిగామ పునర్విభజనతో ఎస్సీ రిజర్వుడ్ కావడంతో ఆయన టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

ఇ-టెండర్ ప్రకటన నం. 21-2025
తేది: 18.06.2025

సీనియర్ డివిజనల్ ఇంజనీర్/సమన్వయం/ గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.
ముగింపు తేదీ & సమయం: 15.07.2025 15.00 గం. వద్ద

క్ర.సం.: 01 టెండర్ నం.: Engg-GTL-Central-1870 పని వివరణ: గుంతకల్ డివిజన్: RU-GTL, GTL-WADI, BAY-GTL, KLU-GTL, NDL-DHNE-PDL-GTL, GY-PDL మరియు NDL-YA సెక్షన్లు: Sr.DEN/ Central/ GTL మరియు DEN/North/GTL పరిధిలో 5 సంవత్సరాల కొరకు (RDSO అనుమతి గల సంస్థ మాత్రమే) ఏజెన్సీచే (ఎలక్ట్రానిక్ టైప్) కర్వ్-226 నం.ల పై ట్రాక్ మౌంటెడ్ ఆటోమేటిక్ గాజ్ ఫేస్ లూబ్రికేటర్స్ యొక్క సరఫరా, స్థాపన, కమిషనింగ్ మరియు నిర్వహణ. (113 నం.లు Sr. DEN/Central సెక్షన్‌లో మరియు 113 నం.లు DEN/North సెక్షన్‌లో) (టూ ప్యాకెట్). ప్రకటిత విలువ: (రూ)లో: 29,56,57,358.4, బయానా (రూ)లో: 16,28,300.00

క్ర.సం.: 02 టెండర్ నం.: Engg-GTL-West-1871 పని వివరణ: గుంతకల్ డివిజన్: KPD-PAK-TPTY, DMM-PAK, DMM-KLU-GY, GDR-RU-TPTY, RU-GY మరియు NDL-YA సెక్షన్లు: Sr.DEN/South/ GTL మరియు DEN/West/GTL పరిధిలో 5 సంవత్సరాల కొరకు (RDSO అనుమతి గల సంస్థ మాత్రమే) ఏజెన్సీచే (ఎలక్ట్రానిక్ టైప్) 242 నం.ల-కర్వ్‌లపై ట్రాక్ మౌంటెడ్ ఆటోమేటిక్ గాజ్ ఫేస్ లూబ్రికేటర్స్ యొక్క సరఫరా, స్థాపన, కమిషనింగ్ మరియు నిర్వహణ. (71 నం.లు Sr. DEN/South సెక్షన్‌లో మరియు 171 నం.లు DEN/West సెక్షన్‌లో) (టూ ప్యాకెట్). ప్రకటిత విలువ: (రూ)లో: 31,65,88,852.8, బయానా (రూ)లో: 17,33,000.00

సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, గుంతకల్

టెండర్ నం. Y/SG/36-2025-26/10 & 11 తేది: 19.06.2025

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లను తేదీ 21.07.2025 యొక్క 11.30 గం. వరకు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 టెండర్ నం.: Y/SG/36/2025-26/10 పని పేరు: హైదరాబాద్ డివిజన్‌లో రెండు సంవత్సరాల కాలానికి HBL తయారీ 48 ఇంటిగ్రేటెడ్ విద్యుత్ సరఫరా (IPS) సిస్టమ్‌ల యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్. సుమారు విలువ: (రూ): 15264000, బయానా (రూ): 226300

క్ర.సం.: 02 టెండర్ నం.: Y/SG/36/2025-26/11 పని పేరు: హైదరాబాద్ డివిజన్‌లో రెండు సంవత్సరాల కాలానికి అమరరాజా తయారీ 22 మేజర్ మరియు 01 మినీ ఇంటిగ్రేటెడ్ విద్యుత్ సరఫరా (IPS) సిస్టమ్‌ల యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్. సుమారు విలువ: (రూ): 5118300, బయానా (రూ): 102400

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్
A0913

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.



SWAYAMBHU SRI VARASIDDI VINAYAKA SWAMI DEVASTHANAM
KANIPAKAM (V), Irala (M), Chittoor District.

R.C.No. Q1/99/2022 | E-procurement TENDER NOTICE | Dated: 20.06.2025

Tenders are invited for the some other Developmental works in the premises of Devasthanam, Kanipakam. E-procurement registered contractors are requested to download the Tender Bid & BOQ from https://tender.apeprocurement.gov.in tenders site. For further details contact ph:08573-281747.

| | |
|---|---|
| 1. Bid Document Download Starting Date | : 25.06.2025 1.00 pm |
| 2. Bid Document Download Ending Date | : 08.07.2025 1.00 pm |
| 3. Last Date & Time for Receipt of Bids | : 08.07.2025 1.30 pm |
| 4. Technical Bid Opening Date | : 08.07.2025 2.00 pm |
| 5. Price Bid Opening Date | : 08.07.2025 5.00 pm |

Executive Officer & Spl.Grade.Depurty Collector

వార్త

ఒక దేశం నిజమైన సంపద, ఆ దేశపు స్త్రీ, పురుషులలోనే ఉంది. వారు అల్పులు, అనారోగ్యవంతులు, అసంతృప్తులు అయితే అది బీద దేశంగానే ఉంటుంది. వారిది బీదజాతి.

-రిచర్డ్ ఆల్డింగ్టన్

# ఎన్నాళ్లీ రక్తపాతం?

యుద్ధోన్మాదం ఎవరిలో తలెత్తినా చేటు తెచ్చేది ముందుగా అమాయకుల ప్రాణాలకే. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో 3లక్షల మంది సైనికులు, 15వేల మంది పౌరులు, భారత్,పాక్ యుద్ధంలో 72మంది, తాజాగా ఇరాన్ ఇజ్రాయెల్ సమరంలో 663 మంది బలైపోయారు. వీళ్లంతా అమాయకులే. ఆయా దేశాల అధినేతల అహంకారానికి కానీ, అభిలాషలకు గానీ ఆకాంక్షలకు గానీ వీరు భాగస్వాములు కాదు. ఏదో పొట్టకూటి కోసం ప్రాణాలకు తెగించి అమరవీరులైనవారూ ఉన్నారు. సామాన్య జనం కూడా ఉన్నారు. ముప్పు మీదకొచ్చాక తప్పించుకోవడం ఎవరి తరమూకాదు. అసువులు బాయడమే చివరకు జరిగేది. భారత్‌ను తన చేతిలో పెట్టుకోవాలని ప్రయత్నించిన ట్రంప్‌కు పెత్తనం దొరకలేదు కనుక ఈ రెండు దేశాలనూ వారి కర్మకు వారినొదిలేశారు. ఎంతో మొనగాడి దేశంగా చెప్పుకున్న అగ్రరాజ్యం అమెరికా అధినేతగా ట్రంప్ దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలకూ పెద్దన్న పాత్ర వహించాల్సి ఉండగా, కొన్ని దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, కొన్ని దేశాలతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడం, కొన్ని దేశాలను మిత్రులుగా భావించి వారితో సన్నిహితంగా ఉండడం చేయాలి. కానీ ట్రంప్ మాత్రం కొన్ని దేశాలపై పూర్తి ఆధిపత్యం కావాలని కోరుకుంటున్నారు. ఇప్పుడు ఇజ్రాయెల్ దేశం పనుపున ఇరాన్ ఇజ్రాయెల్‌ల మధ్య సయోధ్యకు కృషి చేయాల్సి ఉండగా ఇజ్రాయెల్ తరపున నేడో రేపో ఇరాన్‌ను అదరకొట్టనున్నారు. ఇరాన్ గగనతలం పూర్తిగా తమ ఆధీనంలో ఉన్నట్లు ట్రంప్ అత్యుత్సాహంగా ప్రకటన చేసేశారు. దీంతో ఇరాన్ ప్రజల ఆందోళన అంతా ఇంతా కాదు. ముందుగా ఎవరు ఎవరి మీద పైచేయి సాధించినా అమెరికాకు వచ్చే ప్రమాదమేమీ లేదు. ఇజ్రాయెల్ అమెరికాతో అంటకాగినా ఇప్పటికిప్పుడు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య మంటలు రేపేందుకు అమెరికా ప్రయత్నించడం ఏమీబాగోలేదు. ఏకంగా ఇరాన్‌ను లొంగదీసుకునేందుకే అమెరికా నేరుగా యుద్ధరంగంలోకి తరలి వచ్చింది. పశ్చిమాసియాలో అమెరికా తన బలగాలను మోహరిస్తోందంటే ప్రపంచవ్యాప్తంగా కలకలం మొదలైంది. యుద్ధ సన్నాహాలు చేస్తున్న విషయం నిజమేనని అమెరికా రక్షణ మంత్రి పీట్‌హెగ్ సెత్ ధృవీకరించారు కూడా. వ్యూహాత్మక ప్రదేశాలకు అదనంగా ఫైటర్‌జెట్లు, రీఫ్యూయెలింగ్ ట్యాంకర్లు, యుద్ధనౌకలను ఇరాన్‌వైపుకు పంపిస్తోంది. అంటే ఇరాన్ అధ్యక్షుడు ఖోమినీని అంతం చేసే పనికి ట్రంప్ కంకణం కట్టుకున్నారు. కాగా ఇరాన్‌కు ఇంకా కలిసొచ్చేకాలం రాలేదు. ఇరాన్‌కు మిత్రులుగా భావించే ఏ సంస్థా నేరుగా మద్దతు ఇవ్వగలిగిన పరిస్థితిలో లేదు. బలమైన మిత్రదేశాలుగా పేర్కొనబడే రష్యా, చైనా, ఉత్తర కొరియా వంటి దేశాలు ఇరాన్‌పై తమ వైఖరి వెల్లడించడానికి సమయం తీసుకుంటున్నారు. ఇరాన్ నుంచి భారీగా చమురును స్వీకరించే చైనా ఎందుకో మౌనంగా ఉంది. ఆర్థిక సహాయం ఇస్తుందేమో తప్ప ఆయుధ సంపత్తిని సమకూర్చలేకపోయింది. రేపోమాపో ఇరాన్ నుంచి చమురు సరఫరా జరిగే తావులు, బావులను మూసేస్తే అప్పుడు ప్రపంచ దేశాలే తలకిందులయ్యే పరిస్థితి ఏర్పడనుంది. ఇరాన్ ఇతర దేశాలకిస్తున్న చమురు రవాణా ఆగిపోతే అన్ని దేశాల్లోనూ చమురు ధరలు పెరిగిపోతాయన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. 33 కిలో మీటర్ల వెడల్పు ఉండే 'హర్మూజ్ జలసంధి చమురు రవాణాకు అత్యంత కీలకం. దానిని మూసివేస్తే ప్రపంచానికి సరఫరా అయ్యే చమురులో దాదాపు 25 శాతం హర్మూజ్ జలసంధి ద్వారానే ఇతర దేశాలకు వెళ్తుందని అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ వెల్లడిస్తోంది. ఈ జలసంధి దాదాపు అన్ని చమురు రవాణా చేసే దేశాల నుంచి చమురు అవసరమైన దేశాలకు సంధి మార్గం. దీన్నే మూసేస్తే 'చమురు గతి ఇంతే'లే! అని ఆందోళన పడాల్సిందే. ఈ హర్మూజ్ జలసంధిని మూసివేయడానికి ఇరాన్ పార్లమెంటు ఆమోదం ఉంది. ఏ క్షణంలోనైనా ఇరాన్ కఠిన నిర్ణయం తీసుకుంటే..చమురు రాక, వచ్చేదారి లేక భారత్‌తోసహా అనేక దేశాలు ఇక్కట్ల బారినపడతాయి. భారత్, పాక్‌ల మధ్యకాల్పుల విరమణ తానే చేసానంటూ డంబాలు పలికినట్రంప్ ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య సయోధ్య ఎందుకు చేయలేకపోతున్నారు. అహంకారమా? యుద్ధోన్మాదమా? ఆయుధ వ్యాపారం కోసమా? అన్నది ఇప్పుడు లోకవ్యాప్తంగా చర్చనడుస్తోంది. ఇదే సందర్భంలో ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య జరుగుతున్నదాడుల్లో వేలాది మంది సమాన్యుల ప్రాణాలు కోల్పోవడం ఎందరినో బాధిస్తోంది. అణుదాడికి ముందుకు ఊరకకుండా అమెరికాయే అన్ని దేశాలనూ తమాయించుకునేలా వ్యవహరిస్తోందని అందరూ అనుకుంటారు. సుద్దులు చెప్పే అమెరికాయే ఇరాన్‌పై యుద్ధసన్నాహాలు చేసుకోవడం దేశాలు విస్మయం చెందుతున్నాయి. ఇరాన్ ప్రజలెవరికీ తాము ఇతర దేశాలతో యుద్ధం చేయడం కానీ ఇతర దేశాలు తమపై దాడులు చేయడాన్ని స్వాగతించడం లేదు. అయినా జరుగరానిదేదో జరిగిపోతోంది. యుద్ధ భూమిలోకి అమెరికా దిగితే తామే మీ చేతులు ముడుచుకొని కూర్చోబోమని ఇరాన్ శ్రేయోభిలాషిగా రష్యా అధ్యకుడు పుతిన్ హెచ్చరించారు. ఇరాన్‌లో అణురియాక్టర్‌ను ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. యురేనియం ఉతనపతినత కూడదనే అరాక్‌రియాక్టర్‌ను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌లోని దవాఖానాలను,నివాస భవనాలపై ఇరాన్ దాడులు చేయడం, యుద్ధ నేరమని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఇలా యుద్ధలక్ష్యాలేమిటో నిర్దిష్టంగా లేకుండానే జరుగుతున్న దాడులను ఏ సభ్య దేశమూ హర్షించలేకపోతోంది.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ అభివృద్ధి చెందలేడు.



డబ్ల్యు.ఎమర్సన్

# అడవులతోపాటు కనుమరుగవుతున్న వన్యప్రాణులు!

**ఇటు పోలీసులు, అటు స్మగ్లర్లు వారి వెనుక ఉన్న కొందరు రాజకీయ నాయకులు పదఘట్టనలతో నలమల శేషాచలం అడవులు అతలాకుతలం అవడం తరచుగా జరుగుతున్నది. దీంతో వన్యప్రాణులు తలదాచుకునేందుకు ఆ ప్రాంతాల్లో స్థావరాలు లేకుండాపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరుగుతున్న పోరుతో ఈ వన్యప్రాణులకు అడవుల్లో నివసించే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి.దేశంలోని ఇంకొన్ని ప్రాంతాల్లో వేట నిరాటకంగా జరుగుతున్నది. ఒకప్పుడు ఆహారం కోసం, ఆ తర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా రూపాంతరం చెందింది.**

దామెర్ల సాయిబాబ

అటవీ రక్షణకు వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నాం, అడవులను ధ్వంసం చేసేవారిపై ఉక్కుపాదం మోపి అణచివేస్తామని అటు కేంద్ర పాలకులు, ఇటు రాష్ట్రాలపాలకులు ఎన్ని హెచ్చరికలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది.యేటా దేశవ్యాప్తంగా వందలాది ఎకరాల అడవులు కనుమరుగైపోతున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. కొందరు అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలున్నా ప్రయోజనం లేకుండాపోతున్నది. అరణ్యాలను స్మగ్లర్లు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యాలకు పరిమితి కావడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. తాజాగా గత నెలలో ఒక పెద్దపులి స్మగ్లర్ల ఉచ్చులోపడి ప్రాణాలు వదిలింది. ఇలా పులి స్మగ్లర్ల కాటుకు బలికావడం ఇది మొదటిసారి కాదు చివరిదీ కూడా కాదు. అడవుల్లో ఆహారందొరకక జనవాసాల్లోకి చొచ్చుకు వస్తున్నాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన నల్లమల, దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. దీంతో ఈ అటవీ సంపదతతోపాటు వాటిఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న వన్యప్రాణులు వేటగాళ్ల నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇటీవల పులులు, ఎలుగుబంట్లు, అడవిపందులు, కొండముచ్చులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకువచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి.శ్రీకాకుళం, విజయనగరం, తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాయలసీమలోని చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు చొచ్చుకువస్తున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగుచేసుకుంటున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేయడంతో కరెంటు తీగలుపెట్టో, లేక పురుగు మందులతోనో వాటిని హతమార్చే ప్రయత్నాలు పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నిత్యంవేట కొనసాగుతున్నది. ఇకఅరుదైన ఎర్రచందనం వృక్షసంపదను విదేశాలకు తరలించి సొమ్ము చేసుకునేందుకు కడప, చిత్తూరు, నెల్లూరు,తదితర జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతేలేకుండాపోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలను లెక్కచేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. అత్యంత విలువైన ఈ అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లో, వెలిగొండలు, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. ప్రపంచంలో ఇంకెక్కడ ఈ అరుదైన వృక్షాలు పెరగడం లేదు.పెరిగినా ఆశించిన స్థాయిలో నాణ్యత ఉండడంలేదు. అందుకు కారణం ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్షశాస్త్రజ్ఞులు కొనుగొనలేకపోయారు. గతంలో ఒకసారి బ్రిటిష్ పాలకులు ఇంగ్లాండుకు తీసుకువెళ్లి అక్కడ పెంచే ప్రయత్నాలు కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. మరెక్కడా దొరక్కపోవడం, ఆంధ్రప్రదేశ్ నుంచి వీటిని తరలించుకుపోవడం పెరగడంతో ఈ అరుదైన వృక్షసందను కాపాడేందుకు 1973లో (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పీసీఎస్)లోకి చేర్చారు. దాంతో ఎర్రచందనం ఎగుమతులపై నిషేధం అమలులోకివచ్చింది.అయినా ఆనాటి నుంచి ఏదో ఒకరూపంలో విదేశాలకు ఎగుమతి అవుతూనే ఉంది. సముద్రమార్గాల ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్తవ్యూహాలు అనుసరిస్తూనేఉన్నారు. రోడ్డుమార్గం ద్వారా కూడా ఈ అక్రమరవాణా సాగిస్తున్నారు. ఢిల్లీ, చండీఘడ్ గోదాముల్లో దాచిన సరుకును సమయం చూసి నేపాల్‌కు తరలించి అక్కడ నుంచి చైనాకు

## ఒక్క మాట

చేరవేస్తున్నారు. మిజోరం, మణిపూర్ రాష్ట్రాలు అక్రమ రవాణాకు అడ్డాగా మారిపోయాయి. మొన్న ఆ మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీఎత్తున పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రతను కట్టుదిట్టం చేసింది. పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మందికిపైగా కూలీలు చనిపోయారు. ఈ కూలీల వెనుక ఉన్న పాత్రధారుల కోసం కూడా పోలీసులు గాలింపులు అప్పట్లో చేపట్టినా అంతగా ఫలితం లేకుండాపోయింది. ఇటు పోలీసులు, అటు స్మగ్లర్లు వారి వెనుక ఉన్న కొందరు రాజకీయ నాయకులు పదఘట్టనలతో నల్లమల శేషాచలం అడవులు అతలాకుతలం అవడం తరచుగా జరుగుతున్నది. దీంతో వన్యప్రాణులు తలదాచుకునేందుకు ఆ ప్రాంతాల్లో స్థావరాలు లేకుండాపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరుగుతున్న పోరుతో ఈ వన్యప్రాణులకు అడవుల్లో నివసించే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి.దేశంలోని ఇంకొన్ని ప్రాంతాల్లో వేట నిరాటంకంగా జరుగుతున్నది. ఒకప్పుడు ఆహారం కోసం, ఆ తర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా రూపాంతరం చెందింది. ఆదిమానవుని జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతున్నది. కేవలం తమ ఆకలిని తీర్చుకోవడానికి ఆనాటి ఆది మానవుడు వేటాడేవారని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానో, తమప్రతిష్ట కోసం కొనసాగించారు. పులులనువేటాడి చంపితే ఎంతో గౌరవప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులతో నాటు పద్ధతులతో పులిని వేటాడటం సామాన్యమైన విషయం కాదు. ఎంతో రిస్క్ ఉంటుంది. ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు.పులి అడుగుల గుర్తులను బట్టి మంచినీటి స్థావరాల వద్ద కొద్దిరోజులు మాటు వేసి మట్టుపెట్టేవారు. 1526 నుంచి 1857వరకు వేట జోరుగా సాగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి బ్రిటిష్ వారితోపాటు తుపాకులు రావడంతో వేట మరింత సులభతరం అయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. కొందరు సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దాలు, పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్నిపులులు వేటాడింది సగర్వంగా ప్రకటించుకునేవారు. వాటి తలలను వాకిలిముందు పెట్టుకునేవారు. చర్మాలతో సోఫాసెట్ చేయించేవారు. తాము సాగించిన వేటలో మృతిచెందిన పులల దేహాలతో ఫొటోలు తీయించుకొని ప్రదర్శించుకునేవారు. ఇప్పటికీ కొందరు ఇళ్లల్లో ఫొటోలు దర్శనమిస్తాయి. దీనికితోడు గోర్లు, చర్మం తదితర పులి అవయవాలకు డిమాండ్ పెరిగి అమ్మకాలు ఆరంభమయ్యాయి. దీంతో విచ్చలవిడిగా వేట కొనసాగింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో నలభైవేలు ఉన్న పులుల సంఖ్య1972 ప్రాంతానికి మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతి ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులోభాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం వద్ద ఒకప్రాజెక్టు ప్రారంభమైంది. ఒకపక్క పులుల పెంపుదలకు కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నా మరొకపక్క వాటి వధ కూడా అంతకురెట్టింపు స్థాయిలో జరుగుతున్నదేమోననిపిస్తున్నది. మొన్న ఆసిఫాబాద్ జిల్లాలో తిరుగుతున్న కె-8అనే ఆడపులి పెంచికల్‌పేట మండలం ఆగర్‌గూడ గ్రామం సమీపంలోని పాత చిచ్చాల అటవీ ప్రాంతంలో స్మగ్లర్లు అమర్చిన విద్యుత్ తీగలకు మృత్యువాతపడింది. దాన్ని స్మగ్లర్లు రెండువందల మీటర్లవరకు మోసుకువెళ్లి చర్మం, గోళ్ల తదితర విలువైన శరీర బాగాలను తీసుకొని మిగిలిన వాటిని భూమిలో పాతిపెట్టిన విషయం అటవీ అధికారులకు సమాచారం అందడంతో గతనెల పదహారున ఆ ప్రాంతానికి వెళ్లి పులిని పాతిపెట్టిన స్థలాన్ని గుర్తించి,శరీరభాగాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత వారంలో మరొక చిరుతపులి కర్నూలు జిల్లాలో పొలంలో పడిపోయి ఉంది. అనారోగ్యంతో లేవలేని స్థితిలో ఉన్న విషయం అటవీశాఖ అధికారులకు తెలియడంతో దాన్ని తరలించి చికిత్స అందిస్తున్నారు. దానిపై కూడా విషప్రయోగం జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కపక్క అడవులు తగ్గిపోతున్నాయి. మరొకపక్క విజృంభించిన విషప్రయోగాలతోనో, విద్యుత్ కంచెలతోనో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా అన్నిస్థాయిలో ప్రయత్నాలు జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి. ●

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో శుభ్రతకు పెద్ద పీట వేయాలి!


బి.మధుపాళి

మన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను,మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ అసుపత్రిలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు, విషసర్పాలకు నిలయాలుగా మారుతూ రోగులకు ఆ వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం. ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స శక్తికి మించిన పని కావడంతో బీద, బిక్కి, నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆసుపత్రులకు నిత్యం ఎంతో దూర ప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ వుంటారు. మరీ వారికి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు,వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న దిగువ స్థాయి ఆరోగ్య సిబ్బంది వంటివారు తమ వృత్తికి తగిన న్యాయం చేస్తూ రోగుల వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకునే గురుతర బాధ్యత ముమ్మాటికీ వారి భుజస్కందాలపై వుంది. ఇందులో భాగంగా అక్కడి బాత్రూంలలో గాని, వార్డులలో గాని ఎక్కడైనా పెద్దపెద్ద రంధ్రాలు వుంటే తక్షణమే వాటినిపూడ్చి మరమ్మత్తులపై దృష్టి పెట్టాలి. అప్పుడే అక్కడి వార్డులలో పాములు, ఎలుకలు,దోమలు వంటివి చొరబడకుండా రోగులు తగిన రక్షణలో ఉండగలుగుతారు. ఏదిఏమైనా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు అనేవి సామాన్యులకు, నిరుపేదలకు ఓ దేవాలయాల వంటివి కాబట్టి అక్కడికి విచ్చేసే రోగుల పట్ల భగవంతుడు భక్తులకు అనుగ్రహమిచ్చినట్లు, అక్కడి డాక్టర్లు, మిగతా ఆరోగ్య సిబ్బంది వారిపట్ల ఎంతో ప్రేమానురాగాలతో, అప్యాయతతో నడుచుకొని, వారు చేరిన వార్డులలో ఎలాంటి అపరిశుభ్రత వాతావరణం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఏమైనా ఆరోగ్యమే మహాభాగ్యం అంటారే అలా ఆనారోగ్యంపాలైన తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలకు వచ్చే నిరుపేద రోగుల పట్ల కాస్త కనికరం చూపి అక్కడి పరిసరాలలో దుమ్ము,ధూళి పేరుకుపోకుండా, విష పురుగులు,తేళ్లు వంటివి సంచరించకుండా అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సిన తక్షణ కర్తవ్యం, బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై ఎంతైనా వుంది. నిరుపేద రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులు అనేవి తమ ప్రాణాలు నిలబెట్టే ఒక రక్షణ కవచంలా ఉండాలి కాని, భయభ్రాంతులు కలిగించేలా చెత్త, చెదారంతో, అపరిశుభ్రతకు కేర్ ఆఫ్అడ్రస్‌గా ఎలాంటి పరిస్థితుల్లో మారకూడదు.ఇలా అపరిశుభ్రతకు నిలయాలుగా దురదృష్టవశాత్తు మన ప్రభుత్వ ఆసుపత్రులు మారితే పేద, నిరుపేద రోగులకు వచ్చిన జబ్బు మాట దేవుడెరుగు లేని కొత్త జబ్బులు కొని తెచ్చుకున్న వారవుతారు. కాబట్టి ప్రభుత్వ దవఖానకు వచ్చేరోగులకు మెరుగైన వైద్యం చేసి వారి జబ్బు నయం అయ్యేలా చూడాలి. కానీ వారికి సకాలంలో వైద్యం అందించకుండా వారికి వచ్చినజబ్బు మరింత ముదిరిపోయేలా,వారిని మరింతగా శిక్షించేలా బాధపెట్టేలా వైద్యం ఉండకూడదు. ●

# విశ్వంతో అనుసంధానించే సంపూర్ణ జీవన విధానం యోగా

డి.జయరాం

వేల ఏళ్ల క్రితం మన పుణ్యభూమిలో ఒక లోతైన తత్వంగా, ఆధ్యాత్మిక సాధనగా అంకురించిన యోగా, నేడు ప్రపంచ నలుమూలలకూ విస్తరించి, విభిన్న సంస్కృతుల ప్రజలకు శాంతిని, శక్తిని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తోంది. గంగానది పురాతన ఒడుల నుండి పశ్చిమ దేశాల ఆధునిక నగరాల దాకా సాగిన ఈ యోగా ప్రస్థానం, మన కాలాతీత జ్ఞానానికి, నిబద్ధతతో కూడిన కృషికి, మన అమూల్యమైన వారసత్వాన్ని మానవాళితో పంచుకోవాలనే భారతదేశ అకుంఠిత దీక్షకు ఓ సజీవ నిదర్శనం. ఈ సంవత్సరం, 'ఒకటే భూమి ఒకటే ఆరోగ్యం కోసం యోగా' అనే నినాదం ప్రధానంగా నిలుస్తోంది. 2025 ఇతివృత్తం శారీరక, మానసిక శ్రేయస్సుతో పాటు పర్యావరణ పరిరక్షణలో యోగా పాత్రను ప్రముఖంగా చాటుతుంది. జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించినప్పటి నుండి సాధించిన విజయాలకు ఇది ప్రతీక. ముఖ్యంగా, 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవ ఇతివృత్తాన్ని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా ప్రకటించడం విశేషం. యోగా ద్వారా ప్రపంచాన్ని ఆరోగ్య పథంలో నడిపించాలనే ఆయన దార్శనికతకు ఇది ప్రబల నిదర్శనం, పర్యావరణ స్పృహ, మానవ ఆరోగ్యం మధ్య సామరస్యాన్ని నొక్కి చెబుతుంది. యోగా అంటే కేవలం రకరకాల భంగిమలు వేయడమే అనుకుంటే పొరపాటు! ఇది ఒక సంపూర్ణ తత్వశాస్త్రం, ఒక ఉన్నత విజ్ఞాన శాస్త్రం, అన్నిటికీ మించి ఒక జీవన కళ. సంస్కృత ధాతువు 'యుజ్' నుండి ఉద్భవించిన 'యోగా' అంటే చేరడం, కలపడం, లేదా ఏకం కావడం. ఇది మనసుశరీరం, ఆలోచన ఆచరణ, మనిషిప్రకృతి మధ్య ఏకత్వాన్ని సూచిస్తుంది. వ్యాధుల నివారణకు, సంపూర్ణ ఆరోగ్యానికి, జీవనశైలి సమస్యల పరిష్కారానికి యోగా ఒక గొప్ప మార్గమని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ఆధునిక విజ్ఞానం కూడా ఈ సత్యాన్ని నిరూపిస్తోంది! మనలోని చైతన్యాన్ని విశ్వ చైతన్యంతో అనుసంధానించడమే దీని అంతిమ లక్ష్యం. ఐదు వేల ఏళ్ల నాటి సింధు లోయ నాగరికతలో సైతం యోగా ఆనవాళ్లున్నాయి. ఋగ్వేదం, ఉపనిషత్తులు యోగా గురించి ప్రస్తావించగా, క్రీ.శ. 400 ప్రాంతంలో మహర్షి పతంజలి తన యోగా సూత్రాలలో అష్టాంగ యోగాను క్రమబద్ధీకరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఒక కీలకమైన ప్రజా ఆరోగ్య ఉద్యమంగా మారింది. భారతదేశ ప్రజా ఆరోగ్య విధానాలలో దీని ప్రాముఖ్యత మరింత పెరిగింది. యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఇటీవలికాలంలో జరిగిన ఒక అద్భుతమైన ఘట్టం. దీనికి ప్రధానంగా ప్రధా ని నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వమే కారణం. 2014 లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, ఆయన యోగాకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని సంకల్పించారు. 2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆయన చేసిన తొలి ప్రసంగం చారిత్రాత్మకం. 'యోగా భారతదేశ సనాతన సంప్రదాయపు అమూల్యమైన బహు



మతి... వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో యోగా మనకు సహాయపడుతుంది. కాబట్టి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించడానికి కృషి చేద్దాం' అన్న ఆయన పిలుపు విశ్వవ్యాప్తంగా ప్రతిధ్వనించింది. కేవలం రెండున్నర నెలల వ్యవధిలోనే, 2014 డిసెంబర్ 11న, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21ని అంత ర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించే తీర్మానాన్నిరికార్డు స్థాయిలో 177 సభ్య దేశాల మద్దతుతో ఆమోదించింది. ఐక్యరాజ్యసమితి చరిత్రలో ఇంతటి ఏకాభిప్రాయం అరుదు. ఇది యోగా సామర్థ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తించడాన్ని, భారతదేశానికి గొప్ప దౌత్యవిజయాన్ని చాటిచెప్పింది.ప్రధాని మోడీ కేవలం దినోత్సవ ప్రకటనతో ఆగకుండా, యోగాను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఒక బహుముఖ, వ్యూహాత్మక విధానాన్ని అనుసరించారు.యోగాను భారతదేశసాంస్కృతిక వారసత్వంలో భాగంచేసి, దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంచే సాఫ్ట్‌పవర్ డిప్లొమసీ సాధనంగా ఉపయోగించారు. మోడీ స్వయంగా యోగాసాధన చేస్తూ, బహిరంగంగా ప్రచారం చేయడం ద్వారా లక్షలాది మందికి ఆదర్శంగా నిలిచారు. అలాగే, 2014లో ఆయుష్ మంత్రిత్వ శాఖను స్థాపించడం ద్వారా యోగా ప్రోత్సాహానికి అధికారికమద్దతు లభించింది. ప్రపంచ రికార్డుల విషయానికి వస్తే, 2015లో ఢిల్లీలో 39,000 మందితో, 2023లో న్యూయార్క్‌లో 135కు పైగా దేశాల ప్రతినిధులతో యోగా చేసి గిన్నిస్ రికార్డులు నెలకొల్పారు. ఇవి యోగా ఐక్యతాశక్తిని చాటాయి. యోగా కేవలం భారతదేశ అజెండా కాదని,మానవాళి శ్రేయస్సు కోసమని ఆయన నొక్కి చెప్పారు, తద్వారా ప్రపంచ భాగస్వామ్యాన్ని పెంపొందించారు. యోగాకు పెరుగుతున్న ప్రాచుర్యానికి దాని అపారమైన ప్రయోజనాలే కారణం. శారీరకంగా, యోగా వశ్యత, బలం,సమతుల్యత,భంగిమను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది, రోగ నిరోధక శక్తిని బలపరుస్తుంది, బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. దీర్ఘకాలిక నొప్పులు, శ్వాసకోశ, జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని అనేకమంది చెబుతారు.మానసికంగా, భావోద్వేగపరంగా యోగా లోతైన ప్రభావం చూపుతుందని శాస్త్రీయంగానూ నిరూపితమవుతోంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు, యాప్‌లు, యోగా స్టూడియోల విస్తరణ ద్వారా అందుబాటు పెరగడం, ప్రముఖులమద్దతు, సోషల్ మీడియా ప్రభావం యోగా ప్రజాదరణకు దోహదపడ్డాయి. దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రదేశాల్లో 'యోగా సంగం'పేరిట సామూహిక యోగా ప్రదర్శనలు జరగనున్నాయి. విశాఖపట్నం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాన వేదికగా నిలవనుంది. ఇక్కడ ప్రధాని మోడీ పాల్గొననున్నారు, సుమారు 2.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "యోగాంధ్ర 2025" పేరుతో నెలరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగా ఉత్సవాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇందులో రెండు కోట్ల మందిని భాగస్వామ్యం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. యోగా ప్రోత్సాహానికి కృషి చేసిన వారికి "పీఎం యోగా అవార్డులు 2025" కింద ట్రోఫీ, సర్టిఫికెట్, రూ. 25 లక్షల బహుమతి లభిస్తాయి.ఇతర కార్యక్రమాలలో యోగ బంధన్ (10 దేశాలతో ప్రపంచ భాగస్వామ్యం), యోగ పార్కులు (1,000 యోగా పార్కుల అభివృద్ధి), యోగ సమావేశాలు (దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం), యోగ ప్రభవ (ప్రజా ఆరోగ్య ప్రభావం అంచనా), యోగ కనెక్ట్ (వర్చువల్ గ్లోబల్ సమ్మిట్), హరిత్ యోగ (చెట్ల పెంపకం), యోగ అన్‌ప్లగ్డ్ (యువత కోసం), యోగ మహా కుంభ్ (వారం రోజుల ఉత్సవాలు), సమ్యోగం (ఆధునిక ఆరోగ్య సంరక్షణతో అనుసంధానం) వంటివి ఉన్నాయి. ●

## ప్రజావాక్కు



### తూకాలలో మోసాలు ఆగేదెలా

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్,చేపల మార్కెట్, చికెన్,మటన్ విక్రయించే షాపులలో తూకంల లో భారీమోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారుపెట్టెతూకం బాట్లు కిలో వుండడంలేదు. ఎలక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసంచేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడి వారిమీద చర్యలు తీసుకోవడం లేదు.పండ్ల మార్కెట్‌లో కూడా మోసాలు జరుగుతున్నాయి. ఇకనయినా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘా వేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

### శిక్షణ ఇప్పించాలి

తెలంగాణా ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్ అంగరంగ వైభవంగా జరిగిందన్నమాట నిజం. కాని గద్దర్ సామాజిక విలువలు అయన బడుగువర్గాల గురించి చేసిన సేవలు, ఆయన జీవిత లక్ష్యాలను ప్రతిబింబించే అంశాలను టచ్ చేస్తూ వచ్చిన సినిమాలు గాని, రాష్ట్ర పోరాటల అంశంగాఉన్నటువంటి వాతావరణం కనిపించడం లేదని చాలా మంది పెద్దలు బాహాటంగానే చెపుతున్నారు. అగ్రనటులనే చెప్పబడే వారి ప్రవర్తన సందేహ స్థితిలో నెట్టవేయబడింది. ముందు ఏ పి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విలువలు, ప్రవర్తనలు, క్రమశిక్షణలకు నియమించిన చాగంటి కోటేశ్వరరావు దగ్గర మన నటులకు శిక్షణ ఇప్పిస్తే బావుంటుంది ప్రజలకు కాదు. లక్షల మంది ఊరికే ఎగబడి జేబులు ఖాళీ చేసుకునే ప్రేక్షకులూ కళ్లు తెరచి చూస్తే కొంచెమైనా మారుతారేమో.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### క్రొయేషియాకు సహకారం

క్రొయేషియాకు ఇటీవల మోడీ పర్యటించడంతో రెండు దేశాల మధ్యసహకారం మొదలైయ్యింది. మోదీని అక్కడి భారతీయులు భారత సంస్కృతి,సంప్రదాయాలతో స్వాగతం పలికారు. క్రొయేషియాకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తాం అనగానే క్రొయేషియా ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

-కనుమ ఎల్లారెడ్డి, హైదరాబాద్

### లంచగొండుల్లో మార్పు రావడం లేదు?

ఈమధ్యన రోజూ ఏ వార్తా దినపత్రికలు తిరగవేసినా పత్రికల్లో లంచం తీసుకుంటూ ఉభయ రాష్ట్రాల్లో ఏ.సీ.బీకి చిక్కిన ప్రభుత్వ ఉద్యోగి అంటూ వార్తలు వస్తున్నాయి. రోజూ పత్రికల్లో ఇటువంటి వార్తలు కామన్ అయిపోయాయి. అయితే రోజూ ఉభయ రాష్ట్రాల్లో ఏ.సీ.బీ అధికారులు దాడులు చేస్తున్నా ప్రభుత్వ అధికారుల్లో ఎందుకు మార్పురావడం లేదు. కారణం వారిలో భయంలేకపోవడం. రోజులు మారుతున్నకొద్దీ చట్టాలు మారాలి. తప్పు చేస్తే వెంటనే శిక్ష పడాల్సిందే. ఇలా ఏ.సీ.బీకి చిక్కిన ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగి అయినా వెంటనే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి వారికి పెన్షన్ సదుపాయం కూడా రద్దు చేయాలి.అప్పుడే మిగతాప్రభుత్వ ఉద్యోగులకు ఇంకోసారి లంచం అడగాలంటే భయపడతారు. కావున ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయం సీరియస్‌గా తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### యుద్ధాలు శాంతిస్థాపనకు అవరోధాలు

ఎవరి మధ్యవర్తిత్వం వల్ల ఆపరేషన్ సిందూర్‌ను ఆపలేదని కేవలం యుద్ధం చేయలేక పాకిస్తాన్ ప్రాధేయ పడితేనే కాల్పులను విరమించామని ప్రధాని మోడీ మరల ట్రంప్‌కు ఫోను చేసి చెప్పినప్పటికి ఆ మరుక్షణమే తనచొరవవల్లే యుద్ధం ఆగిందని ప్రగల్భాలు పలకడం మానలేదు. ఎవరి వల్ల ఎక్కడ దాడులు సంభవిస్తాయనే భయంతో సన్నద్ధంగా ఉండాలని అన్ని దేశాలు అణ్వాయుధాలను తయారు చేసుకుంటున్నాయి. ఈయుద్ధాలు శాంతి స్థాపనకు తీవ్ర అవరోధాలు. దేశాభివృద్ధి మానవ మనుగడకే పాటుపడాలి కాని స్వార్థచింతనతో వినాశనానికి దారి తీయకూడదు. దేశాభివృద్ధి మానవ మనుగడకే పాటుపడాలి కాని స్వార్థ చింతనతో వినాశనానికి దారితీయకూడదు. గత చరిత్రంతా యుద్ధాలమయం. ఏజాతి చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం నరజాతి సమస్తం పరపీడన పరాయణం అని మహాకవి శ్రీశ్రీ దశాబ్దాల క్రితమే అన్నాడు.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### నిరుద్యోగులకే అవకాశం ఇవ్వాలి

డిఇడి., బిఇడి.,ఎంఇడి కళాశాలలో ఖాళీగా ఉన్న బోధన పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్లలో ఇదివరకే ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి పెన్షన్ తీసుకునే వారిని నియమించకుండా వారిని అనర్హులుగా ప్రకటించి, ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్న యువతకు ఆ పోస్టులను ఇవ్వాలి.


-మేడి. నరేష్ కుమార్,హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



# దాడులు ఆపాలని భారత్‌ను మేమే అడిగాం

## పాకిస్థాన్ ఉపప్రధాని ఇషాక్‌ధర్ ఒప్పుకోలు

**ఇస్లామాబాద్, జూన్ 20:** పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ పాకిస్థాన్‌లోని అనేక ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణి దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. తర్వాత ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందాన్ని తానే కుదిర్చానని చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రధాని మోడీ ఇచ్చిన స్పష్టతతో మాట మార్చుకున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి తాజాగా పాక్ ఉప ప్రధాని ఇషాక్ ధర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో తమపై దాడులు ఆపాలని భారత్‌ను కోరింది వాస్తవమేనని అంగీకరించారు. ఆ సమయంలో భారత్ తమ ముఖ్య వైమానిక స్థావరాలైన నూర్ ఖాన్, షోర్కోట్‌లపై దాడి చేసిందని ఇషాక్‌దార్ వెల్లడించారు. ఈ దాడుల వల్ల తమ దేశానికి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉండటంతో ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని అమెరికాను కోరినట్లు తెలిపారు. సౌదీ యువరాజు ఫైజల్ ఫోన్‌కాల్ ద్వారా భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో సంప్రదింపులు చేశామని వివరణ ఇచ్చారు. 'ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ మే 7న పాక్‌లోని పలు స్థావరాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణి దాడులు చేసింది. తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన దాడుల్లో భారత సైన్యం నూర్‌ఖాన్ వైమానిక స్థావరం, షోర్కోట్ వైమానిక స్థావరంపై దాడి చేసినట్లు గుర్తించాము. సౌదీ యువరాజు ఫైసల్ నాకు ఫోన్ చేశాడు. కాల్పుల విరమణ గురించి భారత్‌తో మాట్లాడాలా అని ఫైసల్ అడగగా.. సహాయం చేయమని ఆయనను కోరాను. మరోవైపు ఈ విషయంపై అమెరికాతోనూ చర్చలు జరిపాము. తర్వాత ఫైసల్ మళ్లీ కాల్ చేసి తాను భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడానని భారత్ కూడా కాల్పుల విరమణకు సానుకూలంగా ఉందని ఆయన తెలిపారు' అని ఇషాక్ దార్ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాదాపు 12 సైనిక స్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. భారత క్షిపణులు పాక్ ఆయుధగారాలు, ఎఫ్-16, జెఎఫ్-17 వంటి విమానాలు దాచిన సర్గోదా, భోలారీ ఎయిర్‌పోర్టులతోపాటు పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్‌ఖాన్, షోర్‌కోట్ ఎయిర్ బేస్‌లను కూడా ధ్వంసం చేశాయి. రావల్పిండిలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ సమీపంలో ఇండియన్ ఆర్మీ ప్రిసిషన్ స్ట్రయిక్స్ చేసింది. దానికి అతిచేరువలో పాక్ న్యూక్లియర్ కమాండ్ కంట్రోలు ఉంది. అణ్వాయుధాలను నియంత్రించడం, నిల్వ చేయడంలో దీనిపాత్ర అత్యంత కీలకం. భారత్ దాడుల తీవ్రతకు వణికిపోయిన పాక్ చివరకు కాళ్ల బేరానికి వచ్చింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయాలనే లక్ష్యం నెరవేరడంతో కాల్పుల విరమణకు భారత్ సైతం అంగీకరించింది.



# ఆంగ్లం నేర్చుకోవడం సిగ్గుచేటు కాదు..

## అమిత్ షాకు కౌంటర్ ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ!

**న్యూఢిల్లీ, జూన్ 20:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్‌షా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేదన్నారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఆంగ్లభాష నేర్చుకోవడం సిగ్గచేటు కాదని, విద్యార్థుల సాధికారతకు అది చిహ్నామన్నారు. ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థికి ఆంగ్లభాష అవసరం ఎంతో ఉందని మాతృభాషతో పాటు ఆంగ్లం తప్పకుండా నేర్పాలని సూచించారు. ఆ భాష విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, ఉపాధిని కల్పిస్తుందని తెలిపారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని సమానత్వాన్ని సాధించడం ఇష్టంలేదని రాహుల్‌గాంధీ విమర్శించారు. అందుకే వారిని విద్యకు దూరం చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికి మాతృభాష ఎంత ముఖ్యమో ఆంగ్లభాష కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని మనం గౌరవించాలన్నారు. అదే సమయంలో ప్రపంచంతో పోటీ పడడానికి వీలుగా ఆంగ్ల విద్యను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇటీవల ఓ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని అన్నారు. మనదేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని పేర్కొన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు.

# ఫలితాలకు 45 రోజుల తర్వాత వీడియో రికార్డులు తొలగించాలి

## కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం

**న్యూఢిల్లీ, జూన్20:** ఎన్నికల సరళికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేసి తప్పుడు కథనాలు సృష్టించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో కేంద్రం ఎన్నికల సంఘం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ఆ ప్రక్రియకు సంబంధించిన సిసిటివి కెమెరా రికార్డింగ్‌లు, వెబ్‌కాస్టింగ్, వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు సూచించింది. ఇందుకు సంబంధించి రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న లేఖలు పంపగా ఆ విషయం తాజాగా బయటికొచ్చింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా పలు దశల్లో చేపట్టే ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సిసిటివి రికార్డింగ్, వెబ్‌కాస్టింగ్ విధానాలపై ఇసి ఆ




లేఖలో సూచనలు జారీచేసింది. సాధారణంగా ఎన్నికలకు సంబంధించిన చట్టాల ప్రకారం ఈ రికార్డింగ్‌లు తప్పనిసరి కానప్పటికీ పారదర్శకత కోసం ఇసి వీటిని ఓ సాధణంగా వినియోగిస్తోంది. అయితే ఇటీవల ఈ రికార్డులను దుర్వినియోగం చేసి కొందరు సోషల్‌మీడియాలో తప్పుడు సమాచారం, కథనాలను వ్యాప్తి చేస్తున్నట్లు ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులకు ఇసి పలు సూచనలు చేసింది. ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఏ వ్యక్తి అయినా 45 రోజుల్లోపు సంబంధింత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసే వీలుంది. అందువల్ల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సిసిటివి, వెబ్‌కాస్టింగ్, ఫొటోగ్రఫీ డేటాను ఫలితాలు వెలువడిన 45 రోజుల వరకు భద్రపరచాలి. ఆ లోగా సంబంధిత నియోజకవర్గంలో ఓటర్ల తీర్పును సవాల్ చేస్తూ ఎలాంటి పిటిషన్ దాఖలు కాకపోతే ఆ రికార్డింగ్‌లను ధ్వంసం చేయ వచ్చు అని ఇసి అందులో స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన రికార్డింగ్‌లను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు గతేడాది డిసెంబర్‌లో కేంద్ర చట్టంలో సవరణలు చేసింది. సిసికెమెరా, వెబ్‌కాస్టింగ్ ఫుటేజీ, అభ్యర్థుల వీడియో రికార్డింగ్‌లను బహిరంగంగా తనిఖీ చేయకుండా ఆంక్షలు తీసుకొచ్చింది.

# అవినీతి కేసులో నిర్దోషిగా తేలే దాకా విధుల్లోకి అనుమతి లేదు..

## లంచం కేసులో ఉన్నతాధికారి పిటిషన్‌పై 'సుప్రీం'

**న్యూఢిల్లీ,జూన్ 20:** అవినీతి కేసులో దోషిగా నిర్ధారణ అయిన ప్రభుత్వ అధికారి, ఆ కేసు నుంచి పూర్తిగా నిర్దోషిగా బయటపడే వరకు తిరిగి విధుల్లో చేరేందుకు అనుమతించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి అవినీతి అధికారులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం వల్ల ప్రజా విశ్వాసం దెబ్బతింటుందని జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ప్రసన్న బి వరాలేలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. లంచం తీసుకున్న కేసులో దోషిగా తేలిన ఒక రైల్వే ఇన్‌స్పెక్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారిని తిరిగి ఉద్యోగంలో చేరేందుకు ఎందుకు అనుమతించాలని ధర్మాసనం ప్రశ్నించింది. ఒకవేళ దోషిగా తేలిన అధికారిని సర్వీసులో కొనసాగనిస్తే, అది వ్యవస్థ పునాదులనే బలహీన పరుస్తుంది. నిజాయితీపరులైన అధికారులను అవమానించడమే అవుతుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. వివరాల్లోకి వెళితే, గుజరాత్‌లోని విచారణ కోర్టులో లంచం కేసులో దోషిగా తేలిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) కు చెందిన ఒక ఇన్‌స్పెక్టర్, తన శిక్షపై స్టే విధించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అంతకుముందు గుజరాత్ హైకోర్టు ఆయనకు విధించిన జైలు శిక్షను సస్పెండ్ చేసి, బెయిల్ మంజూరు చేసినప్పటికీ, శిక్షను రద్దు చేయడానికి నిరాకరించింది. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది నితిన్ కుమార్ సిన్హా, విచారణ కోర్టు తన క్లయింట్‌ను దోషిగా నిర్ధారించి, రెండేళ్ల జైలు శిక్ష విధించడంలో పొరపాటు చేసిందని తెలిపారు. తన క్లయింట్ లంచం డిమాండ్ చేశారని లేదా అంగీకరించారనే ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని ఆయన వాదించారు. అందువల్ల, శిక్షపై స్టే విధించి, తన క్లయింట్‌ను తిరిగి విధుల్లో చేరేందుకు అనుమతించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే, కేసీ సరీన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసును ఉటంకిస్తూ ధర్మాసనం, కేవలం ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ పెండింగ్‌లో ఉందన్న కారణంతో శిక్ష పడిన అధికారిని సర్వీసులో కొనసాగించడానికి అనుమతించలేము. అలాంటి ప్రభుత్వ సేవకులను ప్రభుత్వ పదవిలో కొనసాగించడం వల్ల ప్రజా విశ్వాసం దెబ్బతింటుందని స్పష్టం చేసింది.

అనంతరం, కోర్టు సదరు ఇన్‌స్పెక్టర్ పిటిషన్‌ను కొట్టివేసింది. కేసీ సరీన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తుచేసింది. ఒక ప్రభుత్వోద్యోగి న్యాయస్థానం నిర్వహించిన విచారణ ప్రక్రియ అనంతరం అవినీతికి పాల్పడినట్లు తేలినప్పుడు, ఉన్నత న్యాయస్థానం అతడిని నిర్దోషిగా ప్రకటించేవరకు అతడిని అవినీతి పరుడిగానే పరిగణించాలని ఆకేసులో సుప్రీం కోర్టు పేర్కొన్న విషయాన్ని ధర్మాసనం నొక్కి చెప్పింది.

# 215 మృతదేహాల గుర్తింపు: ఎయిరిండియా ప్రమాదంలో డిఎన్ఎ పరీక్షలు

**అహ్మదాబాద్,జూన్ 20:** అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో 279 మందికి పైగా ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగి వారం రోజులు కావస్తున్నా మృతుల గుర్తింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. మృతదేహాలు చాలా వరకు గుర్తుపట్టలేని విధంగా కాలిపోవడంతో అధికారులకు ఇది పెద్ద సవాలుగా మారింది. ఈ విషయంపై అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాకేశ్ జోషి మాట్లాడుతూ, డీఎన్ఏ నమూనాల పరీక్షల ద్వారా ఇప్పటివరకు 215 మంది మృతులను గుర్తించినట్లు శుక్రవారం తెలిపారు. వీరిలో 198 మంది మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఆయన వెల్లడించారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ, అప్పగింతలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రమాద తీవ్రతకారణంగా మృతదేహాలు ఛిద్రమై, తీవ్రంగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టతరంగా మారిందని వైద్యులు చెబుతున్నారు.

# బీహార్‌ను జంగిల్‌రాజ్‌గా మార్చిన కాంగ్రెస్, ఆర్జేడీ

## సివాన్ ర్యాలీలో ప్రధాని మోడీ

**పాట్నా,జూన్ 20:** బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. ఎన్డీయే బీహార్‌ను అభివృద్ధి చేస్తున్న దనడానికి ఒక్క మర్హౌరా రైలు ఫ్యాక్టరీయే ఉదాహరణ అన్నారు. సరన్‌జిల్లాలోనే ఈప్రాజెక్టు కొనసాగుతున్నదన్నారు. సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్ అని మేం చెపుతుంటే ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం పరివార్‌కాసాత్ అని చెపుతున్నాయని ఎద్దేవాచేసారు. ప్రజాసేవలోనే గడుపుతానని, ప్రజాసేవ చేయకపోతే తానుప్రశాంతంగాకూడా



పడుకోలేనని మోడీ అన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. సివాన్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగించిన ఆయన, రూ.10,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించామన్నారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు.

పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం బాబూ రాజేంద్ర ప్రసాద్, బ్రిజ్‌కిశోర్ ప్రసాద్ వంటి గొప్ప వ్యక్తుల జీవిత లక్ష్యాన్ని దృఢ సంకల్పంతో ముందుకు తీసుకెళ్తోందని, రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా ఈ రోజు ఈ వేదికపై వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించామని ప్రధాని మోదీ అన్నారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. బీహార్ స్వాతంత్ర్య సమర యోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యు ఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనఅర్బన్ (పీఎంఏవైయూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవైయూ లబ్ధిదా రులకు తొలివిడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బొలేరో ఎసీయూవీ, ట్రక్కు ఢీ: అక్కడికక్కడే తొమ్మిది మంది మృతి

**కోల్‌కత్తా,జూన్ 20:** పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్ సరిహద్దులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దీనితో కారులోని 9 మంది యువకులు మృతి చెందారు. బెంగాల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లా, బలరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నామ్షోల్ గ్రామసమీపంలో శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. హైవేపై బొలెరో ఎస్‌యూవీ కారు, ట్రక్కు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. దీనితో కారు బోల్తా పడి పూర్తిగా ధ్వంసం అయ్యింది. కారులో ఉన్న వారిని స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలించాం. అయితే అప్పటికే అందులోని తొమ్మిది మంది మరణించినట్లు వైద్యులు తెలిపారు. కారులో ఉన్నవారు బెంగాల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు వెళ్లి, తిరిగి వస్తున్నారు. వారంతా ఝార్ఖండ్‌లోని తిలైటాండ్ గ్రామానికి చెందినవారని తెలిసింది. ప్రాథమిక దర్యాప్తులో అతివేగం, నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. కేసు నమోదు చేశాం. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని బలరాంపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ సౌమ్యదీప్ మల్లిక్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని పురులియా జిల్లాలోని అడబానా గ్రామంలో ఓ వివాహ వేడుక జరిగింది. ఆ పెళ్లికి ఝార్ఖండ్‌లోని నిమ్దిహ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని



తిలైటాండ్ గ్రామానికి చెందిన పలువురు వెళ్లారు. శుక్రవారం తిరిగి వస్తుండగా నామ్షోల్ గ్రామ సమీపంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. దీనితో బొలెరో యజమాని సహా అందులోని వారంతా మరణించారు. అయితే మృతు లందరూ ఒకే గ్రామానికి చెందిన యువకులు కావడంతో, అక్కడ విషాద ఛాయలు అలుముకున్నాయి.



# అణు ఒప్పందంపై యుఎస్‌తో చర్చల ప్రసక్తిలేదు

## ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ స్పష్టీకరణ

**టెహ్రాన్, జూన్ 20:** తమపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికాతో ఎలాంటి అణు ఒప్పంద చర్చలు జరిపేది లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అణు ఒప్పందంపై ఇరాన్ చర్చలకు రానిపక్షంలో రెండు వారాల్లోగా దాడులపై నిర్ణయం తీసుకుంటానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పందిస్తూ 'అణు ఒప్పందానికి సంబంధించి అమెరికా చర్చలకు రావాలని పేర్కొంది. అయితే, మేం వాటిని తిరస్కరిస్తున్నాం' అని పేర్కొన్నారు. ట్రంప్ చేస్తున్న ఇజ్రాయెల్ అనుకూల వ్యాఖ్యలు చూస్తే.. దాడుల్లో అమెరికా ప్రమేయం ఉందనే విషయం స్పష్టమవుతోందన్నారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలువురు నేతలు పిలుపునిచ్చారన్నారు. తాము ఆత్మరక్షణ కోసం పోరాడుతున్నామని, ఇది ఆగదని అరాఘ్చీ అన్నారు. ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ట్రంప్ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో అణుస్థావరాల లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. పరస్పర దాడులతో పశ్చిమాసియా రణరంగంగా మారింది.

ఈ క్రమంలో ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధమవుతున్నట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. దీనిపై వైట్‌హౌస్ స్పందిస్తూ ట్రంప్ ఈ విషయంలో రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటారని పేర్కొంది. టెహ్రాన్‌తో దౌత్యపరమైన పరిష్కారానికే అధ్యక్షుడు సిద్ధంగా ఉన్నారని తెలిపింది.

# ఇరాన్ నుంచి స్వదేశానికి 1000 మంది భారత్ విద్యార్థులు!



**టెహ్రాన్, జూన్ 20:** ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నవేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల తన గగనతలాన్ని మూసివేసిన ఇరాన్ భారత్ కోసం ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన దాదాపు 1000మంది భారతీయులు కొన్ని గంటల్లో భారత్‌కు చేరుకోనున్నట్లు సమాచారం. 'ఆపరేషన్ సింధు'లో భాగంగా ప్రత్యేక విమానాల్లో వీరు స్వదేశానికి రానున్నారు. ఆపరేషన్ సింధులో భాగంగా ఇరాన్‌లోని పలు నగరాల నుంచి ప్రత్యేక విమానాలు భారత్‌కు రానున్నట్లు తెలుస్తోంది. తొలి విమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు ఢిల్లీ చేరుకోనుండగా మరో రెండు విమానాలు శనివారం దిగనున్నట్లు సమాచారం. అయితే, దీనికి ముందు ఇరాన్ నుంచి ఇప్పటికే 110 మంది విద్యార్థులు ఢిల్లీకి చేరుకున్నప్పటికీ వీరు తొలుత ఆర్మేనియా, అక్కడ నుంచి భారత్‌కువచ్చారు. వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి. తర్వాత ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్‌లతో టెహ్రాన్ ప్రతి దాడులకు దిగింది. ఈ నేపథ్యంలో తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు ప్రక్రియ సులభం కానుంది. ఇదిలా ఉంటే, ఇరాన్‌లో దాదాపు 4 వేల మంది భారతీయులు ఉండగా అందులో 2 వేల మంది విద్యార్థులేనని సమాచారం.

# వీర్యదానంతో జన్మించిన పిల్లలకూ సంపద ధారాదత్తం

## టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ డ్యురోవ్ వీలునామా



**ప్యారిస్, జూన్ 20:** ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈవో పావెల్ డ్యూరోవ్ తన భారీ సంపదకు సంబంధించి సంచలన నిర్ణయం ప్రకటించారు. తన వీర్యదానం ద్వారా జన్మించిన 100 మందికిపైగా పిల్లలు సహా తన వారసులకు 13.9 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.1.16 లక్షల కోట్లు సంపదను పంచనున్నట్టు ప్రకటించారు. ఫ్రాన్స్‌కు చెందిన లీపాయింట్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఫోర్బ్స్ కథనం ప్రకారం 40 ఏళ్ల ఈ టెక్ కుబేరుడు ముగ్గురు భాగస్వాముల ద్వారా కలిగిన ఆరుగురు పిల్లలతో పాటు, గత 15 ఏళ్లుగా స్పెర్మ్ దానం ద్వారా 12 దేశాల్లో 100 మందికి పైగా పిల్లలకు తండ్రయ్యాడు. ఈ నేపథ్యంలో తన సంపదను పంచుతూ ఇటీవలే వీలునామా రాసినట్టు తెలిపారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ఆయన సంపద విలువ 13.9 బిలియన్ డాలర్లుగా ఉంది. నా పిల్లల విషయంలో నేను ఎలాంటి తేడా చూపించను. సహజంగా జన్మించినవారు, స్పెర్మ్ దానం ద్వారా జన్మించినవారు అందరూ నా పిల్లలే. వారందరికీ సమాన హక్కులు ఉంటాయి. నా మరణం తర్వాత వారు గొడవ పడకూడదన్నదే నా కోరిక అని డ్యూరోవ్ లీ పాయింట్ మ్యాగజైన్‌కు వివరించారు. అయితే, ఈ ఆస్తి తన పిల్లలకు వెంటనే దక్కదని, మరో 30 ఏళ్ల తర్వాతే వారికి అందుబాటులోకి వస్తుందని డ్యూరోవ్ స్పష్టం చేశారు. నా వీలునామాను ఇటీవలే రాశాను. ఇప్పటి నుంచి ముప్పై ఏళ్ల కాలం పూర్తయ్యే వరకు నా పిల్లలకు నా సంపద అందుబాటులో ఉండకూడదని నిర్ణయించుకున్నాను. వారు సాధారణ ప్రజల్లా జీవించాలి, సొంతంగా నిలదొక్కుకోవాలి, తమపై తాము నమ్మకం పెంచుకోవాలి, సృజనాత్మకంగా ఎదగాలి కానీ, బ్యాంకు ఖాతాపై ఆధారపడకూడదు అని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా బిలియన్‌కు పైగా యాక్టివ్ యూజర్లున్న టెలిగ్రామ్‌ను సృష్టించడమే కాకుండా, తన విలక్షణమైన జీవనశైలితో డ్యూరోవ్ టెక్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను రోజూ తన 11.1 మిలియన్ల టెలిగ్రామ్ ఫాలోవర్లతో సంప్రదింపులు జరుపుతానని, రోజూ 300 పుష్ అప్‌లు, 300 స్క్వాట్‌లు చేస్తానని.. మద్యం, కాఫీ, టీ వంటి వాటికి దూరంగా ఉంటానని వెల్లడించారు. పావెల్ డ్యూరోవ్‌పై పలు వివాదాలు కూడా ఉన్నాయి. ఆయన ముగ్గురు పిల్లల తల్లి, డ్యూరోవ్ ఆర్థిక సహాయం అందించలేదని, రహస్యంగా మరో జీవితం గడిపాడని, అప్పట్లో మూడేళ్ల వయసున్న తమ కుమారుడిని గది అవతలికి విసిరేంత బలంగా కొట్టాడని ఆరోపిస్తూ 2023, 2024 సంవత్సరాల్లో రెండు క్రిమినల్ ఫిర్యాదులు చేసినట్టు యుఎస్ జర్నల్ ఒకటి ప్రకటించింది. గతంలో భావప్రకటనా స్వేచ్ఛ విషయంలో రష్యా ప్రభుత్వంతో డ్యూరోవ్‌కు విభేదాలు తలెత్తాయి. ఆయన స్థాపించిన సోషల్ నెట్‌వర్క్ వీకాంటాక్టే (రష్యా ఫేస్‌బుక్‌గా పిలుస్తారు)లో ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీకి చెందిన గ్రూపులతో సహా కొన్ని ఉద్యమ గ్రూపులను మూసివేయడానికి నిరాకరించినందుకు రష్యా ప్రభుత్వం నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నారు. 2017లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఎగతాళి చేస్తూ డ్యూరోవ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పుతిన్ షర్ట్‌లెస్ చాలెంజ్ ప్రారంభించారు. గత ఏడాది తన ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌లో లైంగిక వేధింపులు, డ్రగ్ ట్రాఫికింగ్ నేరాలు విచ్చల విడిగా సాగడానికి అనుమతించారన్న ఆరోపణలపై ఫ్రెంచ్ అధికారులు ఆయనపై అభియో గాలు మోపారు. అయితే, డ్యూరోవ్ ఆ ఆరోపణలను ఖండించారు. గతవేసవిలో పారిస్ అధికారులు అరెస్ట్ చేసి, ప్రయాణాలపై నిషేధం విధించిన అనంతరం, మార్చిలో తాను దుబాయ్‌లోని తననివాసానికి తిరిగి వచ్చినట్టు డ్యూరోవ్ తెలిపారు.

# యుద్ధంతో నా కుటుంబానికి నష్టమే..

## కుమారుడి వివాహం వాయిదాపై ఇజ్రాయెల్ ప్రధాని



**టెల్ అవివ్,జూన్ 20:** ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ కుమారుడు అవ్నర్ నెతన్యహూ వివాహం రెండోసారి వాయిదా పడింది. ఈ నేపథ్యంలో బెంజిమన్ చేసిన వ్యాఖ్యల పట్ల ఇజ్రాయిలీ ప్రజల్లో అసహనం రేకెత్తించింది. ఇరాన్ చేసిన దాడిలో బీర్‌షెబాలో ఉన్న సొరోకా ఆస్పత్రి ధ్వంసమైన విషయం తెలిసిందే. అక్కడకు సందర్శనకు వచ్చిన నెతన్యహూ తన కుమారుడి వివాహం గురించి మాట్లాడారు. భావోద్వేగంగా మాట్లాడుతూ ఎన్నో కుటుంబాల తరహాలో తన కుటుంబం కూడా త్యాగాలు చేసినట్లు ఆయన చెప్పారు. అవ్నర్ గర్ల్‌ఫ్రెండ్‌తో పాటు భార్య సారా కూడా వివాహం వాయిదా పడడం పట్ల మనోవేదనకు గురవుతున్నట్లు ఆయన తెలిపారు. వాస్తవానికి గత నవంబర్‌లో అవ్నర్ పెళ్లి జరగాల్సి ఉంది. కానీ భద్రతా కారణాల వల్ల వాయిదా వేశారు. మళ్లీ ఈ వారం జరగాల్సి న పెళ్లిని ఇరాన్ దాడుల వల్ల వాయిదా వేశారు. అయితే తమ కుటుంబ పరిస్థితిని వివరిస్తూ రెండో ప్రపంచయుద్ధ సమయంలో బ్రిటీషర్లు ఈ పరిస్థితి ఎదుర్కొన్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూఇబ్బందిపడుతున్నారని, తమ కుటుంబం కూడా ఇబ్బందిపడుతోందని ప్రధాని నెతన్యహూ తెలిపారు. పర్స నల్‌గా నష్టం జరిగినా తన భార్య సారా ఓ హీరోలా మారినట్లు మెచ్చుకున్నారు. కుటుంబానికి నష్టం జరిగినట్లు నెతన్యహూ చెప్పడం పట్ల ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తాయి. సోషల్‌మీడియాలో స్పందిస్తూ దేశప్రజల బాధను విస్మరిస్తూ నెతన్యహూ వ్యవహరిస్తున్నట్లు కొందరు విమర్శించారు. ఖరీదైన వస్తువులు కొనే ఆమెను హీరోఅని ఎలా పిలుస్తారని కొందరన్నారు. నైట్ షిఫ్ట్‌లకు వెళ్లే డాక్టర్లు హీరోలుఅని, విద్యార్థులనుజూమ్ మీట్‌లో కలుపుతున్న టీచర్లుహీరోలని ఆన్‌లైన్‌లో కామెంట్స్ వస్తున్నాయి.

## రేషనలైజేషన్ ప్రక్రియపై జిఓనెం. 5లో అస్పష్టత తొలగించాలి

### ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

**విజయవాడ, జూన్ 20, ప్రభాతవార్త :** జిఓ నెం.4లో రేషనలైజేషన్ గురించి తెలపకపోవడంతో, దానికి అనుబంధంగా విడుదల చేసిన జిఓ నెం.5లో రేషనలైజేషన్ ప్రక్రియపై ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సిసిఎల్‌ఏ, రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ జి జయలక్ష్మికి శుక్రవారం వినతించారు. రేషనలైజేషన్ ప్రక్రియ వల్ల తమ క్యాడర్ స్ట్రెంత్ తగ్గకుండా చూడాలని తాము ప్రభుత్వాన్ని ఎప్పటినుండో కోరుతున్నామని, కాని దానిపై ఎటువంటి స్పష్టత ఇప్పటివరకు లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి సుగుణమ్మ, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు రవీంద్రలు రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీకి తెలిపారు. 7500 మంది గ్రామ రెవెన్యూ అధికారులను మిగులు సిబ్బందిగా చూపుతూ వారి గురించి తదుపరి ఆదేశాలొచ్చేవరకు ఎక్కడివారక్కడే కొనసాగుతున్నారని మాత్రమే జిఓ 5లో ఇచ్చారన్నారు.

దీనిపై రెవెన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని తమకు హామీ ఇచ్చారని, ఎవరూ ఆందోళన పడవద్దని, బదిలీలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరామన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్, రాష్ట్ర నేతలు మిరియాల లక్ష్మినారాయణ, అనూష, అడప రాంబాబు, ఏ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో ముగిసిన సిబిఐ అధికారుల విచారణ

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో సీబీఐ అధికారుల విచారణ ముగిసింది. ఏడేళ్ల నుంచి సీబీఐ అధికారులు ఈ కేసుని విచారణ చేశారు. 2018లో పున: విచారణ చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. మొదట సిట్‌కి హైకోర్ట్ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. సిట్ దర్యాప్తులో పురోగతి లేదని, సీబీఐ విచారణ చేయాలని హైకోర్ట్ ఆదేశించింది. శుక్రవారం విచారణ పూర్తి నివేదికను సీల్డ్ కవర్‌లో సీబీఐ అధికారులు హైకోర్టుకి అందజేశారు. అయితే సీబీఐ కోర్టులో నివేదిక కాపీ అందించాలని సీబీఐకి హైకోర్ట్ ఆదేశించింది. ఈ కేసుని వచ్చే వారానికి ఏపీ హైకోర్ట్ విచారణ వాయిదా వేసింది. ఆయేషా మీరా హత్య కేసులో దర్యాప్తు పూర్తిచేశామని సీబీఐ అధికారులు హైకోర్ట్‌కి నివేదించారు. విజయవాడ కోర్టులో ఇవాళ ఫైనల్ రిపోర్ట్ దాఖలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు. ఫైనల్ రిపోర్ట్ వేసేందుకు హైకోర్ట్ అనుమతించింది. సీల్డ్ కవర్లో ఫైనల్ రిపోర్ట్ కాపీలను హైకోర్ట్‌కి సీబీఐ అధికారులు సమర్పించారు. వాటిని భద్రపరచాలని రిజిస్ట్రీకి ఏపీ హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. విజయవాడ శివారుల్లోని ఇబ్రహింపట్టణంలోని ఓ హాస్టల్‌లో 17 ఏళ్ల అయేషా మీరా అనే ఫార్మసీ విద్యార్థినిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన 2007 డిసెంబర్27వ తేదీన జరిగింది. తాను ఉంటున్న హాస్టల్‌లోని బాత్‌రూమ్‌లో కత్తిపోట్లతో ఆయేషా మీరా మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ సంఘటన సంచలనంగా మారింది. కాగా ఆమె మృతిపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అనేక మందిపై అనేక రీతిల్లో కేసుకు సంబంధించి విచారణ జరిపారు. చివరికి నందిగామ పట్టణ పరిధిలోని పిడతల సత్యంబాబును నిందితునిగా పోలీసు పేర్కొంది. విజయవాడ మహిళా మేజిస్ట్రేట్ అయేషామీరా హత్యాజరిగిన ఘటన స్థలాన్ని, అక్కడి దృశ్యాన్ని పరిశీలించిన మీదట సత్యంబాబునే నేరస్తుడిగా నిర్ధారిస్తూ యావజీవ కారాగార శిక్ష విధించారు. నిందితుడిపై నందిగామ పాలిటెక్నిక్ మహిళా హాస్టల్‌లో ప్రవేశం, రమాదేవి అనే గృహిణిపై జరిగిన దాడి కేసులోను శిక్షలు పడ్డాయి. ఈ కేసుల్లో పత్యంబాబు ఏకకాలంలో శిక్షను అనుభవించారు. ఈ క్రమంలో సత్యంబాబు ఏడేళ్ళకుపైగా జైలు శిక్షణ చేసాడు ఈ శిక్షణు సవాల్ చేస్తూ ప్రజా సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి..

అనంతర కాలంలో సత్యంబాబు దోషి అనడానికి ఆధారాలు లేవంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అతన్ని నిర్దోషిగా విడుదల చేసింది. ఈ పరిణమాల నడుమ ఈ కేసులో ప్రభుత్వ సీబిఐని దర్యాప్తుకు నియమించింది. సీబీఐ విచారణ సందర్భంలో అయేషా మీరా శవానికి 12 ఏళ్ళ తరువాత రీపోస్ట్ మార్టమ్ చేసింది. సిబిఐ నివేదిక ను దగ్గర, దగ్గర మూడేళ్ళు విచారణ జరిపి నేడు హైకోర్టు నివేదికను అందజేసింది.

## రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### కొత్త బస్సుల కొనుగోలుకు చర్యలు వేగవంతం

**విజయవాడ జూన్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం, ఆ లోపే సరికొత్త బస్సులను రోడ్డెక్కించేందుకు చర్యలు తీసుకుంటోంది. పిఎం-ఇ బస్ సేవా పథకం కింద కేంద్రం సమకూర్చే ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 750 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించగా బస్సుల కొనుగోలు కోసం తగిన ప్రతిపాదనలను ముందుగా కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించాల్సి ఉంది. ప్రతిపాదనల తయారీ కోసం రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధ్యక్షతన స్టీరింగ్ కమిటీని ప్రభుత్వం నియమించింది.

కమిటీలో మరో ఆరుగురు సభ్యులను కూడా నియమించింది. కమిటీ సభ్యుడు కన్వీనర్‌గా ఏపీఎస్ ఆర్టీసీ ఎండీద్వారకాతిరుమలరావు వ్యవహరిస్తారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సహా రవాణా, ఆర్థిక పరిశ్రమల శాఖల ముఖ్య కార్యదర్శులను

కమిటీలో సభ్యులుగా నియమించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 11 నగరాల్లో ఎలక్ట్రిక్స్ బస్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. వీటి కొనుగోలు కోసం ప్రతిపాదనలు తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని నిర్దేశించింది. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## రైతు భరోసా ఐదోరోజు రూ.905.89 కోట్లు జమ

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతు భరోసా కింద మరో 905.89 కోట్ల రూపాయలు మేర విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు ఐదో రోజు శుక్రవారం 7 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు చెల్లించినట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. తద్వారా రాష్ట్రంలోని 2.64 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని పేర్కొన్నారు. కేవలం 5 రోజుల లోనే 7,310.59 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని చెప్పారు. రైతు భరోసా కింద ఈ సీజన్‌లో ఇప్పటివరకు 65.12 లక్షల మంది రైతులు సహాయాన్ని అందుకున్నారని అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన రైతులకు కూడా రైతుభరోసా సహాయని అందచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## 23న మంత్రితో అభివృద్ధి పనులపై సమీక్ష

### - దుర్గమ్మ ఆలయ కాంట్రాక్టర్లకు జరిమానా



దుర్గమ్మవారికి బంగారు హారం అందిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 20, ప్రభాతవార్త** ఈనెల 23న రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే లతో మాస్టర్‌ప్లాన్‌పై సమీక్ష నిర్వహిస్తామని ఆ సమీక్షకు సంబంధించిన వివరాలన్నింటిని వెంటనే అందించాలని ఇఒ వికె శీనా నాయక్ అధికారులను శుక్రవారం ఆలయంలో జరిగిన సమీక్షలో ఆదేశించారు.

- దుర్గమ్మవారి ఆలయ కాంట్రాక్టర్లకు జరిమానా

దుర్గమ్మ ఆలయంలో నిబంధనలు అతిక్రమించి వ్యవహరించి, భక్తులకు అసౌకర్యం కలిగించిన శానిటేషన్ కాంట్రాక్టర్ ఎజెల్ సెక్యూరిటీ సర్వీసెస్‌కు రు.25వేల జరిమానాను ఇఒ వికె శీనా నాయక్ విధించారు. అలాగే భక్తుల వాహనాల పార్కింగ్, టోల్‌గేట్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు కాంట్రాక్టర్ వీఎల్‌డి ఎజెన్సీస్ కు రు.25వేల జరిమానా విధిస్తూ ఇఒ శుక్రవారం ఆదేశాలిచ్చారు.

- జగన్మాతకు బంగారు హారం కానుక:

దుర్గమ్మవారికి విజయవాడకు చెందిన ఎ శ్రీనివాసరావు ఆయన కుటుంబసభ్యులు శుక్రవారం 105 గ్రాముల బంగారు హారాన్ని ఇఒకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- అన్నప్రసాదానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,లక్ష 116ల విరాళాన్ని విజయవాడకు ఎందిఒన టి లలితానంద్ శుక్రవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- దుర్గమ్మకు భక్తిశ్రద్దలతో నృత్యనీరాజనం:

దుర్గమ్మవారి ఆలయంలో విజయవాడకు చెందిన శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయకు చెందిన ఆచార్యులు ఎస్ శివకుమార్

నేతృత్వంలో 24 మంది కళాకారులు కూచిపూడి నృత్యం ప్రదర్శించి భక్తులను ఆకట్టుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం కల్పించిన అధికారులు ప్రసాదం, మెమొంటో అందించారు.

- దుర్గమ్మవారిని సేవించడం అదృష్టం: ఇఒ

దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు సేవలందించే భాగ్యం కలగడం ఎంతో అదృష్టమని ఇఒ వికె శీనా నాయక్ అన్నారు. శుక్రవారం దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు లిటిల్ హేండ్స్ ఆర్గనైజేషన్‌కు చెందిన సేవకులు స్వచ్ఛంధ సేవలందించారు. వారిని ఇఒ అభినందించారు. సేవ లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## ప్రతి రోజు యోగా చేస్తే పరిపూర్ణ ఆరోగ్యం

### మానసిక శారీరక ప్రశాంతత ఒక్క యోగా వల్లనే సాధ్యం: మంత్రి కొలుసు పార్థసారధి

**విజ.యవాడ, జూన్ 20,ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణ మానసిక, శారీరక ఆరోగ్యం యోగా వలనే సాధ్యం అని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఈ నెల 21వ తేదీ న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మంత్రి పార్థసారథి పత్రిక ప్రకటన విడుదల చేస్తూ యోగా మన పురాతన సంప్రదాయం యోగాను అందరూ ఆచరించడం వల్ల వ్యక్తిగత, ప్రజాఆరోగ్యం తో పాటు జీవితం ఆనందమయం అవుతుందన్నారు. పాశ్చాత్య దేశాలు యోగాను చక్కటి ఆరోగ్యం అందించే ప్రక్రియగా నిత్యం ఆచరించే చర్యగా స్వీకరించాయని గుర్తుచేశారు. శరీరం, శ్వాస, మనసు మూడింటినీ అనుసంధానించే శక్తి యోగాలో ఉందన్నారు. మానసిక, శారీరక ప్రశాంతత యోగ వల్ల లభిస్తుంది. మీ ప్రథమ డాక్టరు యోగానే.. ప్రతీ రోజు యోగాచేస్తే మీరే ఒక డాక్టరు.. ప్రతీ రోజు యోగా చేయడం ద్వారా సకల రోగాలు తొలిగిపోతాయి. సమాజాన్ని క్రమశిక్షణతో ముందుకు నడిపించవచ్చు. యువత వ్యసనాల నివారణకు యోగ ఉత్తమ మార్గం : పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలంటే నివారించడానికి యోగా మంచి మార్గమని చెప్పారు. యోగాను ప్రజలకు పరిచయం చేయడం లక్ష్యంగా నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించాము. రేపు శనివారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రయివేట్, ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రతి ఒక్కరూ యోగాలో పాల్గొని యోగాసనాలు ఆచరించాలి. పలు చో ట్ల ప్రతిరోజూ అనుభవజ్ఞులైన శిక్షకులతో యోగా శిక్షణ అందిస్తున్నారు. ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న భారీ యోగాంధ్ర కార్యక్రమానికి ప్రజలతో పాటు అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న సందర్భంలో కావున ప్రతి ఒక్కరూ పాల్గొని దిగ్విజయం చేయాలి. ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు అంతా సమన్వయంతో పని చేసి ఈ యోగా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దక్షిణకొరియాపైకి రాకెట్లు ప్రయోగించిన ఉత్తరకొరియా!

**సియోల్, జూన్ 20:** తమకు పొరుగుననే ఉన్న ఉత్తరకొరియా తమపైకి పది రాకెట్లను ప్రయోగించిందని ప్యాంగ్యాంగ్ వద్ద ఉన్న బహుళ రాకెట్ లాంచర్ నుంచి ఈ ప్రయోగాలు చేసిందని దక్షిణకొరియా మిలిటరీ ఆరోపించింది. అమెరికా, జపాన్‌లతో కలిసి దక్షిణకొరియా నిర్వహించిన విన్యాసాల తర్వాతనే ఉత్తరకొరియా ఈ రాకెట్లను ప్రయోగించింది. ఉదయం పది గంటల ప్రాంతంలోనే ఉత్తరకొరియా క్షిపణులు, రాకెట్లు పసుపుసముద్రంలో పడినట్లు దక్షిణ కొరియా తెలిపింది. ప్యాంగ్యాంగ్ సమీపంలోని సునన్ ప్రాంతంనుంచి ఈ రాకెట్లు దూసుకువచ్చినట్లు దక్షిణకొరియా, అమెరికా ఇంటెలిజెన్స్ వ్యవస్థలు ప్రకటించాయి. 240 ఎంఎం బహుళ రాకెట్ లాంచర్ సియోల్ లక్ష్యంగా ఈపేలుళ్లు జరిపింది. అమెరికా, జపాన్‌లతో కలిసి దక్షిణకొరియా ఇటీవలే వైమానిక విన్యాసాలు జరిపింది. మూడుమార్గాల్లో ఏరియల్ కసరత్తులు నిర్వహించడం ఉత్తరకొరియాకు ఆగ్రహం రప్పించింది. త్రైపాక్షిక రక్షణ సహకారం ఒప్పందం ప్రకారం దక్షిణకొరియా తమ రక్షణ వ్యవస్థను బలపరుచుకునేందుకు ఈ విన్యాసాలుచేసినట్లు చెపుతోంది. ఈ కసరత్తుల్లో దక్షిణకొరియాకు చెందిన ఎఫ్15కె, యుఎస్ ఎఫ్16, జపాన్ ఎఫ్2 ఫైటర్ జెట్లు పాల్గొన్నాయి. గతనెలలోనే ఉత్తరకొరియా తూర్పు సముద్రం వైపు అంటే దక్షిణ కొరియాను లక్ష్యంగాచేసుకుని అనేక క్రూయిజ్ క్షిపణులు ప్రయోగించింది. కొత్త యుద్ధనౌక ప్రారంభం సంద ర్భంగా ఏర్పడిన ప్రమాదం తర్వాత ఈక్షిపణుల ప్రయోగం దక్షిణకొరియాను కలవర పరుస్తోంది. ఉత్తర కొరియా క్షిపణులు సాండాక్ ప్రాంతం నుంచి వచ్చినట్లు సౌత్ ఆర్మీ గుర్తించింది. లెక్కకుమించిన క్షిపణులను ప్రయోగించిందని దక్షిణకొరియా ఆరోపిస్తోంది.

## అంగన్‌వాడీ గుడ్ల టెండర్లను ఖరారు చేయండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలకు గుడ్ల సరఫరా టెం డర్లను వెంటనే ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. టెండర్ల కాలపరిమితిలో రెండున్నర నెలలు గడచిపోయిందని గుర్తుచేసింది. టెండర్ల ఖరారుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలకు గుడ్ల సరఫరాకు మార్చి 30న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం టెండర్లను ఖరారు చేయకపోవడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిని జస్టిస్ పుల్లా కార్తీక్ విచారించారు. టెండర్ నోటిఫికేషన్ ప్రకారం ఏప్రిల్ 10 ఆఖరు తేదీ అని, దీనిని జూన్ 16కు పొడిగింపు చెల్లదని పిటిషనర్ వాదించారు. మళ్లీ గడువు పెంపు చేసే అవకాశముందన్నారు. దీనిపై ఏజీ సుదర్శన్‌రెడ్డి ప్రతివాదన చేస్తూ గుడ్ల సరఫరాకు ప్రత్యేక విధానాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి టెండరు నోటిఫికేషన్లపై దాఖలైన పిటిషన్‌ను అనుమతించలేమంటూ తేల్చి చెప్పారు.



## జగన్ పాలన చీకటి కాలం!

### - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి తీవ్ర విమర్శలు

### - జగన్‌కు శేష జీవితం కొబ్బరిబోండాలు నరకడానికే

**నెల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని, రామ్మూర్తి నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకర్ల సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా టీటీడీ బోర్డు మెంబర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి జీవితాంతం కొబ్బరిబోండాలు నరికే దానికి, పరోటా పిండి పిసికే దానికే మీ శేష జీవితం దానికే సరిపోతుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పాలనపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి నిప్పులు చెరిగారు. గత ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్రానికి చీకటి రోజులను తీసుకొచ్చిందని, ప్రజలు ఆయన నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన మండిపడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ విధానాలు, నాయకత్వ లోపాలు రాష్ట్రానికి తీరని నష్టాన్ని కలిగించాయని ఆయన దుయ్యబట్టారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ అవినీతి, అరాచకాలకు నియలంగా మారిందని, ప్రజలు తమ గుండెల్లో స్థానాన్ని కోల్పోయిన నాయకుడిగా జగన్‌ను చూస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. అవినీతి రాజ్యమేలిందని అని భాను ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో జగన్ ప్రజల గుండెల్లో స్థానాన్ని కోల్పోయారు. ఆయన రాజకీయ విధానాలు ప్రజలకు అన్యాయమే చేశాయి. ప్రజలు ఆయన నాయకత్వాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు అని భాను ప్రకాష్‌రెడ్డి అన్నారు. పోలీసులను రాజకీయ సేవకులుగా మార్చేశారు. ప్రజలకు కాకుండా అధికార పార్టీకి సేవ చేసే ధోరణి పెరిగింది. ఇది సాధారణ ప్రజలకు భయాన్ని కలిగిస్తూ రౌడీ మనస్తత్వాలను పెంచుతోంది అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శాంతి భద్రతలకు చెడు దారిన పడ్డాయని, చేసిన ప్రచారాలు రాష్ట్ర స్థిరత్వాన్ని దెబ్బతీశాయని చెప్పారు. జగన్ చుట్టూ ఉన్న నమ్మిన నేతలు, అధికారులు దూరమవుతున్నారు. రాజకీయ పరిణామాల్లో ఆయన ఒంటరిగా పోరాడుతున్నట్లు కనిపిస్తోంది. ఇది పార్టీ బలహీనతకు దారి తీస్తుందని భాను ప్రకాష్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. గతంలో జరిగిన శాంతి భద్రతలను కలవరపెట్టే చర్యలు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోంది. ప్రజలలో అనిశ్చిత, ఆందోళనలు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ శాంతిని దెబ్బతీసిందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ(బీజేపీ), తమ కూటమి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, శాంతిని తీసుకురావడానికి కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్ర పాలక శాఖతో సమన్వయంగా పని చేస్తూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో ఉంది. రూరల్ పోర్ట్, రోడ్డు కనెక్టివిటి సహా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాలు అందుబాటులోకి రావడం, పోర్టుల అభివృద్ధి, పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలకుఉపాధి సృష్టిస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. రౌడీ సాంస్కృతిక, అంతిమంగా చరమగీతం పాడతాం, చట్టాన్ని గట్టిగా అమలు చేయడం ద్వారా ఎవరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా చూస్తాం అని భాను ప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు. జగన్‌రెడ్డి, వైసీపీ పార్టీలో ఉన్న అనేక అనుమానస్పద వ్యవహారాలపై సంబంధిత అధికారులతో సహా అడుగడుగునా సక్రమ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. వెలుగులోకి తీసుకురావాల్సిన అంశాలు ప్రజల ముందు ఉంచుతాం అని అన్నారు. జగన్‌రెడ్డి తన విధానాలను సరిదిద్దుకోకపోతే రాజకీయంగా వైఫల్యం ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ప్రజల మద్దతుతో అభివృద్ధి పనులకు శ్రద్ధ చూపుతుంది. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ వంటి అనుభవజ్ఞుల సహకారంతో రాష్ట్రం నూతన శిఖరాలను అధిరోహిస్తుందని భాను ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు యారబోలు రాజేష్, యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్, నెల్లూరు రూరల్ కన్వీనర్ మండ్ల ఈశ్వరయ్య, ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జీ ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రసాద్, మండల అధ్యక్షులు మింగా కిరణ్, మదన్ సాయిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ముని సురేష్, బీజేపీ సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, నారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ల బదలీ

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యారోగ్యశాఖలో వివిధ హోదాల్లో చాలాకాలంగా పనిచేస్తున్న పలువురు సీనియర్ డిప్యూటీ డైరెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. జాతీయ ఆరోగ్య మిషన్ ముఖ్య పరిపాలనాధికారి ఎం.గణపతిరావును ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేసింది. ఆ స్థానంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో డయాలసిస్ విభాగానికి రాష్ట్ర నోడల్ అధికారిగా ఉన్న డి.ప్రకాశరావును నియమించినట్లు తెలిసింది. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్‌లో డీడీగా పనిచేస్తున్న వివి శేషారెడ్డిని నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ అధికారిగా నియమించారు. ఆ స్థానంలో ఒంటోలు సర్వజన ఆస్పత్రిలో పనిచేసే అధికారి ఎం.మంజులను నియమించారు.

## వైద్యారోగ్య శాఖలో 7,927 మంది వివిధ స్థానాలకు బదలీలు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యారోగ్య శాఖలో చేపట్టిన సాధారణ బదిలీల్లో 7,927 మంది వైద్యులు,ఇతర సిబ్బందికి స్థానచలనం కలిగింది. సంబంధిత ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు అందచేస్తున్నారు. బదిలీ అయిన వారు ఈ నెల 23 లోగా విధుల్లో చేరాల్సి ఉంటుంది. గత నెల 31న చేపట్టిన బదిలీల ప్రక్రియ ముగిసిందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. వైద్యారోగ్యశాఖ పరిధిలో పనిచేసే 9వేలకు పైగా ఏఎన్ఎం గ్రేడ్-3 బదిలీలను గ్రామ సచిఆలయ శాఖ చేపట్టాల్సి ఉంది. సాధారణ బదిలీల ప్రక్రియ ముగింపు దశకు చేరడంతో మూడేళ్ళ సర్వీసు పూర్తిచేసుకున్న పాలనా సిబ్బంది ఎంతమంది బదిలీ అయ్యారు. ఐదేళ్ళు దాటినా ఇంకా ఎంతమంది ఒకేచోట కొనసాగుతున్నారనే అంశాలపై వివరాలు ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యావ్ విభాగాధిపతులను ఆదేశించారు. నర్సింగ్ కౌన్సిలింగ్‌లతో 4జోన్‌లో బదిలీల కౌన్సిలింగ్ మూడు సార్లు నిర్వహించారు.

## మదన్‌రెడ్డి ఆరోపణలపై విచారణాధికారిగా ఐజీ ఆకే రవికృష్ణ

**విజయవాడ, జూన్ 20,** మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు తనను విచారణకు పిలిచి వేధించారంటూ ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ మదన్‌రెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలపై నిజానిజాలు తెలుసుకునేందుకు డీజీపి హరీష్‌కుమార్ గుప్తా విచారణాధికారిని నియమించారు. ఈగల్ విభాగం ఐజీ ఆకే రవికృష్ణకు ఈ భాధ్యతలు అప్పగించారు. మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో భాగంగా పలువురికి నోటీసులిచ్చి విచారిస్తున్న సిట్ అధికారులు వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి వద్ద పదేళ్ళ పాటు గన్‌మెన్‌గా పనిచేసిన మదన్‌మోహన్‌రెడ్డిని ఈ నెల 11న విచారణకు పిలిచారు. ఆయన విచారణకు సహకరించలేదు. 12న తనకు ఆరోగ్యం బాగోలేదంటూ ఆస్పత్రిలో చేరారు.

సరిగ్గా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అరెస్ట్ చేసిన రోజు...అంటే ఈ నెల 17న సిట్ అధికారులపై పలు ఆరోపణలు చేస్తూ డీజీపీకి మదన్‌రెడ్డి లేఖ రాశారు. హైకోర్టులోనూ పిటీషన్ వేశారు. సిట్ అధికారులు తనపై పిడిగుద్దులు కురిపించారని ఆ లేఖలో ఆరోపించారు. అతను చేసిన ఆరోపణలపై సీనియర్ అధికారితో విచారణ జరిపించాలని సిట్ కూడ డిజిపిని కోరింది.

ఈ నేపథ్యంలో ఆకే రవికృష్ణను విచారణాధికారిగా నియమిస్తూ డీజీపీ గురువారం ఆదేశాలిచ్చారు.

# రైతు సంక్షేమానికి రూ. లక్ష కోట్లు

### యేడాదిన్నర వ్యవధిలో వ్యవసాయానికి పెద్దపీట

### భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం

### వరి సాగు, దిగుబడిలో తెలంగాణ నంబర్ వన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్ 20:** వ్యవసాయ రంగం, రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దమొత్తంలో నిధులు ఖర్చు చేసిందని ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన ఏడాదిన్నర వ్యవధిలోనే (18 నెలల్లో) రైతుల సంక్షేమం, రైతు కుటుంబాలకు అభ్యున్నతికి అమలు చేసిన పథకాలకు రూ. 1.04 లక్ష కోట్లను ఖర్చు చేసింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత తక్కువ కాలంలో ఇంత పెద్ద మొత్తం ఖర్చు చేసిన దాఖలాలు లేవు. తొలి ఏడాదిలోనే ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసి కొత్త రికార్డును రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పింది. ఏకకాలంలో రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేసి 25 లక్షల మంది రైతులను రుణ విము క్తులను చేసింది. గతంలో లక్ష రూపా యల [illegible] చేసేందుకు నాలుగైదు విడుతలుగా అర కొరగా నిధులు విడుదల చేయటంతో రైతులపై వడ్డీల భారం తడిసి మోపెడైంది. పదేండ్లయినా వాళ్ల అప్పు తీరలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే రూ.20,616 కోట్లు పంట రుణాలను మాఫీ చేసింది. రెండు లక్షల రుణమాఫీతో పాటు ఏడాదిన్నరలోనే రాష్ట్రంలో రైతు భరోసాకు ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. ఇప్పటి వరకు రూ.12,682 కోట్లు రైతు భరోసాకు చెల్లించిన ప్రభుత్వం ఈసారి వానాకాలం పంటలకు పెట్టుబడి సాయం అందించటంలో కొత్త రికార్డు నెలకొల్పింది. జూన్ 16వ తేదీ నుంచి వరుసగా ఐదు రోజుల్లో రూ. 7310.59 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసింది. మొత్తం 65.12 లక్షల మంది రైతులు రైతు భరోసాను అందుకున్నారు. గతంలో రైతు భరోసాను పంపిణీ చేసిన వ్యవధితో పోలిస్తే ప్రభుత్వం ఈసారి రైతు భరోసాను వేగంగా పంపిణీ చేసిన రికార్డు నమోదు చేసింది. తొమ్మిది రోజుల్లో రూ.9000 కోట్లు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ ఈసారి రైతు భరోసా పంపిణీని వేగంగా పూర్తి చేశాయి. 24 గంటల పాటు వ్యవసాయానికి ప్రభుత్వం ఉచిత విద్యుత్తును అందించింది. రాష్ట్రంలోని 29 లక్షల పంప్ సెట్లకు ఉచిత కరెంట్ సరఫరాకు రూ.16,691 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం విద్యుత్తు సంస్థలకు చెల్లించింది. దీంతో పాటు సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలోనూ ఈసారి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ చేసింది. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి రైతులకు ప్రభుత్వం భరోసా ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో సన్నాల దిగుబడి గణనీయంగా పెరిగింది. దాదాపు 29వేల 562 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని కొను గోలు చే శాం. వడ్లు అమ్మిన 21లక్షల 59 వేల మంది రైతులకు 48 గంటల్లోనే డబ్బు లను వారి ఖాతాల్లో జమ చేశాం. 2023-24లో రూ.20 వేల 964 కోట్ల ఖర్చుతో95.31 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 15 లక్షల రైతుల నుండి ప్రభుత్వం సేకరించింది. ఈ ఏడాది దేశంలోనే వరి సాగులో తెలంగాణ అన్ని రాష్ట్రాలను మించి కొత్త రికార్డు నెలకొల్పింది. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడితో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచింది. యాసంగిలో దొడ్డు రకం 80.56 లక్షల మెట్రిక్ టన్నులు, సన్న రకం 46.96 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.

ఇటీవల అకాల వర్షాలు, వరదలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం చెల్లించింది. బాధిత రైతులకు రూ.260 కోట్ల పంట నష్ట పరిహారం చెల్లించింది. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడంతో వ్యవసాయ రంగంలో రైతులకు లబ్ధి చేకూర్చే దాదాపు 16 కేంద్ర ప్రాయోజిత పథకాలు నిలిచిపోయాయి.

వీటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించింది. వీటికోసం దాదాపు రూ. 245 కోట్లు ఖర్చు పెట్టింది.

# బిసి రిజర్వేషన్‌పై కోర్టులో స్పష్టత వచ్చాకే 'స్థానిక' ఎన్నికలు



### మంత్రులు పొరుగు శాఖల్లో జోక్యం చేసుకోవడం తగదు

### కొండా మురళి వ్యాఖ్యలపై ఇరువర్గాల నుంచి వచ్చిన ఫిర్యాదులు

### అజారుద్దీన్ బరిలో ఉన్నట్లు ప్రకటించడంలో తప్పులేదు: పిసిసి చీఫ్ మహేశ్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు హైకోర్టు పరిధిలో ఉన్న బిసి రిజర్వేషన్ అంశంలో న్యాయస్థానం స్పష్టత వచ్చాకేలో స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలంగాణ పిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. హైదరా బాద్ లోని గాంధీభవన్‌లో శుక్రవారం మీడియా సమా వేశం నిర్వహించిన మహేష్ కుమార్‌గౌడ్ పలు విషయాలపై వ్యాఖ్యానం చారు. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏకపక్షంగా ప్రకటన చేయడం సరికాదని అన్నారు. అయితే లోకల్ బాడీ ఎలెక్షన్ కోసం కార్యకర్తలను సిద్ధం చేయడం కోసం, వారిలో ఉత్సాహం నింపడం కోసమే పొంగులేటి ఆ వ్యాఖ్యలు చేసినట్లు వివరణ ఇచ్చారని మహేష్ తెలిపారు. రాష్ట్ర మంత్రులు ఒకరి శాఖల గురించి మరో మంత్రి మాట్లాడటానికి వీల్లేదని మహేష్ హెచ్చరించారు. స్థానిక ఎన్నికలపై మాట్లాడటం కరెక్ట్ కాదని ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సూచించానని తెలిపారు ఆయన కూడా దానిపై వివరణ ఇచ్చారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం కోసమే అలా మాట్లాడినట్లు తెలిపారు. ఇక నుంచి ఎవరూ అలా మాట్లాడటానికి వీల్లేదు, హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తప్పవని మంత్రులకు వార్నింగ్ ఇచ్చారు. ఇక వరంగల్ రాజకీయ అంశాలను తాను గమనిస్తున్నానని తెలిపిన మహేష్ కుమార్ గౌడ్. కొండా మురళి చేసిన వ్యాఖ్యలపై నివేదిక కోరినట్లు తెలిపారు. డిసిసి పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక ఆ వ్యవహారంపై స్పందిస్తానని, అప్పటి వరకు తొందరపడి ఎలాంటి వ్యాఖ్యలు చేయబోనని అన్నారు. కొండ మురళి వ్యాఖ్యలపై ఇరువర్గాల గురించి ఫిర్యాదులు అందాయని చెప్పారు. అక్కడ నెలకొన్న పరిస్థితులకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్టులను అందజేయాలని అబ్జర్వర్లకు సూచించామని చెప్పారు. ఆ రిపోర్టు అందగానే క్రమశిక్షణ చర్యలు తప్ప కుండా ఉంటాయని పేర్కొన్నారు. పార్టీలో ఎవరి ఇష్టారీతిన వారు మాట్లాడవద్దని సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విషయంలో పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అజారుద్దీన్ తాను ఎమ్మెల్యే బరిలో ఉన్నట్లు ప్రకటించుకోవడన్ని తప్పు పట్టలేదు. ఆయన గతంలో అక్కడి నుంచి పోటీ చేశారు కాబట్టి మళ్లీ పోటీకి ప్రయత్నిస్తున్నారు. ఇందులో తప్పేం లేదని అన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాకే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

### మాజీ సర్పంచ్‌ల సంఘం జెఎసి నాయకులు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** గ్రామాలలో అభివృద్ధి పనలకు చేసిన పెండింగ్ బిల్లులు, ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచ్‌ల జేఏసీ నాయకులు సుర్వి యాదయ్యగౌడ్, లక్ష్మీ నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇందిపార్క్‌లో మాజీ సర్పంచ్‌ల జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లు చెల్లింపు కోసం మంత్రులతో పాటు, గవర్నర్‌కు కూడా అనేక వినతి పత్రాలు అందచేసినా ఎటువంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులుపై అదిగో, ఇదిగో అంటున్నారే కానీ ఒక స్పష్టమైన హామీ ఇవ్వడం లేదన్నారు. పరిస్థితి ఇంతే ఉంటే మరోసారి ఆందోళన నిర్వహించేందుకు కూడా వెను కాడమని హెచ్చరిస్తున్నారు. ఈ సమావేశం అనంతరం వారు మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌ల సంఘం నాయకులుప్రణీల్ చందర్ గుంటి మధుసూదన్‌రెడ్డి, రాంపాక నాగయ్య కేశబోయిన మల్లయ్య. నెమలి సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో విషాదం

### చెరువులో దూకి తల్లీకూతుళ్ల ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్‌కు చెందిన వృద్దురాళ్లు అనారోగ్య కారణాలో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికంగా వుండే సుంకరి లక్ష్మీభాయి (80), ఆమె కుమార్తె గౌరమ్మ (58) చాలా కాలంలో ఒకే ఇంట్లో వుంటున్నారు. కొన్నేళ్లుగా ఇద్దరు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో మానసికంగా కృంగిపోయిన తల్లీ, కూతుళ్లు బంగల్‌పేట్ కాలనీలోని వినాయక్‌సాగర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. గురువారం రాత్రి వీరిద్దరు చెరువులో దూకగా శుక్రవారం ఉదయం శవాలు నీటిలో తేలడంతో ఈ విషయం వెలుగు చూసింది. దీనిపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. దీనిపై వారి బంధువులకు సమాచారం అందించిన పోలీసులు విచారణ చేబట్టారు.

## 24న కాంగ్రెస్ నూతన కమిటీల సమావేశం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇటీవల నూత నంగా ఏర్పాటు చేసిన కమిటీల సమావేశం ఈనెల 24 టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరుగనుంది. గాంధీభవన్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు పిసిసి రాజకీయ వ్యవహారాల కమి టీ సమావేశంతో ఈ సమావేశాలు మొదలవుతాయి. అనంతరం పిసిసి సలహా కమిటీ సమావేశం జరుగుతోంది. మద్యాహ్నం తర్వాత నూతనంగా నియామకం అయిన టిపిసిసి ఉపాధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు సమా వేశం జరుగుతుంది. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను అందిం చనున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొంటారు.



ఓమన్ దేశంలో బలవన్మరణానికి పాల్పడిన సోదరుడి మృతదేహాన్ని రప్పించాలంటూ సిఎం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న మృతుని సోదరుడు హరీశ్

## 'ఓమన్ నుంచి సోదరుడి మృతదేహాన్ని రప్పించండి'

**హైదరాబాద్(బేగంపేట), జూన్ 20, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం హాస కొత్తూరుకు చెందిన జుంబారత్ అన్వేష్ (27) ఓమన్ దేశంలోని బురైమిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన గురించి తెలుసుకున్న అతని కుటుంబసభ్యులు ఓమన్ నుంచి మృతదేహాన్ని త్వరగా ఇండియాకు తెప్పించాలంటూ మృతుని సోదరుడు హరీశ్ శుక్రవారం సిఎం ప్రజాభవన్‌లోని ప్రవాసీ ప్రజావాణిలో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, మాజీఎమ్మెల్యే అనిల్‌ఈరవత్రి, రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ మంద భీంరెడ్డిలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. స్పం దించిన ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి సిఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ వి.శేషాద్రితో మాట్లాడారు. మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీతో సంప్రదించి మృతదేహాన్ని తెప్పించాలని కోరారు.

## అర్చక ఉద్యోగ సంక్షేమ నిధికి చెక్ అందించిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** దేవాదాయ శాఖలో కొన్ని సంవత్సరాల తరబడి పని చేస్తున్న అర్చకులు, ఉద్యోగుల జీవితాల్లో రాష్ట దేవాదా యశాఖ మంత్రి కొండాసురేఖ ఆశలు నింపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల దీర్ఘకాలిక కోరికను నెరవేర్చారు. అన్ని ఆలయాల్లో సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న అర్చక, ఉద్యోగ సంక్షేమ నిమిత్తం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేశారు. గురువారం రాష్ట దేవాదా యశాఖ మంత్రి కొండా సురేఖ, ఎండో మెంటు డైరెక్టర్ వెంకటరావు తదితర అధికారులతో అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి చెక్‌ను అందజేశారు. 18 మంది ఉద్యోగులకు అర్చక సంక్షేమ నిధి ట్రస్టు ద్వారా గ్యాట్యూటీ, మెడికల్ సాయం అంద జేశారు. రూ. 32 లక్షల చెక్కును ఉద్యోగులకు మినిస్టర్ కొండా సురేఖ ఇచ్చారు. విడివిడిగా వారికి ఆర్డర్ కాపీలు అందజేశారు. అనంతరం రిటైర్డయిన ఉద్యోగులను మంత్రి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... అర్చక, ఉద్యోగుల సంక్షేమం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

ఈ సంక్షేమ ట్రస్టు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలో గల సహాయ కమీషనర్ స్థాయి వరకు గల దేవాలయాలలో పని చేసే సుమారు 13,700 మంది అర్చకులు, ఇతర ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందని ఆమె చెప్పారు. అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యుటీ ఇవ్వడం జరుగుతుం దన్నా రు. ధూపదీప నైవేద్య అర్చకులకు మరణా నంతరం చెల్లించు గ్రాట్యుటి నిర్ధారించినట్లు చెప్పారు. మరణానంతరం చెల్లించు ఎక్స్ గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం చెల్లింపు ఈ నిధి ఉపయోగపడు తుందన్నారుఈ నిధి కింద ఉద్యోగులకు. మెడికల్ రీయింబర్స్ మెంట్, వివాహ నిమిత్త పథకం, ఉపనయన పథకం, గృహ నిర్మాణ, కొనుగోలు, మరమ్మత్తుల నిమిత్త పథకం, విద్యాపథకం, విధులు నిర్వహించలేని వికలాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సహాయ పథకం అందజేయడం జరుగుతుం దన్నారు. యేళ్ల తరబడి పెండింగ్ ఉన్న సమస్య ను తీర్చినందుకు మంత్రి కొండా సురేఖకు ధన్య వాదాలు. మంత్రి తమకు కొండంత సాయం చేశా రు. వివిధ పథకాలలో రెగ్యులర్ అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యుటి పథకానికి గత నెల 28న అర్చక సంక్షేమ బోర్డు ద్వారా గ్రాట్యుటీ రూ 4.00 లక్షల నుండి రూ 8.00 లక్షలకు పెంచడం హర్షణీయం. ఈ గ్రాట్యుటీ మొత్తత్తాన్ని సదరు ఉద్యోగి బ్యాంకు ఖాతాలో ఏక మొత్తంలో వారి సర్వీసు కాలానికి లోబడి చెల్లించడం చాలా సంతోషకరమన్నారు. ఎవరైనా అకాలం చనిపోతే, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ20,000/ల నుండి రూ 30,000/లకు పెంచడం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం ముందు అభ్యర్థుల ఆందోళన చేస్తున్న దృశ్యం

## వ్యవసాయ వర్సిటీలో అభ్యర్థుల ఆందోళన

### సమాచారం లేకుండా ఇంటర్వ్యూలు వాయిదా

### రిజిస్ట్రార్ హామీతో నిరసన విరమణ

**హైదరాబాద్ (అత్తాపూర్) జూన్ 20, ప్రభాతవార్త:** వ్యవసాయ విశ్వవిద్యాలయం హాస్టళ్లకు అసిస్టెంట్ వార్డెన్ పోస్టుల భర్తీ కోసం చేపట్టిన ఇంటర్వ్యూలు ఉద్రిక్తతకు దారితీసింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం హాస్టళ్లకు సంబంధించిన అసిస్టెంట్ వార్డెన్ ఉద్యోగాలకు మహిళలకు 10, పురుషులకు 10 నోటిఫికేషన్ విడుదల చేయగా వివిధ జిల్లాలకు చెందిన అభ్యర్థులు నమోదు చేసున్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో వార్డెన్ పోస్టులకు ఇంటర్వ్యూలు ఉన్నట్లు తెలపడంతో పెద్దఎత్తున వివిధ జిల్లాలను నుండి పిల్లలతో కలిసి అభ్యర్థులు తరలివచ్చారు. అయితే అధికారులు ఇంట ర్వ్యూలు వాయిదా వేసినట్లు నోటీసు బోర్డు పెట్టడంతో పరిపాలన భవనం అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా వాయిదా వేస్తారంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీ సులు పెద్దఎత్తున మోహరించారు. ఎసిపి శ్రీనివాస్‌జోక్యం చేసుకొని అభ్యర్థులకు సర్దిచెప్పిన వినకపోవడంతో మళ్లీ నోటిఫికేషన్ ఇస్తామని ఎవ్వరూ కూడా ఆందోళన చెందాల్సి అవసరం లేదని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఆయన హామీ ఇవ్వడంతో అభ్యర్థులు నిరసన విరమించారు.

## ఇంజినీరింగ్ కోర్సులు, ఉపాధిపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన

### నేడు జెఎన్‌టియులో పారిశ్రామిక నిపుణులు, విద్యారంగ నిపుణులతో సమావేశం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరాల నుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నేడు(శనివారం) అవగాహన కల్పించనున్నారు. ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. వాటి మూలంగా లభించ బోయే ఉపాధి మార్గాలపై అవగాహన కల్పించనున్నారు. ఇంజనీరింగ్ ప్రవే శాల కోసం నిర్వహించే ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. అందులో భాగంగా కూకట్‌పల్లిలోని జేఎన్‌టియు క్యాంపస్‌లో నేడు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జేఎన్‌టియు, ఉన్నత విద్యా మండలి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. ప్రతి ఏడాది కూడా ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ హాజరయ్యే విద్యార్థులు కౌన్సెలింగ్ సందర్భంగా ఇబ్బందులు పడుతున్నారని భావించిన ఉన్నత విద్యా మండలి ఈ నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరాలనుకునే వారికి కౌన్సెలింగ్‌పై అసలు అవగాహన లేకపోవడంతో.. వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మాక్ కౌన్సెలింగ్‌ను నిర్వహించి అవగాహన కల్పించనున్నారు. ఇందుకు విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి అవకాశం కల్పించగా సుమారు 1000 మంది వరకు రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్టు తెలిసింది. ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రధానంగా కంప్యూటర్, ఏఐ కోర్సులు కాకుండా కోర్ కోర్సులైన సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్ వంటి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరితో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఏ మేరకు ఉంటాయనేది విద్యారంగ నిపుణులతోపాటు పారిశ్రామిక నిపుణులతో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అవగాహన కల్పించిన అనంతరం విద్యార్థులకు యూనివర్సిటీ క్యాంపస్‌లోని వివిధ కోర్సులకు సంబంధించిన లాబరేటరీలను చూసే అవకాశం కల్పించారు. ల్యాబ్‌లతోపాటు లైబ్రరీలను చూపించాలని జేఎన్‌టియు అధికారులు నిర్ణయించారు.

# పోలవరంతో భద్రాచలానికి ముప్పు

### ఆ ఐదు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలానికి ముప్పు ఉందని చంద్ర బాబు అక్రమంగా ఏడు మండలాలు తీసుకున్నా రని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ చాలా సమ స్యలు ఎదుర్కొంటుందని ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావే శానికి కవిత ముఖ్యఅతిధిగా హాజరై ప్రసం గించారు. పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వారంతా తెలం గాణలో ఉండాలనుకుంటున్నారన్నారు. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలం గాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సీఎంలతో నిర్వహించే సమా వేశంలో ప్రధాని మోడీ ఈ అంశాన్ని చర్చించాలి. ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని కవిత డిమాండ్ చేశారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని లేదంటే ఏ ఒక్క ఏడాదిలోనైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి భూములు వెయ్యి ఎకరాలు ఉందని వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకి పోయిందని, దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని తెలిపారు. దీంతో అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందని ఆరోపించారు.

భద్రాచలం దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందని 2014లో ప్రధాని మోదీ మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను అన్యాయంగా ఆమోదించారన్నారు. అంతేకాకుండా లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీ అప్ప జెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను, ఆ ప్రాజెక్టును లాక్కు న్నారని అన్నారు.




ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరే కమని అప్పుడే పార్లమెంటులో తామంతా గళమెత్తామని గుర్తు చేశారు.

బీఆర్ఎస్ పార్టీ సభ్యులందరం పార్లమెంటులో మాట్లాడామని కానీ కాంగ్రెస్ సభ్యులు మాత్రం ఏం పట్టనట్టు వ్యవహరించారని విమర్శించారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా కాలేదని మండిపడ్డారు. పోల వరం స్పిల్‌వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కు లకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని భద్రాచలం రామా లయం మునిగిపోయే ప్రమాదంలో ఉందన్నారు.



విద్యార్థి నిరుద్యోగ మహాధర్నాలో అభివాదం చేస్తున్న వివిధ పార్టీల నేతలు

## రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేసేదాకా పోరాడుదాం

### మహాధర్నాలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసే వరకు పోరాడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డిలు స్పష్టం చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వేలాది మంది నిరుద్యోగులు తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, జనార్దన్‌ల ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నిరు ద్యోగులపై దృష్టి పెట్టాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే ప్రభుత్వానికి ఎటువంటి నష్టం లేదని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ వయసు పెంచి, నిరుద్యోగులకు అన్యాయం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన బీజేపీ అనేక పోరాటాలు చేసిం దని, భవిష్యత్తులో కూడా నిరుద్యోగుల పక్షాన బీజేపీ పోరాడుతూనే ఉంటుం దని, ఎల్లప్పుడూ నిరుద్యోగులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# నీళ్లు పదంతోనే బిఆర్ఎస్ రాజకీయాలు

### మాజీ సిఎం కెసిఆర్ కారణంగానే బనకచర్ల పంచాయితీ షురూ: ఎంపి చామల

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** నీళ్లు అనే పదంతో బిఆర్ఎస్ రాజకీయం చేసింది ఇప్పటికీ రాజకీయాలు చేస్తూ లబ్దిపొందేందుకు కుట్రలు చేస్తున్నదని గోదావరి జలాలు పెన్నాబేసిన్‌కు తరలించే ఆలోచన ఆంధ్రప్రదేశ్ పాలకులకు కల్పించేందే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావే అని ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో శుక్ర వారం మాట్లాడతూ హరీశ్‌రావు వాళ్ల మామ కెసిఆర్‌ను విలన్ చేసే ప్రయ త్నం చేస్తున్నాడని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలం గాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని ఆయన వివరించారు. 2016 సిడబ్ల్యుసి మీటింగ్ లో కేసీఆర్ ఏం మాట్లాడారో చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ కి ఉన్న అపారజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయింది జగన్ రెడ్డితో నాలుగు సార్లు మంతనాలు జరిపి తెలం గాణ నీళ్లకు అన్యాయం చేసింది కేసీఆర్ అని అన్నారు. హరీష్ వైఖరి వల్లే ఆంధ్రప్రదేశ్ నేతలు బనకచర్లకు నీళ్లు తర లించుకుందామనే ఆలో చన చేశారన్నారు. గోదా వరి జలాలపై గొంతు చించుకునే బిఆర్ఎస్ నేతలు కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని అన్నారు. హరీష్ రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని అన్నారు. బిఆర్ఎస్ నేతలు సీఎం కుర్చీలో రేవంత్ ను చూడలేకపోతున్నారని ఆయన విమర్శించారు. నది జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ తెలుసుకోవాలని కోరారు. నీళ్ళ అంశంపై తనకి తన మామకి తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటున్నారు. తెలం గాణ నీటిని ఆంధ్రకు దారాదత్తం చేసిందే కెసిఆరే అని ఆయన అన్నారు. హరీశ్ సాగునీటి శాఖ మంత్రిగా ఉన్న పుడే ఈ పంచాయితీ మొదలైందని అన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీం కోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన రేవంత్ కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చని ఆయన వివరిం చారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మానం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారని గుర్తుచేశారు.






## సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 272

**హైదరాబాద్(బేగంపేట), జూన్ 20, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 272 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీ ణాభివృద్ధి శాఖ కు సంబంధించి 83 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబం ధించి 72 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 28 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సం బంధించి 21 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 2 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 78 దరఖాస్తులు అందినట్లు అధికా రులు తెలి యజేసారు. సిఎం ప్రజావాణీ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దర ఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# బనకచర్లపై హరీశ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

### శాసనమండలి సభ్యుడు అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** గోదావరిలో 3000 టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయని కెసిఆర్‌కు ఎవరు చెప్పారు.. మిగులు జలాల ప్రాతి పదికన ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వొద్దని హరీశ్‌రావు ఎందుకు ఆరోజు డిమాండ్ చేయడం లేదని శాసన మండలి సభ్యుడు అద్దంకి దయాకర్ ప్రశ్నిం చారు. సిఎల్‌పి మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ తెలంగాణకు చేసిన తప్పులను సరిదిద్దుకోవడానికి హరీశ్‌రావు బనకచర్ల పైన మాట్లాడు తున్నాడని విమర్శించారు. హరీశ్‌రావువి పిచ్చిప్రేలాపలని అభిప్రాయపడ్డారు. తెలంగాణ మీ అయ్య జాగీరు అని కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు ఆ నాడు ఒప్పుకున్నారా అని దయాకర్ నిలదీశారు. తెలంగాణ మీ అయ్య జాగీరు అని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేటీఆర్ మాట్లాడాడా అని అన్నారు. రోజా ఇంట్లో రొయ్యల పులుసు తిని నోటికొచ్చినట్లు కెసిఆర్ మాట్లాడలేదా, కెసిఆర్ ఆనాడు తెలంగాణ ముఖ్యమంత్రిగా మాట్లాడాడా లేక రాయలసీమ ముఖ్యమంత్రి అనుకున్నాడా అని దయాకర్ అడిగారు. జగన్ తో కెసిఆర్ ఎందుకు స్నేహం చేశాడు.. నాలుగుసార్లు ఎందుకు ప్రగతి భవన్ కు పిలిచాడు తెలంగాణ జలవనరులను తాకట్టుపెట్టి ఇప్పుడు నీతి వాక్యాలు చెబుతున్నారని అన్నారు. బనకచర్లపైన కేసీఆర్ ఎందుకు నోరువిప్పడం లేదని ప్రశ్నించారు. బేసిన్లు లేవు బేషజాలు లేవని కేసీఆర్ ఆనాడు ఇష్టానుసారంగా మాట్లాడలేదా అని గుర్తుచేశారు. బనకచర్లకు అవకాశం ఇచ్చిందే కెసిఆర్ అని ఆయన అన్నారు. ఆనాడు కళ్లు మూసుకొని కూర్చున్నాడని, అపెక్స్ కౌన్సిల్ సమావేశం రెండుసార్లు జరిగితే కెసిఆర్ హాజరు కాలేదని ఆరోపించారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీల వాటాకు కేసీఆర్ ఆనాడు ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు. జలవనరుల విషయంలో తెలంగాణకు అన్యా యం చేసిందే హరీష్ రావు అని ఆయన చెప్పారు. కృష్ణా జలాలు ఆంధ్రాకు, గోదావరి జలాలు తెలంగాణకు అన్నట్లు ఆనాడు కేసీఆర్ వ్యవహా రించారని గతం గుర్తుచేసుకున్నారు. తెలంగాణకు నష్టం జరిగితే మేం ప్రశ్నించి తీరుతా మ

ని తెలిపారు. తెలంగాణకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలపై చర్చించాలని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతున్నామని అన్నారు. హరీశ్‌రావుకు బేసిన్లు కనీసం బేసిక్స్ కూడా తెలియవు. తెలంగాణ కు జల ద్రోహం చేసిన దొంగలు బీఆర్ఎస్ నాయకులు అని ఆరోపించారు. ఆ దొంగ లకు బాస్ హరీశ్‌రావు అని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ ఈ రాష్ట్రానికి అవసరమా? అని ఆయన అడిగారు. ప్రాజెక్టుల పేరు మీద బ్యాగ్ లు మోసుకుపోయింది.

# 'మెగా157' ముస్సోరీ షెడ్యూల్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ మెగా157. చిరంజీవి సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి



అర్చన సమర్పిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. తాజాగా మేకర్స్ ముస్సోరీ షెడ్యూల్ పూర్తి చేశారు. ఈ షెడ్యూల్‌లో చిరంజీవి, నయనతార మీద కీలక సన్నివేశాలు షూట్ చేశారు. ఈ సన్నివేశాలు సినిమాలో హైలెట్‌గా ఉండబోతున్నాయి. కమర్షియల్ ఫార్మాట్లలో హిలేరియస్ ఎంటర్ టైనర్స్ చిత్రాలను రూపొందించడంలో మాస్టర్ అయిన అనిల్ రావిపూడి ప్రమోషనల్ కంటెంట్‌ను రూపొందించడంలో స్పెషలిస్ట్. ఇప్పటివరకు మెగా157 ప్రతి ప్రమోషనల్ వీడియోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటివలే ముస్సోరీ షెడ్యూల్ నుంచి రిలీజ్ చేసిన వీడియోలో చిరంజీవి వింటేజ్ అవతార్‌లో అలరించారు. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్.కృష్ణ, జి.ఆది నారాయణ కో రైటర్స్. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. మెగా157 మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్ సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి నిర్మాతలు: సాహు గారపాటి సుస్మిత కొణిదెల, బ్యానర్లు: షైన్ స్క్రీన్స్: గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్, సమర్పణ: శ్రీమతి అర్చన, సంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ: సమీర్ రెడ్డి ప్రొడక్షన్ డిజైనర్: ఎ.ఎస్.ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, రచయితలు: ఎస్కృష్ణ, జి ఆదినారాయణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎస్ కృష్ణ.

# 'పెద్ది' నుంచి దివ్యేందు శర్మ స్పెషల్ బర్త్‌డే పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో పెద్ది భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మీర్జాపూర్ సిరీస్ ఫేమ్, బాలీవుడ్ స్టార్ యాక్టర్ దివ్యేందు శర్మ కీలక పాత్ర చేస్తున్నారు. ఈ రోజు మేకర్స్ ఆయనకి బర్త్ డే విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో రామ్ బుజ్జి అనే ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు దివ్యేందు శర్మ. క్రికెట్ బంతిని ఎగరేస్తూ ఇంటెన్స్ లుక్‌లో కనిపించి దివ్యేందు శర్మ పోస్టర్ అదిరిపోయింది. దివ్యేందు శర్మను రామ్ బుజ్జిగా పరిచియం చేసిన పోస్టర్‌కి సోషల్ మీడియాలో ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. పెద్దిలో రామ్ బుజ్జి క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుండబోతోంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మ్యాసీవ్ సెట్లో హైఆక్టేన్, హై బడ్జెట్‌తో ఓ భారీ ట్రైన్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తున్నారు. ఈ మైండ్‌బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రానికి స్టార్ డివోపీ ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటర్. వినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ చేశారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

తారాగణం: రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బుచ్చి బాబు సానా సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, బ్యానర్: వృద్ధి సినిమాస్, నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సంగీతం: ఎఆర్ రెహమాన్, డిఒపి: ఆర్ రత్నవేలు ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్: ఫస్ట్ షో పీఆర్వో: వంశీ శేఖర్.



# 'వార్2' చాలా సమయం పట్టింది: అయాన్ ముఖర్జీ

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం వార్2. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ ఫ్రాంచైజీలో భాగంగా రూపొందుతోన్న ఈ ఆరవ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్ బస్టర్ చిత్రాలను రూపొందిస్తోన్న వైఆర్ఎఫ్ లేటెస్ట్ మూవీ వార్ 2 గురించి చిత్ర దర్శకుడు అయాన్ మాట్లాడుతూ పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఇండియన్ సినిమాలో ఐకానిక్ స్టార్స్ అయిన హృతిక్, ఎన్టీఆర్ మధ్య సంఘర్షణ అనేది అందరినీ ఆకర్షించేలా కథను రూపొందించటంలో తాను ఎక్కువగా సమయాన్ని వెచ్చించినట్లు ఆయన పేర్కొన్నారు. అయాన్ ముఖర్జీ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ఇష్టపడిన వార్ సినిమాకు కొనసాగింపుగా ఫ్రాంచైజీని రూపొందించటం, దానిపై నాదైన ముద్ర వేయాలనుకుని కష్టపడటాన్ని ఓ పెద్ద బాధ్యతగా భావిస్తాను. వార్2ను డైరెక్ట్ చేసేటప్పుడు నా తొలి చిత్రాన్ని డైరెక్ట్ చేసినట్లే భావించాను. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీలో మన సినిమా అనేది భాగమయ్యేలా చూసుకోవాలి. లేకపోతే ఆనందం ఉండదు. ఆల్ రెడీ బ్లాక్ బస్టర్ అయిన సినిమాను ముందుకు తీసుకెళుతున్నప్పుడు దానికంటూ సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. వారితో పాటు దేశంలోని ఇద్దరి సూపర్ స్టార్స్ ఫ్యాన్స్‌ను ఈ జర్నీలో భాగం చేయాలి. నిజాయతీగా చెప్పాలంటే ఓ దర్శకుడిగా ఇలాంటి భావనను కలిగించటానికి పూర్తిగా నిమగ్నమయ్యాను. ప్రేక్షకులకు ఓ సరికొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా వార్2 చిత్రాన్ని రూపొందించాం. ఎన్టీఆర్, హృతిక్ మధ్య ఉండే సంఘర్షణ అనేది అందరికీ కనెక్ట్ అయ్యేలా కథను, అందుకు తగినట్టు యాక్షన్ సన్నివేశాలను రూపొందించాం. ఇండియన్ సినిమాలోని ఇద్దరు బిగ్గెస్ట్ స్టార్స్ ఒకచోటికి చేరేలా వార్2 సినిమా చేసింది. వీరిద్దరి కలయికలో సినిమా ఎలా ఉంటుందోనని అభిమానులు, ప్రేక్షకులు ఎగ్జయి టెడ్‌గా ఉంటారో, వారి అంచనాలేంటో తెలుసు. అలాంటి వారు థియేటర్స్‌కు వచ్చినప్పుడు వారికి లైఫ్ టైమ్ ఎక్స్‌పీరియెన్స్‌లా ఈ సినిమా ఉండాలనే ఆలోచించి రూపొందించాం అన్నారు. ఇండియన్ సినిమా సెలబ్రేషన్ చేసుకునేలా వార్2 చిత్రాన్ని తెరకెక్కించాం. హృతిక్, ఎన్టీఆర్ కలయికలో గూజ్ బమ్స్ తెప్పించే సన్నివేశాలతో గొప్ప థియేట్రికల్ అనుభవాన్ని ఈ సినిమా అందిస్తుంది. వార్ 2 సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్ కానుంది.





# బ్రాహ్మణ మిత్రులందరికీ నా నమస్సులు: మంచు విష్ణు

గత కొద్ది కాలంగా విష్ణు మంచు కథానాయకుడిగా నటించిన కన్నప్ప చిత్రం మీద జరుగుతున్న దుష్ప్రచారాన్ని చూసి సినిమాకి మాటల రచయితగా పనిచేసిన నా మనసుకి ఆవేదన కలిగి, కొన్ని విషయాలు మీతో చెప్పదల్చుకున్నాను. నా పేరు ఆకెళ్ళ శివప్రసాద్, బ్రాహ్మణుడిని. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ ముకేష్ కుమార్ సింగ్ కూడా ఉత్తర భారత దేశానికి చెందిన బ్రాహ్మణులు. టీవీ సీరియల్గా మహాభారతాన్ని అత్యద్భుతంగా తీసిన దర్శకులు. ఈ చిత్రంలో బ్రాహ్మణులని గానీ, ఏ ఇతర కులాల వారిని గానీ కించపరచలేదు. అలాగే ఇదివరకు కన్నప్ప చరిత్ర మీద వచ్చిన చిత్రాలలో కన్నడ కంఠీరవ శ్రీ రాజ కుమార్ గారు నటించిన శ్రీ కాళహస్తి మహత్యం, శ్రీ కృష్ణంరాజు గారు నటించిన ఖిభక్త కన్నప్పఖి చిత్రాలలో గుడిలో ప్రధాన పూజారి మహదేవ శాపాత్రని మహా శివ భక్తుడి పాత్రగా చాలా ఉన్నతంగా తీర్చిదిద్దారు. రేపు సినిమా చూశాక, ప్రేక్షకులందరికీ ఆ విషయం అర్థమవుతుంది. మరో విషయం ఏమిటంటే.. ఈ చిత్ర కథని రాస్తున్నప్పుడే కాకుండా, చిత్రాన్ని పూర్తి చేశాక కూడా పరమ పవిత్రమైన శ్రీ కాళహస్తి దేవస్థానం ప్రధాన అర్చకులకి చూపించారు. వారు చిత్రం ఎంతో ఉన్నతంగా వుందని ప్రశంసించి, శ్రీ మోహన్ బాబుని, శ్రీ విష్ణుని వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఇక ఈ చిత్రంలో పాటని రాసిన శ్రీ రామజోగయ్య శాస్త్రితో పాటు ఎందరో బ్రాహ్మణులు వివిధ శాఖలలో పనిచేసారు.



ఇంకొక విషయం... ఏ వర్గం వారిని కించపరచడానికి, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, ఎన్నో వ్యయ ప్రయాసలను భరించి చిత్రాన్ని నిర్మించవలసిన అవసరం ఎవరికీ లేదు. చివరగా, కన్నప్ప చిత్రం ఇంకా విడుదల కాకుండానే ఏవేవో వదంతులు పుట్టించి, దుష్ప్రచారం చేస్తున్న వారి విషయం ఆ పరమేశ్వరుడే చూసుకుంటాడు.

# 'విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్' ట్రైలర్ విడుదల

భారతదేశపు ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ జీ5 తన వీక్షకులు, సబ్ స్క్రైబర్ల కోసం ఎప్పుడూ అద్భుతమైన వినోదాన్ని అందిస్తూ ఉంటుంది. తెలుగులో విజయవంతమైన ఒరిజినల్ షోలు, చిత్రాలతో ఆకట్టుకునే జీ5 ఇప్పుడు విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్ అనే ఇంట్రెస్టింగ్ సిరీస్‌తో అలరించబోతోంది. సోషల్ మీడియా సెన్సేషన్ అభిజ్ఞ వూతలూరు ప్రధాన పాత్రలో నటించిన విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్ సిరీస్‌కు పోలూరు కృష్ణ దర్శకత్వం వహించారు. సౌత్ ఇండియన్ స్క్రీన్స్ బ్యానర్‌పై రేజు శ్రీరామ్ ఈ సిరీస్‌ను నిర్మించారు. ఈ సిరీస్ జూన్ 27న ప్రత్యేకంగా జీ5లో ప్రీమియర్ కానుంది. ఈ క్రమంలో తాజాగా విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. విరాటపాలెం గ్రామంలో ఓ శాపం ఉంటుంది. ఆ ఊర్లో ఏ పెళ్లి జరిగినా సరే మరుసటి రోజు పెళ్లి కూతురు చనిపోతుంటుంది. అలా పదేళ్లుగా ఆ ఊరిని శాపం పట్టి పీడిస్తుందని ప్రజలు నమ్ముతుంటారు. అలాంటి ఊరికి లేడీ కానిస్టేబుల్ మీనా (అభి) వస్తుంది. ఊరి ప్రజల మూఢ నమ్మకాన్ని, ఆ ఊరి రహస్యాల్ని పటా పంచెలు చేయడానికి పెళ్లికి రెడీ అవుతుంది మీనా. ఆ తరువాత ఏం జరిగింది? అసలు ఈ మరణాల వెనుకున్న ఉన్నది ఏంటి? కానిస్టేబుల్ మీనా నిజాన్ని ఊరి ప్రజలకు తెలిసేలా చేసిందా? లేదా? అనే ఆసక్తికరమైన ప్రశ్నలు తలెత్తేలా ట్రైలర్‌ను కట్ చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను చూస్తే వాతావరణం అంతా కూడా 80వ దశకానికి చెందినట్టుగానే కనిపిస్తోంది. నటీనటుల కట్టూ బొట్టూ, మాట తీరు, విజువల్స్ అన్నీ కూడా ఆ కాలానికి తీసుకెళ్లినట్టుగా అనిపిస్తున్నాయి. మ్యూజిక్, విజువల్స్ ఈ సిరీస్‌కు ప్రధాన ఆకర్షణ కానున్నాయని పిస్తోంది. విరాటపాలెం: పిసి మీనా రిపోర్టింగ్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షించే ఎడ్జ్ ఆఫ్‌దిసీట్ థ్రిల్లర్ అని అర్థం అవుతోంది.



# 'కరుప్పు' టైటిల్ లుక్ అదుర్స్

సూర్య తన మాగ్నమోపస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ సూర్య45 కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపారు. తమిళ, తెలుగు, హిందీ చిత్ర పరిశ్రమలలో అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించడం ద్వారా పేరును తెచ్చుకున్న నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఈ చిత్రానికి కరుప్పు అని టైటిల్ పెట్టారు. దర్శకుడు ఆర్జే బాలాజీ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ లుక్‌ను రిలీజ్ చేశారు. టైటిల్ పోస్టర్ పవర్ ఫుల్‌గా కనిపిస్తోంది, సూర్య చేతిలో కత్తి పట్టుకుని, అతని వెనుక ఒక దేవత ఉన్నట్లుగా ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. సినిమా యాక్షన్‌తో నిండి ఉంటుందని, సూర్య వైల్డ్‌పాత్రలో కనిపిస్తాడని పోస్టర్ ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన చిత్రాల్లో కరుప్పు అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. మంచి ఎంటర్ టైనర్‌లను తీసే ఆర్జే బాలాజీ బడ్జెట్, విజన్. స్టార్ కాస్ట్‌పరంగా కరుప్పుతో నెక్స్ట్‌లెవల్‌కి వెళ్తున్నారు. రెండు దశాబ్దాల తర్వాత సూర్య, త్రిష కృష్ణన్ తిరిగి ఈ చిత్రంలో జోడిగా నటిస్తున్నారు. ఇద్దరూ తమ మునుపటి చిత్రాలతో పోలిస్తే భిన్నమైన మేకోవర్‌లో కనిపిస్తారు. ఈ చిత్రంలో ఇంద్రన్స్, నట్టి, స్వాసిక, అనఘ మాయ రవి, శివద, సుప్రీత్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# 'నాగబంధం' నుంచి సాంగ్ రిలీజ్

యంగ్ హీరో విరాట్ కర్ణ, అభిషేక్ నామా దర్శకత్వం దర్శకత్వంలో ఎన్ఐకె స్టూడియోస్ బ్యానర్‌లో కిషోర్ అన్నపురెడ్డి అభిషేక్ పిక్చర్స్‌తో కలిసి నిర్మించిన పాన్ ఇండియా ఫిలిం నాగబంధం చేస్తున్నారు. లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు. ప్రీలుక్, ఫస్ట్ లుక్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. విరాట్ కర్ణ పాత్ర కోసం పూర్తిగా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. వైల్డ్ అవాతర్‌లో కనిపించిన అతని జిమ్ ఫోటోలు సినిమా కోసం అతని అంకితభావాన్ని చూపించాయి. సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ప్రస్తుతం, మేకర్స్ ఒక కీలకమైన సన్నివేశాన్ని, ఒకపాటను భారీ సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన అనంత పద్మనాభ స్వామి ఆలయం సెట్‌లో చిత్రీకరించారు. అద్భుతంగా నిర్మించిన ఈ సెట్ సందర్శించి మీడియాను సర్ ప్రైజ్ చేసింది. కేరళలోని అసలు దేవాలయానికి కచ్చితమైన ప్రతిరూపంగా కనిపిస్తోందని ఎంతోమంది ప్రశంసించారు. ఈ పాటలో ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య పర్యవేక్షణలో విరాట్ కర్ణతో పాటు 5000 మంది నృత్యకారులు పాల్గొంటున్నారు. ఈ అద్భుతమైన సీక్వెన్స్ ఎప్పటికీ గుర్తుండిపోయేలా వుంటుంది. ఒక్క ఎపిసోడ్‌కే రూ. 10 కోట్లు బడ్జెట్ కేటాయించారు. నాగబంధం ఒక విజువల్ స్పెక్టకిల్‌గా ఉండబోతోంది. ఈ ఎపిసోడ్ కోసం వేసిన భారీ సెట్, అంతే స్థాయిలో నిర్మాణం టాక్ అఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్స్‌గా నటిస్తుండగా..జగపతిబాబు, జయప్రకాశ్, మురళీ శర్మ, బీఎస్ అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియన్ ఫిల్మ్ నాగబంధం పురాణ ఇతిహాసాల నుంచి తీసుకున్న కథాంశాన్ని మిళితం చేస్తూ పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుంచి ప్రేరణ పొంది, ఆధ్యాత్మిక సాహసోపేతమైన ఇతివృత్తాలతో వుంటుంది. ఈ పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టిసారించి, భారత దేశంలోని విష్ణు దేవాలయల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధంలో అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రానికి సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పనిచేస్తున్నారు. అభే సంగీత దర్శకుడు. కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్ రాశారు.





# విశ్వభాష సంగీతం




సంగీతానికి ప్రత్యేకంగా ఓ రోజు ఎందుకు కేటాయించారో తెలుసా? సంగీతం, నృత్యం, చిత్ర లేఖనం, ఇలా లలిత కళలు ఐదు. కానీ మిగతా వాటికి భిన్నమైన దారి సంగీతానిది. సంగీతానిది ఎలాంటి ఎల్లలూ, హద్దులూ లేవని విశ్వభాష. సంగీతం మనసుకు హాయిని కలిగిస్తుంది కొన్ని రకాల అనారోగ్యాలను తొలగిస్తుంది.

ముఖ్యంగా మానసిక ఆరోగ్యానికి సంగీతంతో చికిత్స చేయవచ్చు. జూన్ 21న ప్రపంచ సంగీతం దినోత్సవం. ఈ సందర్భంగా సంగీతం మనిషి జీవితంతో ఎంతగా పెనవేసుకుని పోయిందో, అన్ని రోజులూ మన వీనులకు విందుగావించే సంగీతానికే ప్రత్యేకంగా ఓ రోజుంటూ కేటాయించారు. మనకు నచ్చన పాట లేదా మనకు హత్తుకునే సంగీతం విన్నప్పుడు మనకు తెలీకుండానే ఒక రకమైన తన్మయత్వం కలుగుతుంది. ఎప్పుడైనా కాస్త డీలా పడినట్లు, ఒత్తిడికి లోనైనట్లు అనిపించినప్పుడు ఒక మంచి పాట, వీనుల విందైన సంగీతం వింటే ఒత్తిడి మొత్తం ఎగిరిపోతుంది. ఎంతో సాంత్వన లభిస్తుంది. నూతనోత్తేజం కలుగుతుంది. ఇక సంతోష సమయాలలో ఐతే చెప్పనక్కరేల్లదు. పెళ్లి వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో ఉరకలెత్తించే, హుషారు కలిగించే సంగీతం, పాటలు వాతావరనాన్ని మరింత సందడిగా ఆహ్లాదంగా మారుస్తాయి. మొత్తంగా సంగీతాన్ని ఇష్టపడని సంగీతానికి పరవశించని వారంటూ ఉండరంటే అతిశయోక్తి కాదేమో!

సంగీతం.. సార్వజనీయం.... పొత్తిళ్లలోని పాపాయి ఉంగా ఉంగా అని చేసి శబ్దంలో ఉంది సంగీతం. తల్లి తన బిడ్డను ఊయలలూపుతూ పాడే లాలిపాటల్లో ఉంది సంగీతం, ఏడుస్తున్న పసిబిడ్డ ఆ ఏడుపు ఆపి హాయిగా కేరింతలు కొట్టేట్లు చేయగల అమ్మలు, బామ్మల జోలపాటల్లో ఉంది సంగీతం, శ్రమైక జీవులు తమకు అలుపు తెలీకుండా పాడుకునే పాటల్లో ఉంది సంగీతం. ఇవన్నీ కూడా ఎలాంటి శాస్త్రీయ పద్ధతిని పాటించక పోయినప్పటికీ ఒక సొగసైన తాళం, రమ్యమైన లయతో సాగుతుంటాయి. మనషులే కాదు ఇతర ప్రాణులకూ ఉంది సంగీత జ్ఞానం. నాగస్వరం విన్న సర్పాలు సొగసుగా నాట్యమాడటం, చైత్రమాసాన లేత మామిడి చివుళ్ల తిన్న కొయిలమ్మ కుహుకుహు రాగమాలపించటం, సంగీతం వింటూ ఆవులు పాలు సమృద్ధిగా ఇవ్వడం మనకు తెలిసిందే. అందుగలడిందులేడని అన్న చందాన ప్రపంచ మంతటా నిండి ఉంది సంగీతం. అందుకే అన్నారు శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగాన రసం ఫణిః అని.

**ఐక్యరాజ్యసమితి ప్రకటన ...** ప్రజల మనస్సుల్లో, ఆలోచనల్లో సంగీతాన్ని నిత్య నూతనంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్య సమితి జూన్ 21ని ప్రపంచ సంగీత దినోత్సవంగా నిర్వహించాలని ప్రతిపాదించింది. దీని ప్రకారం ప్రతి ఏడాది ప్రపంచమంతటా జూన్ 21ని వరల్డ్ మ్యూజిక్ డేగా పాటించాలని ప్రకటించింది. ఇది క్రమంగా అన్ని దేశాలకు, నగరాలకు వ్యాపించి వరల్డ్‌మ్యూజిక్ డేకు ప్రాచుర్యం లభించింది. ప్రపంచ సంగీత దినోత్స వాన్ని 'ఫెట డే లా మ్యూజిక్' అని 'మేక్ మ్యూజిక్ డే' అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో, వరల్డ్ మ్యూజిక్ డే సంబరాలను జరుపుకుంటున్నారు. □

# ప్రశాంతతకు యోగ బలం




**హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయంలో భాగమైన యోగాన్ని శాస్త్రీయంగా క్రోడీకరించిన ఆద్యుడు పతంజలి.క్రీ.పూ.100-500వ శకము మధ్యకాలములో పతంజలి యోగ సూత్రాలను రచించినట్లు పరిశోధనల ద్వారా తెలుస్తోంది. వేదములు, పురాణములు, ఉపనిషత్తులు, రామాయణము, మహాభారతము, భాగవతము, భగవద్గీతలలో యోగా ప్రస్థావన కలదు.**

వాటి నుంచి పతంజలి క్రోడీకరించినవే యోగసూత్రాలు. సూత్రము అంటే దారము. దారములో మణులను చేర్చినట్లుగా యోగ సూత్రాలను పతంజలి ఒకచోట కూర్చి మనకు అందించెను. వాటిలో హఠయోగ ప్రదీపిక, శివ సంహిత ప్రధాన భాగాలు. అంతర్భాగ్కాలెన కర్మ యోగము, జ్ఞానయోగము, రాజయోగము, భక్తియోగము మొదలగునవి హిందూతత్త్వములో భాగాలు. భగవద్గీతలో యోగములు 18 అధ్యాయములుగా విభజించిచెప్పబడినవి. యోగము అనే పదము 'యుజ్' అనే ధాతువు నుండి ఉత్పన్నమైనది. యుజ్ అంటే కలయిక. 'యుజ్యతేఏతదితియోగ', 'యుజ్యతే అనేన ఇతియోగ' వంటి నిర్వచనాల ద్వారా ఏర్పడినది. యోగమనగా ఇంద్రియములను వశపరచుకొని చిత్తమును ఈశ్వరుని యందు లయం చేయుట, ఇంద్రియములను వశపరచ కొనుటకు శారీరిక వ్యాయామ ప్రక్రియలనే లౌకికంగాయోగా అని వ్యవహరించటం జరుగుతోంది. ఇంద్రియ నిగ్రహము కలిగినప్పుడు మనసు ఏకాగ్రతతో ధ్యానసాధన చేసి మోక్షసాధన చేయగలము. ఇటువంటి ఏకాగ్రతతో పరమార్థతత్త్వమునకు త్రోవ చేసుకొని పోవచ్చును. ఆత్మతనలోని గూఢంగా ఉన్న నిజశక్తిని సాధిస్తుంది.ఇలా ఆంతరంగికమైన శిక్షణకుభిన్న మార్గాలున్నాయి. వాటిని వివిధ యోగవిధానాలలో సూత్రకారులు విభజించారు. యోగము అనగాసాధన, అదృష్టము అనే రెండు అర్థాలున్నాయి. భారతీయ తత్త్వశాస్త్రములోని ఆరు దర్శనాలలో 'యోగ'లేదా 'యోగదర్శనము వ్యాయామసాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం.ఇది హిందుత్వ ఆధ్యాత్మిక సాధనలో ఒక భాగము. మోక్ష సాధనలో భాగమైన ధ్యానం, అంతః దృష్టి, పరమానంద ప్రాప్తిలాంటి ఆధ్యాత్మిక పరమైన సాధనలకు పునాది. హఠయోగములో భాగమైన శారీరక ఆసనాలు శరీరారోగ్యానికి, మానసిక వికాశానికి, శరీరధారుఢ్యానికి, ముఖవర్చస్సు ఇనుమడింప చేయటానికి దోహదం చేస్తాయి. మనకిప్రధానంగా ఆరోగ్యమే మహాభాగ్యము కనుకయోగాసనాల గురించి తెలుసుకోవాలి.యోగాసనాలు 15 విధాలుగా ఉన్నాయి. ఓంకారము,



పద్మాసనము, సిద్ధాసనము, గోముఖాసనము, చక్రాసనము, ధనురాసనము, పవన ముక్తాసనము, మకరాసనము, మత్స్యాసనము, భుజంగాసనము, శశాంకాసనము, వజ్రాసనము, ఉదరాకర్షనాసనము, హలాసనము మరియు సర్వాంగాసనము. ఈ విధమైన ఆసనాలు శిక్షణ పొంది నిత్యము సాధన చేసినట్లయితే శరీరధారుఢ్యము, ఆరోగ్యము పొందవచ్చును. అయితే ఇవి శరీరము నంతటిని ప్రభావితము చేసి ఆరోగ్యవంతమైన ఫలితాలిస్తాయి. స్వరసాధన, శుద్ధిక్రియలు, యోగికంగా సూక్ష్మ, స్థూల ఆసనాలు లేక వ్యాయామము లేక అసనాలు ఒకదాని కొకటి సంబంధము కలిగి ఉన్నాయి. ఇవి ఒక క్రమములో చేసినట్లయితే అధిక ప్రయోజనము పొందవచ్చును. మనస్సును కామ క్రోదాదిషడ్వికారముల నుండి దూదరంచేసి బ్రహ్మ లేక పరమేశ్వరునితో జోడించటం యోగాభ్యాసముతోనే సాధ్యపడుతుంది. నిత్యము ఓంకార సాధన చేయాలి. యోగిక స్థూల వ్యాయామము 5 విధాలుగా చేయవచ్చును. సూర్యనమస్కారములు, సర్వాంగపుష్టి, ఉత్కర్షణము, రేఖాగతి, ఊర్ధ్వగతి, హృద్గతి యోగసూనత్రములనే అష్టాంగయోగము అని కూడా వ్యవహరిస్తారు. యోగిక సూక్ష్మ వ్యాయామము 10 విధాలుగా చేయవచ్చును. అవిప్రార్థన, బుద్ధిలేదాధృతి, శక్తివికాసాలు, స్మరణ, మేధాశక్తి నేత్రశక్తి, కర్ణశక్తి, మెడశక్తి, బాహుశక్తి, భుజబంధశక్తి. నిత్యము ఆసనములను క్రమబద్ధముగా చేయుచూ నూరు వసంతాల జీవితము ఆరోగ్యంగా సంతోషంగా జీవించవచ్చును. నిత్యము ఆసనములను క్రమబద్ధముగా చేయుచూ నూరు వసంతాల జీవితము ఆరోగ్యంగా సంతోషంగా జీవించవచ్చును. భారతదేశంలో 21 జూన్ 2016నుంచి యోగా దినోత్సవం జరుపుకుంటున్నాము. ఆరోగ్యమే మనకు ప్రధాన భాగ్యము కనుక ఆరోగ్యంతో ఉంటే అభివృద్ధికి బాటలు వేయాలనే ఆలోచన కలుగుతుంది. అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు.

**- డా.దేవులపల్లిపద్మజ**

# కాటన్ చీరలో అమ్మాయిలు




భారతీయ సంస్కృతి అనగానే 'చీర' తప్పక గుర్తొస్తుంది కదూ! ఇప్పటిదా... ఏళ్లనాటిది. దీనికి ప్రత్యామ్నాయం లేదంటే అతిశయోక్తి కాదేమో. ఇక కాటన్ చీర అదిచ్చే సుతిమెత్తని హాయి అమ్మనీ, బొమ్మలనీ గుర్తు చేస్తుంది. అందుకే ప్రతి అమ్మాయికీ ఓ ఆత్మీయ అనుబంధం... మరవురాని జ్ఞాపకం. అలాగని కాటన్ చీరలో బామ్మలవే అని తోసిపారేయట్లేదు కదా? ఒక్కసారి అలా మెట్రోలో వెళ్లిరండి. ఆఫీసు, ఎక్కడ చూసినా కాటన్ చీరలో మెరిసిపోయే అందమైన యువతులు కనిపించడం మిలీనియల్స్ వెస్ట్రన్ ఫార్మల్స్‌ని కాదని మరీ వీటికే మొగ్గు చూపుతున్నారు. తమను తాము చెప్పుకొనే, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించే మార్గంగా వీటిని అందిస్తుంది. పైగా అందం ముఖ్యంగా ఏ సందర్భానికైనా ఇట్టే అమరిపోతున్నాయి.





# గుడ్లు ఉడకబెట్టిన నీళ్లతో..



గుడ్లు కుక్కర్లో అయితే రాళ్లలా అవుతాయి కనుక.. విడిగానే ఉడకబెడతాం. తర్వాత ఆ నీళ్లను పారబోస్తాం కదా! కానీ అలా వృథా చేయొద్దంటున్నారు పరిశోధకులు. ఎందుకంటే..

✦ జిడ్డు పేరుకున్న వంటింటి గట్టు, గోడలను ఈ నీటితో శుభ్రం చేస్తే మురికి త్వరగా వదులుతుంది.

✦ గుడ్డు పెంకులో క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ విస్తారంగా ఉంటాయి. అందువల్ల గుడ్లు ఉడికించిన నీళ్ల చల్లారాక మట్టిలో పోస్తే నేల సారవంతమవుతుంది.

✦ ఈ నీళ్లతో మొక్కలు బలంగా పెరుగుతాయి. ✦. వీటిని తలకు పట్టించి అరగంట తర్వాత తలస్నానం చేస్తే కుదుళ్ల బలపడతాయి. జుట్టు రాలదు. ✦ గుడ్డుతో పాటు డొల్ల కూడా మేలుచేస్తుందని తెలిశాక ఇక పడేయలేంకదా! □

# టివిని పూర్తిగా నిరోధించలేమా?



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ప్రపంచవ్యాప్తంగా హెచ్‌డిఆర్, టిబి ఒక ప్రధాన ఆరోగ్య సమస్యగా క్షయవ్యాధి నివారణలో అవరోధంగా ఉంది. ఇది ఒక రకమైన క్షయవ్యాధి. ఇది ఐసోనియాజిడ్, రిఫాంపిసిన్ అనే మొదటి లైన్ ఆంటి ట్యూబర్క్యులస్ మందులకి నిరోధకతని కల్గి ఉండే దీన్ని ముద్ర టి.బి. లేదా మల్టీడ్రగ్ రెసిస్టంట్ టివి ఆర్ఆర్ టిబి, ఎమ్‌డిఆర్ టిబి అని అంటారు. ఇది మందులకి నిరోధకత కల్గిన క్షయవ్యాధి కాంప్లెక్స్ యొక్క మైకోబాక్టీరియం జాతి వల్ల ఏర్పడే టి.బి. వ్యాధి ఒక రూపం. ఎందుకంటే ఈ మందులు టిబి క్రిముల్ని చంపలేవు.

ఇది పశ్చిమ, మధ్య ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమ మధ్యధరా ప్రాంతాల్లో అరుదుగా కన్పించినప్పటికి చైనా, భారత్, రష్యా, తూర్పు యూరోప్, మధ్య ఆసియా, దక్షిణాఫ్రికాలో ఎక్కువగా ఉండడం గమనర్హం. క్రొత్త టి.బి. రోగుల్లో 34%, గతంలో టి.బి.కి చికిత్స తీసుకున్న వారిలో 20% మందికి ఎండిఆర్ టిబి ఉన్నట్లు నిర్ధారణ అయింది. వీరిలో 44% మంది మరణిస్తున్నారు. చికిత్స పూర్తిగా తీసుకోకపోవడం వల్ల 1991లో మల్టీఫుల్ డ్రగ్ రెసిస్టెంట్ టిబి అనే క్రొత్త క్షయవ్యాధిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించడమైనది. ప్రపంచవ్యాప్తంగా 410000 మంది ఎంపిఆర్-టిబిని అభివృద్ధి చేశారు.

**కారణాలు :** రోగి పూర్తి చికిత్సని తీసుకోక పోయినప్పుడు రోగి కండీషన్‌ని బట్టి సరైన మోతాదులో మందులు తీసుకోక పోవడం, సరైన మందులు అందుబాటులో లేకపోవడం, నాణ్యత లేని టిబి మందులు, సరైన ప్రిస్క్రిప్షన్ లేకపోవడం, చికిత్సని ముందుగానే ఆపివేయడం, ప్రామాణిక మార్గదర్శకాలు లేకపోవడం, ఎండిఆర్-టిబిని గుర్తించడంలో వైఫల్యం, సమస్యని తీవ్రతరం చేయడానికి. ఎక్కువ సమయం తీసుకోవడం, డ్రగ్ మలాబ్జర్షన్ సెకండరీ రెసిస్టెన్స్ అనేక మందులకి కట్టుబడి ఉండకపోవడం. రోగ నిర్ధారణ సరిగా చేయని కారణం. మొదటిలైన్ చికిత్సకు ప్రతిస్పందని రోగులు, డ్రగ్ సస్సెప్టబిలిటీ, ఔషధ క్రియారహితం చేసే ఎంజైమ్‌లు ఉత్పత్తి కావడం, మైక్రోబాక్టీరియం ట్యూబర్క్యులో సిస్‌కి డ్రగ్ రెసిస్టెన్స్ అనేది ఆకస్మిక మరియు యాదృచ్ఛికమైన క్రోమజోముల మ్యూటేషన్ ఫలితంగా ఏర్పడుతుంది. సకాలంలో టిబి సోకిన కుటుంబాల్ని, సన్నిహితుల్ని గుర్తించడంలో భౌగోళిక అసమానతలు, ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల కూడా వ్యాధి వచ్చే అవకాశముంది. ఎండిఆర్ క్షయ అనేది గాలిలో వ్యాపించే వ్యాధి కారకమైనందున చురుకైన పల్మోనరీ టిబితో బాధపడుతున్నా వ్యక్తులు దగ్గుతున్నప్పుడు మల్టీడ్రగ్ రెసిస్టెంట్ స్ట్రెయిన్ వల్ల వ్యాధిని సంక్రమింపచేస్తారు.

**వ్యాధి లక్షణాలు:** తాత్కాలికమైనవి: ఆకలి లేకపోవడం, లోజర్వం, అలసట, నీరసం, విరేచనాలు, వికారం, వాంతులు, మైకం, ఫ్లూ జ్వరం లక్షణాలు, దృష్టిమార్పులు, దురదలు, దద్దుర్లు కామెర్లు నారింజ రంగు మూత్రం పోవడం వంటి వ్యాధి లక్షణాలు ఉంటాయి.

**దీర్ఘకాలికమైనవి ..** గట్‌హెల్త్ దెబ్బతినడం వల్ల తరుచూ అతిసారం, వికారం, కడుపునొప్పి, మలబద్దకం, మలంలోరక్తం పడడంతోపాటు మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, స్థూలకాయం, ఊపిరి తిత్తుల బలహీనత (20-50), నిద్రలేమి, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు, నిరాశ, ఆందోళన, అలసట, దగ్గు, కఫంలో రక్తం పడడం, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. కొందరిలో దద్దుర్లు, ముఖం, నోటివాపు, గురక, శ్వాసక్రియ రేటు తగ్గడం, హృదయ స్పందన రేటు తగ్గడం, ఆందళన, గందర గోళం, వాంతులు, మూర్ఛలు, స్పృహకోల్పోవడం, పాలిపోవడం వంటి అనఫిలాక్సిస్ లక్షణాలుంటాయి. ఇవి ఒక్కొకరికి ఒకోక విధంగా ఉంటాయి. క్షయ మందుల వల్ల ఊపిరితిత్తుల పనితీరు తగ్గిన వారిలో 27.9% చికిత్స ఆపివేసిన 3 సంవత్సరాల తర్వాత కూడా వ్యాధి లక్షణాలు కన్పించవచ్చు. □

ఆరోగ్య భాగ్యం

# అహల్య ప్రాయశ్చిత్తం



పూర్వం సత్యవర్ష మహర్షి అనే జ్ఞాని అరణ్యంలో కుటీరం ఏర్పరచుకుని, వేదపాఠాలు నేర్చేవాడు. ఒకసారి ఓ శిష్యుడు 'గురుదేవా! ఎంతోకాలంగా నన్నొక సంశయం పట్టిపీడిస్తోంది. దాన్ని తీర్చాల్సిందిగా ప్రార్థిస్తున్నాను అంటూ చేతులు జోడించాడు. ఏమిటో చెప్పమన్నారాయన. అయ్యా! దేవేంద్రుడిది తేజోమయమైన దివ్యదేహం. అహల్యది మట్టితో కూడినది. ఈ రెండు దేహాలకూ సాంగత్యం కుదరదు కదా! మరీ దీన్నెలా అర్థం చేసుకోవాలి? అనడిగాడు. నాయనా! అహల్య భావపరమైన మోహానికి పాల్పడింది. అందువల్ల భర్త శపించాడు. సంవత్సరాల తరబడి ఆమె ఆకలిదప్పులు లేని ఒక శిలామూర్తిగా ఉండిపోయింది. అలా ప్రాయశ్చిత్తం చేసుకోవడం వల్ల తన మానసిక దోషాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేసుకుంది. అది చాలక. పరమ పావన మైన శ్రీరామచంద్రుడి పాదస్పర్శకూ నోచుకుంది. అందువల్లే ఆమె కడిగిన ముత్యంలా ప్రకాశించింది. పతివ్రతా శిరోమణుల్లో తొలి స్థానం అందుకుని పూజ్యురాలయ్యింది. కేవలం మానసిక దోషానికే అంత ప్రాయశ్చిత్తం చేసుకున్నదంటే.. ఇక మనలాంటి సామాన్యులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అహల్యగాథ తెలియచేస్తుంది అంటూ వివరించాడు సత్యవర్ష మహర్షి. □

ఆధ్యాత్మికం

# ఊబకాయం తగ్గేదెలా ?

**ప్రస్తుత సమాజంలో ఊబకాయం ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తోంది.** ఆరోగ్య సమస్యల్లో ఇది ప్రధాన సమస్యగా మారుతోంది. మారుతున్న జీవన విధానంలో ఆహార అలవాట్లు మారుతుండటం ఊబకాయం (ఒబెసిటీ) వ్యాధికి కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం ఇందుకు కారణం. పెద్దలతో పాటు చిన్నారులు ఊబకాయం బారినపడడం ఆందోళన కల్గిస్తుంది.

**సమస్య ఇలా..** పెద్దవారిలో సహా, చిన్నపిల్లలు 20 శాతం ఈ ఊబకాయం వ్యాధి బారినపడుతున్నారు. నెయ్యి, డాల్డా, నూనె అధిక మోతాదులో కలిసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తినటంతో రక్తంలో కొవ్వు శాతం పెరుగుతుంది. దీని కార ణంగా ఊబకాయ బాధితుల్లో 40 శాతం మంది గుండెపోటుకు గురవుతున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు వీరిని పట్టిపీడిస్తున్నాయి. పక్షవాతం, నరాల సమస్యలు వంటివి దారితీస్తున్నాయి. గత పదేళ్లలో ఆహార అలవాట్లు ఇతరత్రా కారణాల వల్ల చిన్నారుల్లో ఊబకాయ సమస్యలు తీవ్రంగా ఉంది.

**ముందు జాగ్రత్తలు..** సమతుల్యమైన ఆహారపు అలవాట్లు రోజు తీసుకోవాలి. వ్యాయమాన్ని కొనసాగిస్తే బరువు పెరగకుండా కాపాడుకోగలుగుతాం. ఒబెసిటీకి గురయ్యాక చేసే వర్కవుట్ల కంటే ముందస్తూ జాగ్రత్తలు పాటించాలి.

**వ్యాయమాలు చేయాలి...** చాలామంది ఒబెసిటీకి గురవుతుంటారు. మొదటి నుంచే బరువు పెరగకుండా సమతుల్యత పాటిస్తే ఉబకాయాన్ని కచ్చితంగా నివారించవచ్చు. మంచి ఆహారపు అలవాట్లు, మానసిక ప్రశాంతత, రోజు వ్యాయమాలు చేయాలి.

**జాగ్రత్తలు ఇవే..** ఊబకాయ సమస్యతో బాధపడేవారు శరీర బరువు తగ్గాలంటే వారంలో రెండు రోజులు ఉపవాసం చేయాలి. 20 ఏళ్లు దాటినవారు ప్రతీరోజు 2,500 కేలరీలు తీసుకోవాలి. ఏ ఆహారం తీసుకున్న ఈ కెలరీలు దాటకుండా చూసుకోవాలి. మిగిలిన రెండు రోజుల్లోకేవలం పావు వంతు అంటే 500 కేలరీలు మాత్రమే తీసుకోవాలి. కార్బొహైడ్రేట్లు తక్కువగా ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. కూరగాయలతో పాటు అన్నానికి బదులు రాగి, జొన్న, చేపలు, చికెన్ తీసుకోవాలి. కాఫీ టీ తీసుకోవచ్చు. తరచూ నీటిని తాగుతూ ఉండాలి. □

# రసబలీ

ఒడియా ప్రసిద్ధ పండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాలు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి..కలియ తిపి దించేయాలి. మరోపాత్రలో కప్పు తురిమిన పనీర్, చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండివేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయారవుతుంది. దాన్ని నిమ్మ కాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకోవాలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాము. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి.. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి. □



# ఇంగ్లండ్ గడ్డపై.. భారత్‌కు టెస్ట్ సవాల్


అజిత్ వాడేకర్


కపిల్ దేవ్



రాహుల్ ద్రవిడ్

## 3 సార్లు మాత్రమే సిరీస్ కైవసం

### వాడేకర్, కపిల్, ద్రవిడ్ కెప్టెన్సీలో గెలుపు

**న్యూఢిల్లీ:** క్రికెట్ జన్మస్థలం ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలవడం లేదా కనీసం డ్రా చేసుకోవడం అనేది ఏ జట్టుకైనా, ముఖ్యంగా భారత జట్టుకు ఒక గొప్ప మైలురాయి. ఇంగ్లండ్ పిచ్‌లపై లభించే స్వింగ్, సీమ్ పరిస్థితులు, అక్కడి వాతావరణం, అక్కడి హోమ్ అడ్వాంటేజ్ కారణంగా భారత జట్టుకు ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్‌లు ఎప్పుడూ ఒక సవాలే. భారత క్రికెట్ చరిత్రలో, కొద్దిమంది కెప్టెన్లు మాత్రమే ఇంగ్లండ్‌లో సిరీస్‌లను గెలవగలిగారు లేదా డ్రా చేసుకోగలిగారు. భారత జట్టు ఇప్పటివరకు ఇంగ్లండ్ గడ్డపై కేవలం మూడు సార్లు మాత్రమే టెస్ట్ సిరీస్‌లను గెలుచుకుంది. ఈ అద్భుతమైన విజయాలను సాధించిన కెప్టెన్లు ఎవరో తెలుసుకుంటే భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇంగ్లండ్‌లో తొలిసారి సిరీస్ విజయం సాధించిన కెప్టెన్ అజిత్ వాడేకర్. 1971లో వాడేకర్ సారథ్యంలోని భారత జట్టు 3 టెస్టుల సిరీస్‌లో 1-0 తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి చరిత్ర సృష్టించింది. ఓవల్ టెస్ట్‌లో భగవత్ చంద్రశేఖర్ అద్భుత బౌలింగ్ (6/38) భారత్‌కు విజయాన్ని తెచ్చిపెట్టింది. అలాగే ప్రపంచ కప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ నాయకత్వంలో భారత జట్టు 1986లో ఇంగ్లండ్‌లో 2-0 తేడాతో టెస్ట్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇది ఇంగ్లండ్‌లో భారత్‌కు లభించిన అత్యంత ఆధిపత్య సిరీస్ విజయాలలో ఒకటి. ఈ సిరీస్‌లో భారత్ రెండు మ్యాచ్‌లలో ఘన విజయాలు సాధించగా, చివరి టెస్ట్ డ్రాగా ముగిసింది. ఇక ది వాల్ రాహుల్ ద్రవిడ్ కెప్టెన్సీలో భారత జట్టు 2007లో ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ విజయాన్ని సాధించింది. 3 టెస్టుల సిరీస్‌ను భారత్ 1-0 తేడాతో గెలుచుకుంది. నాటింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ విజయం సాధించగా, మిగిలిన రెండు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. కాగా విజయం సాధించకపోయినా, కొన్నిసార్లు టెస్ట్ సిరీస్‌ను డ్రా చేసుకోవడం కూడా ఒక గొప్ప ఘనతే. ఇంగ్లండ్ గడ్డపై సిరీస్‌ను డ్రా చేసుకున్న భారత కెప్టెన్లలో సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో 2002లో భారత జట్టు ఇంగ్లండ్‌తో జరిగిన 4 టెస్టుల సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకుంది.

ఈ సిరీస్‌లో హెడింగ్‌లీలో భారత్ ఇన్నింగ్స్ 46 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో 2021లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ (ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఒకటి కోవిడ్ కారణంగా వాయిదా పడింది) 2-2తో డ్రా అయింది. కోహ్లీ నాయకత్వంలో భారత్ ఇంగ్లండ్ గడ్డపై మూడు టెస్టులు గెలిచింది (2018లో ఒకటి, 2021లో రెండు), ఇది ఒక భారత కెప్టెన్‌కు అత్యధిక టెస్ట్ విజయాల రికార్డు.




## గోల్ఫ్ నెక్స్‌జెన్ ఛాంపియన్‌గా మనీష్

**న్యూఢిల్లీ:** ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పిజిటిఐ) నెక్స్‌జెన్ టోర్నీ ఛాంపియన్‌గా మనీష్ ధక్రాన్ నిలిచాడు. లూధియానాలో పిజిటిఐ నెక్స్‌జెన్ ఇంపీరియల్ గోల్ఫ్ ఎస్టేట్‌లో జరిగిన మూడవ, చివరి రౌండ్‌లో గురుగ్రామ్‌కు చెందిన మనీష్ ధక్రాన్ అత్యుత్తమ స్కోర్ ఐదు-అండర్ 67ను సాధించించాడు. తన ప్రత్యర్థులందరినీ అధిగమించి, తొమ్మిది-అండర్ 171 స్కోరుతో తన తొలి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. 20 ఏళ్ల ధక్రాన్ (36-68-67), రాత్రిపూట నాలుగు షాట్లు వెనుకబడి నాల్గవ స్థానంలో నిలిచాడు. తదుపరి రెండు షాట్ల విజయ ఆధిక్యాన్ని నమోదు చేశాడు, ఇది 2025 పిజిటిఐ నెక్స్‌జెన్ ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో 11వ స్థానానికి చేరుకున్నాడు. మూడు షాట్ల తేడాతో ఓవర్‌నైట్ లీడర్‌గా నిలిచిన చండీగఢ్ టీనేజర్ వాసు సెహగల్ (33-67-73) మూడో రౌండ్‌లో 73 పరుగులు చేసి సెవెన్ అండర్ 173తో రెండో స్థానంలో నిలిచాడు. ఓవర్‌నైట్ టైలో రెండో స్థానంలో నిలిచిన కర్నాల్ గోల్ఫర్ తుషార్ పన్ను (31-72-70) మూడో రోజు 70 పరుగులు చేసి జాయింట్ రన్నరప్‌గా నిలిచాడు. రాజేష్ కుమార్ గౌతమ్ 2025 పిజిటిఐ నెక్స్‌జెన్ ఆర్డర్ ఆఫ్ మెరిట్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కాగా ఇంపీరియల్ గోల్ఫ్ ఎస్టేట్ అనేది పార్ 72 తొమ్మిది రంధ్రాల మ్యాచ్. ఇక్కడ తొమ్మిది రంధ్రాలను రెండుసార్లు ఆడి ఒక రౌండ్‌ను పూర్తి చేస్తారు. గతంలో పిజిటిఐ ప్రధాన పర్యటనలో విజయానికి దగ్గరగా వచ్చిన మనీష్ ధక్రాన్, కొన్ని అద్భుతమైన టీ షాట్‌లు, అప్రోచ్ షాట్‌లతో రోజును ఘనంగా ప్రారంభించాడు, దీని వలన అతనికి ఫ్రంట్ తొమ్మిదిలో రెండు బర్డీలు వచ్చాయి, రెండూ ఐదు అడుగుల దూరంనుండివచ్చాయి. ఆ తర్వాత మనీష్ బ్యాక్ తొమ్మిదిలో మరిన్ని లాభాలను సాధించాడు, అక్కడ అతను ఒక సోలిటరీ బోగీకి బదులుగా నాలుగు బర్డీలు చేశాడు. అతను 11వ హోల్‌లో బర్డీ కోసం 30ఫుటర్‌ను ముంచాడు, ఆ తర్వాత అతను 12వ బోగిని చేశాడు. ధక్రాన్ చివరికి బర్డీలతో తన రౌండ్‌ను స్టైల్‌గా ముగించాడు.

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

### క్వార్టర్ ఫైనల్స్‌కు మానసి



**న్యూఢిల్లీ:** స్టార్ పారాషట్లర్ మానసి జోషి ఆసియా ఛాంపియన్‌షిప్స్-2025లో పారిస్ పారాలింపిక్స్ ఛాంపియన్ జియావోను ఖంగుతినిపించి సంచలనం సృష్టించింది. థాయ్‌లాండ్‌లోని కోరాట్‌లో జరిగిన ఆసియా పారా-బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో చివరి గ్రూప్ దశ మ్యాచ్‌లో భారత ఏస్ మానసి జోషి పారిస్ పారాలింపిక్ ఛాంపియన్ జియావో జుక్సియన్‌ను ఓడించింది. ఎస్‌ఎల్3 విభాగంలో ఆడుతున్న మానసి, లోయర్ లింబ్ ఇమ్మార్మల్స్ ఉన్న క్రీడాకారిణులతో కూడిన ఈ టోర్నమెంట్‌లో గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో సానుకూల ఫలితం రావడంతో క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. మూడు గేమ్‌ల (16-21, 21-15, 21-14) హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో మానసి వెనుకబడి జియావోను ఓడించింది. అలాగే మహిళల సింగిల్స్ విభాగంలో మూడు విజయాలలో రెండింటితో గ్రూప్ సిలో రెండవ స్థానంలో నిలిచింది. కాగా అంతకుముందు, మానసి తన రెండవ గ్రూప్ దశ మ్యాచ్‌లో మలేషియాకు చెందిన బిని మట్ లావానీ చేతిలో మూడు ఆటల్లో ఓడిపోయి, దారుణమైన ఆరంభాన్ని సాధించింది. ఆ తర్వాత గ్రూప్ దశ నిష్క్రమణ అనివార్యంగా కనిపించింది. ముందస్తు ఎలిమినేషన్‌ను నివారించడానికి, ఆమె జియావోతో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో గెలవాల్సి వచ్చింది. గత నాలుగు సమావేశాల్లో ఆమె ఆ మ్యాచ్‌ను గెలవలేకపోయింది. అయితే, ఆమె తన సంయమనాన్ని నిలుపుకుని ఈ కష్టమైన పనిని సాధించింది. పారిస్ పారాలింపిక్ క్రీడల తర్వాత మానసికి ఇది మొదటి అంతర్జాతీయ టోర్నమెంట్.

## గాలే టెస్ట్‌లో బంగ్లా 187 రన్స్ ఆధిక్యం

### తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 495, శ్రీలంక 485 రన్స్




**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న మొదటి టెస్టు, నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్‌లో బాంగ్లాదేశ్ 187 పరుగుల ఆధిక్యంలో ఉంది. గాలేలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు నష్టానికి 177 పరుగులు చేసింది. చేతిలో ఏడు వికెట్లు ఉన్నాయి, మరియు మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీలు సాధించిన నజ్ముల్ హుస్సేన్ శాంటో మరియు ముష్ఫికర్ రహీమ్ క్రీజులో ఉన్నారు. బంగ్లాదేశ్ 495 మరియు 3 వికెట్లకు 177 (శాంటో 56, ముష్ఫికర్ 22, షాద్‌మన్ 76, జయసూర్య 148) శ్రీలంక 485 (నిస్సాంక 187, కమిందు 87, నయీమ్ 5121, మహ్మద్ 374) 187 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇక తొలి ఇన్నింగ్స్‌కు సంబంధించి 368/4 స్కోర్ వద్ద నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక మరో 107 పరుగులు చేసి మిగిలిన 6 వికెట్లు కోల్పోయింది. ఓవర్ నైట్ బ్యాటర్ కమిందు మెండిస్ (87) అద్భుతమైన పోరాటం చేసి తన జట్టును బాంగ్లాదేశ్ స్కోర్‌కు దగ్గరగా తీసుకెళ్లాడు. నాల్గవ రోజు ఆటలో కమిందు రత్నాయకేతో (39) భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అంతకుముందు పథుమ్ నిస్సంక (187) భారీ సెంచరీతో చెలరేగడంతో లంక ఇన్నింగ్స్‌ను బలమైన పునాది పడింది. నిస్సంక చండీమల్ (54) సాయంతో లంక ఇన్నింగ్స్‌ను తీర్చిదిద్దాడు. ఇతర బ్యాటర్లలో లహీరు ఉడార 29, ఏంజెలో మాథ్యూస్ 39, ధనంజయ డిసిల్వ 19, కుసాల్ మెండిస్ 5, అశిత ఫెర్నాండక్ష 4 పరుగులకు ఔటయ్యారు. ప్రభాత్ జయసూర్య 11 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 495 పరుగులు భారీ స్కోర్ చేసింఇ. ముష్ఫికర్ రహీమ్ (163), కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో (148) భారీ సెంచరీలతో కదం తొక్కారు.

## క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్‌లో..

### క్వార్టర్ ఫైనల్స్‌కు అల్కరాజ్

**న్యూఢిల్లీ:** క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్‌లో కార్లోస్ అల్కరాజ్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. తన స్వదేశీయుడు జౌమ్ మునార్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భారీ మ్యాచ్‌లో 6-4 6-7 (79) 75 తేడాతో విజయం సాధించాడు. ఫ్రెంచ్ ఓపెన్ విజేత తొలి సెట్‌లోని మూడవ గేమ్‌లో మొదట బ్రేక్ చేశాడు, రెండవసారి అడిగినప్పుడే తొలి ఆధిక్యాన్ని సాధించాడు. కానీ, హోరాహోరీగా సాగిన ఈ పోరులో మొదటి సెట్‌ను గెలవడానికి అల్కరాజ్‌కు 46 నిమిషాలు అవసరం కావడంతో, టాప్ సీడ్ రెండవ సెట్‌లో ఇబ్బంది పడ్డాడు. అల్కరాజ్ 3-3తో బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నాడు.

తొమ్మిదవ గేమ్‌లో బ్రేక్ చేసే అవకాశాన్ని కోల్పోయిన తర్వాత, అతను మొత్తం ఆరు సెట్ పాయింట్లను కాపాడుకుని టైబ్రేక్‌కు యత్నించాడు. అయితే, మెజారిటీ కోసం పోటీ పడుతున్నప్పటికీ, చివరిలో మునార్ ఆధిక్యంలోకి చేరుకున్నాడు. ఆ తర్వాత ఈ జంట డిసైడర్ ప్రారంభంలో బ్రేక్‌లు మార్చుకుని 4-2 ఆధిక్యంలోకి వెళ్లిన తర్వాత మునార్ షాక్ విజయం సాధించబోతున్నట్లు అనిపించింది. అయితే, అల్కరాజ్ చివరి ఎనిమిది స్థానాల్లో తన స్థానాన్ని నిర్ధారించడానికి చివరి ఆటలో విరామం తీసుకునే ముందు సమం చేశాడు.

# ఇక టూవీలర్లన్నింటికీ యాంటీ లాక్ బ్రేక్స్


**ముంబై, జూన్ 20:** ద్విచక్ర వాహన ప్రమాదాలు తగ్గించేందుకు కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకొనే దిశగా అడుగులు వేస్తోంది. దేశంలో అమ్ముడయ్యే టూవీలర్లన్నింటికీ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్‌ను తప్పనిసరి చేయనుంది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురాలని కేంద్రం భావిస్తోంది. ఈమేరకు త్వరలోనే కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం దేశీయంగా అమ్ముడవుతున్న 150 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన టూవీలర్లకే ఏబీఎస్ తప్పనిసరి అన్న నిబంధన అమలవుతోంది. ఇకపై ఎంట్రీ లెవల్ మోడళ్లు సహా అన్ని టూవీలర్లకూ దీన్ని తప్పనిసరి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశంలో మొత్తం ఎంట్రీ లెవల్ మోడళ్లే దాదాపు 75 శాతం వరకు ఉన్నాయి. 2022లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 20 శాతం వరకు టూవీలర్ల కారణంగా జరుగుతున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఏబీఎస్ నిబంధనను తప్పనిసరి చేస్తే ఆ మేర టూవీలర్ ధరలు పెరగనున్నాయి. ఏబీఎస్‌ను అమర్చడం వల్ల ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. ఆ భారాన్ని కంపెనీలు వినియోగదారులకే బదిలీ చేస్తాయి. దీనివల్ల ఎంట్రీ లెవల్ టూవీలర్ మోడళ్ల ధరలు



రూ.2500 నుంచి రూ.5వేల వరకు పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ప్రమాదాలను అడ్డుకోవడంలో ఏబీఎస్ ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. ఏబీఎస్ అంటే యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్. ఇది వాహనాల్లో ఉపయోగించే ఒక భద్రతా వ్యవస్థ. సడన్ బ్రేకింగ్ సమయంలో చక్రాలు లాక్ అవ్వకుండా నిరోధిస్తుంది. దీనివల్ల డ్రైవర్‌కు వాహనం మీద నియంత్రణ ఉంటుంది. వాహనం స్కిడ్ కాకుండా నివారిస్తుంది.


## అప్పుల ఊబిలో అమెరికా!

**వాషింగ్టన్, జూన్ 20:** అమెరికాపై అప్పుల భారం ఏటా వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు అమెరికా జాతీయ అప్పు 37 లక్షల కోట్ల డాలర్లను దాటింది. ఇది అమెరికాలో ఆందోళన కలిగిస్తోంది. కేవలం వడ్డే చెల్లింపులకే ఏటా ఒక లక్ష కోట్ల డాలర్ల వరకు ఖర్చవుతోంది. ఇదే విధంగా అప్పులు పెరుగుతూ పోతే అమెరికా బడ్జెట్‌పై తీవ్రప్రభావం పడి, ఆ దేశ ఆర్థిక వృద్ధి నిలిచిపోవచ్చని చెబుతున్నారు. జూన్ 20 నాటి అమెరికా ప్రభుత్వంపై ఉన్న అప్పు దేశ ఆర్థిక వ్యవస్థ ఏడాదిలో పెరిగే మొత్తం కంటే ఎక్కువ. కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం అంచనా ప్రకారం.. పెద్ద సంస్కరణలు లేకుండా 2055 నాటికి అప్పు జీడీపీలో 156 శాతానికి పెరుగుతుంది. ప్రస్తుత స్థాయిలో పెరుగుతున్న ఖర్చులు, స్థిరమైన వృద్ధి కారణంగా ఏటా 2 లక్షల కోట్ల డాలర్ల లోటు అప్పుల పెరుగుదలకు దారితీస్తోంది. అమెరికాకు అతిపెద్ద, తాజా ముప్పు వడ్డీ చెల్లింపుల రూపంలో ఉంది. మొత్తం ట్యాక్సుల ద్వారా వచ్చే ఆదాయంలో దాదాపు నాలుగింట ఒక వంతు ఇప్పుడు అప్పులు తీర్చడానికే ఖర్చవుతోంది. దీని అర్థం సామాజిక భద్రత, మెడికేర్, జాతీయ రక్షణ, మౌలిక సదుపాయాల కోసం చాలా తక్కువ డబ్బు మిగులుతుంది. ఈ రంగాలు లక్షలాది మంది అమెరికన్లకు చాలా కీలకంగా ఉన్నాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థపైనా సంక్షోభం ప్రభావం ముప్పు కేవలం బడ్జెట్ కోతలకు మాత్రమే పరిమితం కాదు. ఈ అప్పు ప్రైవేట్ పెట్టుబడులను తగ్గించగలదని, రుణ్ ఖర్చులను పెంచగలదని, ఆర్థిక వృద్ధికి ఆటంకం కలిగించగలదని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. అప్పుల భారం నియంత్రించబడక పోతే రాబోయే దశాబ్దంలో జీడీపీ340బిలియన్ల నష్టం సంభవించవచ్చని నివేదిక అంచనా వేస్తోంది. ఇది 1.2 మిలియన్ల ఉద్యోగాలను కోల్పోవడానికి, అన్ని రంగాలలో వేతన పెరుగుదల మందగించడానికి దారితీయవచ్చు. డాలర్ విలువ పడి పోవచ్చు.. వడ్డీరేట్ల పెరుగుదల నష్టాన్ని మరింత పెంచుతోంది.



## మరోసారి మైక్రోసాఫ్ట్‌లో లేఆఫ్స్

**న్యూఢిల్లీ, జూన్ 20:** ప్రపంచ టెక్ రంగంలో దిగ్గజంగా పేరొందిన మైక్రోసాఫ్ట్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రెండు విడతల్లో ఉద్యోగాలను తొలగించిన ఈ సంస్థ, ఇప్పుడు మూడోసారి అదే దిశగా అడుగులు వేస్తోంది. జూలై నెల మొదటి వారంలో అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశముందని బ్లూమ్‌బర్గ్ వార్త సంస్థ విశ్వసనీయ వర్గాల సమాచారం ఆధారంగా పేర్కొంది. ఇప్పటివరకు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డెవలపర్లు ఉద్యోగాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కానీ తాజా దఫా తొలగింపుల్లో విక్రయాలు విభాగం పెద్ద ఎత్తున ప్రభావితమయ్యే అవకాశముంది. మైక్రోసాఫ్ట్‌లో దాదాపు 45 వేల మంది ఉద్యోగులు సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో పని చేస్తున్నారు. వీరిలో కొంత మందిపై ప్రభావం తప్పదని భావిస్తున్నారు. ఏఐ దిశగా మైక్రోసాఫ్ట్ దృష్టి కృత్రిమ మేధరంగంలో మైక్రోసాఫ్ట్ భారీగా పెట్టుబడులు పెడుతోంది. దీనికి సంబంధించి సంస్థ అంతర్గతంగా పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది. దీంతో కొంత మంది ఉద్యోగుల అవసరంతగ్గినట్లు తెలుస్తోంది. సంస్థ కొత్త ఆర్థిక సంవత్సరం జూలై నుంచే ప్రారంభం కావడంతో, ఇప్పుడే లేఆఫ్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.




# వాణిజ్యం

## ఉద్రిక్తతల్లోనూ లాభాలోనే స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నా మన సూచీలు రాణించడం గమనార్హం. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ప్రధానంగా బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆటో, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా రాణించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ వెయ్యికి పైగా పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 25,100 మార్కును దాటింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లు పెరిగి రూ.446.37 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 81,354.85 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,361.87) ఫ్లాట్‌గా ప్రారంభమైంది. రోజంతా భారీ లాభాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 82,494.49 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1046.30 పాయింట్ల లాభంతో 82,408.17 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 319 పాయింట్లు లాభపడి 25,112.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.59గా ఉంది. మారుతీ సుజుకీ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.

అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్లు కాగా.. బంగారం ఔన్సు 3372 డాలర్లు వద్ద కొనసాగింది.



## హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపిఒ

**ముంబై, జూన్ 20:** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అనుబంధ బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ధరల శ్రేణిని ప్రకటించింది. రూ.12,500 కోట్ల ఐపీఓలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.700 740గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధరల శ్రేణి వద్ద కంపెనీ మార్కెట్ విలువ రూ.61,400 కోట్లు కానుంది. తొలి పబ్లిక్ ఆఫర్ ఈనెల 25న ప్రారంభమై 27న ముగియనుంది. ఇందులో భాగంగా యాంకర్ ఇన్వెస్టర్లు ఈనెల 24న బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. అర్హత కలిగిన కంపెనీ ఉద్యోగులు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వాటాదార్లకు ఐపీఓలో భాగంగా షేర్లను కేటాయించనున్నారు. ఐపీఓలో భాగంగా రూ.2,500 కోట్ల విలువైన తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్‌లో రూ.10,000 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విక్రయించనుంది. ప్రస్తుతం హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు 94.36 వాటా ఉంది. ఐపీఓ ద్వారా వచ్చిన నిధులతో కంపెనీ తమ టైర్ 1 కేపిటల్ బేస్‌ను బలోపేతం చేసుకోనుంది. భవిష్యత్ వ్యాపార వృద్ధికి కొంత మొత్తాన్ని వినియోగించనుంది. **సంభవ్ స్టీల్ ట్యూబ్స్ ఐపీఓ** సంభవ్ స్టీల్ ట్యూబ్స్ ఐపీఓకూడా జూన్ 25 నుంచి ప్రారంభం కానుంది. జూన్ 27న ముగియనుంది. ఐపీఓలో భాగంగా రూ.540 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.7782గా నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.440 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద రూ.100 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా వచ్చిన నిధులను రుణ చెల్లింపులు, కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు.




## 16 బిలియన్ల పాస్‌వర్డ్‌లు లీక్

### ఆపిల్, ఫేస్‌బుక్, గూగుల్ ఖాతాల హ్యాక్!

**ముంబై, జూన్ 20:** డిజిటల్ యుగంలో సాంకేతికత వల్ల లాభాలే కాకుండా నష్టాలు కూడా తీవ్రమవుతున్నాయి. సాంకేతికతను ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పంథాల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. దీంతో ఆన్‌లైన్ మోసాలు ప్రపంచవ్యాప్తంగా ఒక తీవ్రమైన సమస్యగా మారాయి. పలు ప్రముఖ సంస్థల డేటాలను కూడా సైబర్ నేరగాళ్లు సులభంగా లీక్ చేయగలుగుతున్నారు. తాజాగా ఆపిల్.. ఫేస్‌బుక్.. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలకు చెందిన 16 బిలియన్ల పాస్‌వర్డ్‌లు లీక్ అయినట్లు సైబర్ భద్రతా పరిశోధకులు పేర్కొన్నాయి. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద డేటా లీక్ ఉల్లంఘనల్లో ఒకటిగా తెలిపాయి. మే 23న విడుదలైన ఫోర్బ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. యాపిల్, ఫేస్‌బుక్, గూగుల్, గిట్‌హబ్, టెలిగ్రామ్, ఇతర ప్రభుత్వ వెబ్‌సైట్ల యూజర్ల లాగిన్ వివరాలు లీక్ అయినట్లు తెలిపింది. వివిధ రకాల సామాజిక మాధ్యమాల ఖాతాలు, టెక్ సంస్థల యూజర్ల పాస్‌వర్డ్‌లు సైతం సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. గతంలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థలకు చెందిన 184 మిలియన్ల యూజర్ల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు లీక్ అయినట్లు సైబర్ సెక్యూరిటీ నిపుణులు పేర్కొనగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 16 బిలియన్‌లకు చేరిందని అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. నివేదికల ప్రకారం.. సైబర్ భద్రతా పరిశోధకులు మొత్తం 30 డేటాసెట్‌లను కనుగొన్నారు. ఒక్కో డేటాసెట్ లో 3.5 బిలియన్ రికార్డులు ఉన్నట్లు గుర్తించారు. సోషల్‌మీడియా వీపీఎన్ లాగిన్‌లతో పాటు వివిధ కార్పొరేట్ డెవలపర్ ప్లాట్‌ఫారమ్‌లను కలిగిఉన్న సంస్థలకు చెందిన ఖాతాలలో 2025 ప్రారంభం నుంచి లాగిన్ అయిన అన్ని ఖాతాల వివరాలు వీటిలో రికార్డ్ అవుతున్నట్లు తెలిపారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.